తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 126, పేజీలు : 10+4 వెల : 6.50



మాజిల్ - గత వారం పుస్తకాలపై వివరణ్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


కోరమాండల్ డ్రైవర్ ఏమన్నాడంటే..

రూ.1700 కోట్ల వంతెన కూల్చివేత, గార్డు గల్లంతు

5లో



## ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ

### మంత్రుల కమిటీ ఉద్యోగుల సంఘంతో చర్చలు

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒప్పంద ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించన్నుట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.12 వేతన సవరణ సంఘం(పీఆర్సీ) ఏర్పాటుపై ఉద్యోగులకు సానుకూలరీతిలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఏపీ సచివాలయంలో ఉద్యోగుల సంఘం,ఉపాధ్యాయ సంఘాల నాయకులతో మంత్రుల కమిటీతో బుధవారం సాయంత్రం సమావేశమైంది. సమావేశంలో సీపీఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ తదితరంశాలపై ఉద్యోగ సంఘం నాయకులు మంత్రుల కమిటీ సభ్యులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్‌లు, ప్రభుత్వసలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిలకు తమ డిమాండ్లను క్షుణంగా వివరించారు.2014 జూన్ నాటికి అయిదేళ్ళు పూర్తయిన ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని కోరారు.ఇందుకు మంత్రుల కమిటీ అంగీకరించింది.12వ వేతన సవరణ సంఘంపైనా ఉద్యోగ సంఘాలతో చర్చించారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూల రీతిలో ఉందన్నారు. ఈ నెల 7వ తేదిన జరిగే మంత్రి మండలి సమావేశంలో ఉద్యోగుల సంఘాల డిమాండ్లను పరిష్కరించే దిశలో చర్చ జరుగుతుందని, ఉద్యోగుల సమస్యపై ప్రకటన వెలువడుతుందని తెలిపారు.ఉద్యోగులకు ప్రభుత్వాని ఎటువంటి వైరి వైఖరి ఉండకూదని మంత్రులు స్పష్టం చేసారు. వారితోవారితోఫ్రెండ్లీ రిలేషన్ ఉంటుందన్నారు.

# 342 మంది స్వస్థలాలకు..



### ఒడిశా రైలు దుర్ఘటన ప్రాంతం నుంచి తరలించినట్లు మంత్రి అమర్నాథ్ వెల్లడి

### ఎపికి చెందిన ఒక్కరు మృతి..

### 12మంది ప్రయాణీకులకు స్వల్పగాయాలు

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశా రైలు ప్రమాదంలో క్షతగాత్రులకు భువనేశ్వర్‌లోని ఆస్పత్రులకు చికిత్స కోసం పంపామని ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఏపీ ప్రయాణికుల వివరాలను సేకరించామని చెప్పారు. కోరమాండల్‌లో 309 మంది యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 33 మంది కలిపి మొత్తం 342మంది ఏపీ ప్రయాణికులను తరలించినట్లు తెలిపారు.ఇప్పటి వరకు అందిన సమాచారాన్ని అనుసరించి ఏపీకి చెందిన ఒక్కరు మాత్రమే రైలు ప్రమాదఘటనలో మృతి చెందారన్నారు.ఒడిశా నుంచి వచ్చిన అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రమాదంలో భవనేశ్వర్‌లో చికిత్స అందించిన వారు కాక, ఏపీకి 12మందికి స్వల్పగాయాలయ్యా యన్నారు.ప్రస్తుతంవిశాఖలో 8మందికి చికిత్స చేయించినట్లు తెలిపారు.ఏపీ నుంచి శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళికిచెందిన గురుమూర్తి మాత్రమే మరణించారన్నారు.ఆయన జనరల్ బోగిలో ప్రయాణించారని తెలిపారు. ≫2

## 51 గంటల్లోనే రైళ్ల ట్రయల్ రన్

**బాలేశ్వర్, జూన్5:** రైల్వేల చరిత్రలోనే మూడో అతిపెద్ద ప్రమాదంగా పేర్కొంటున్న మూడు రైళ్ల ఢీ సంఘటన తర్వాత ఆట్రాక్‌ను వడివడిగా పునరుద్ధరించారు. దెబ్బతిన్న బోగీలను పక్కకు నెట్టి ముందు ట్రాక్‌ను అప్, డౌన్, లూప్ లైన్లు మూడింటినీ యుద్ధప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్‌మాట్లాడుతూ వెయ్యిమందికిపైగా కార్మికులు ఈ ప్రమాద ప్రాంతంలో పనిచేస్తున్నారని, మరమ్మతులు శరవేగంగా పూర్తిచేసి మరో రెండురోజుల్లో పూర్తిస్థాయిలోట్రాక్‌ను పునరుద్ధరిస్తామని ప్రకటించారు. అందుకు అనుగుణంగా సోమవారం ట్రయల్ రన్‌గా పునరుద్ధరించిన ట్రాక్‌పై గూడ్స్‌రైలును పంపించారు. రైల్వేశాఖ యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టడంతో ప్రస్తుతం రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి. నిన్న రాత్రి బాలేశ్వర్ వద్ద పునరుద్ధరించిన పట్టాలపై ఓ రైలు ప్రయాణించింది. బొగ్గునుతీసుకెళుతోన్న ఈగూడ్సు రైలు రూర్కెలా వైపు వెళ్లింది. ఆ సమయంలో అక్కడ రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ స్వయంగా ఆరైలును పంపించే ప్రక్రియను పర్యవేక్షించారు. అప్పటికే రైలు ప్రమాదంతో చలించిపోయిన మంత్రి గూడ్స్‌రైలు ప్రయాణి ≫2



# పారిశ్రామికంగా ముందంజ

### జిఐసి చేసుకున్న ఒప్పందాలన్నీ 2024 ఫిబ్రవరికి పూర్తిగా అమలు

### 2022-23లో జిడిఎస్‌డీపీలో వృద్ధిరేటు 16.22 శాతం

### పారిశ్రామికరంగం వాటా 21శాతం నుంచి 23శాతానికి

### ఐటికి చిరునామాగా విశాఖ, విద్యుత్తురంగంలో 8.85లక్షల కోట్ల పెట్టుబడులు

### జిఐసిలో 13లక్షల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు

### విశాఖలో నిర్వహించిన జీఐసీ ఒప్పందాలపై సమీక్ష నిర్వహించిన సిఎం జగన్

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** భవిష్యత్తులో భారతదేశ పారిశ్రామీకరంగంలో ఆంధ్రప్రదేశ్ ముందంజన నిలవడం ఖాయమని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు.రాష్ట్రంలో పెట్టుబడులపై ప్రభుత్వం పూర్తి ఫోకస్ పెట్టింది.రాష్ట్రంలో గత నాలుగేళ్ళగా పారిశ్రామికాభివృద్ధిలో మంచి ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా నంబర్‌వన్ స్థానంలో నిలుస్తున్నామని తెలిపారు.2022-23లో జీడీఎస్‌డీపీలో వృద్ధిరేటు 16.22శాతంగా ఉందని అధికారుల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ వెల్లడించారు. విశాఖను ఐటికి చిరునామాగా చేస్తామన్నారు. జీఐసీ చేసుకున్న ఒప్పందాలన్ని 2024 ఫిబ్రవరి నాటికి పూర్తిగా కార్యచరణలోకి తీసుకుని వసామన్నారు.గ్లోబల్ ఇన్వెస్టర్స్(జీఐసీ) సమ్మిట్‌లో వచ్చిన పెట్టుబడులపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సమ్మిట్ ఒప్పందాలు ఎంత మేరకు కార్యరూపం దాల్చాయనే అంశంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్షను నిర్వహించారు.మార్చి నెలలో ప్రభుత్వం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది.విశాఖ కేంద్రంగా రెండు రోజుల పాటు జరిగిన జీఐసీలో జాతీయ,అంతర్జాతీయ పెట్టుబడిదారులతో రూ.13లక్షల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు జరిగాయి.రాష్ట్రంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమల స్థాపనకు,ఐటి రంగ అభివృద్ధికి మనం తీసుకుంటున్న చర్యలు, మౌలిక సదుపాయాల కల్పన తదితరంశాల పట్ల దేశ,విదేశీ పెట్టుబడుదారులు స్వచ్ఛందంగా ఆకర్షితులవుతున్నారేఉ.విశాఖ గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అనంతరం పారిశ్రామీకరణ పరంగా రాష్ట్రంలో అత్యంత ఆశాజనక పరిస్థితులు ఏర్పడ్డాయి.మనం చిత్తశుద్ది చేసే కృషికి తగిన ఫలితం లభిస్తోంది. గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రెండు రోజుల్లో రూ.13,41లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు.378 అవగాహన ఒప్పందాలు జరిగాయన్నారు.6.09 లక్షల మంది ఉపాధి లభించనున్నది.సీఎం జగన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జీడీఎస్‌డీపీలో రాష్ట్ర పారిశ్రామిక రంగం దాదాపు రూ.13లక్షల కోట్లు వాటా కలిగి వుందన్నారు.పారి శ్రామిక రంగం వాటా 21శాతం నుంచి 23శాతానికి పెరిగింది.2022 జనవరి- డిసెంబరు మధ్య కాలంలో రూ.45,217 కోట్లు పెట్టుబడులు వచ్చాయని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.2022-23లో రూ.1.6క్షల కోట్లు విలువైన ఉత్పత్తులు రాష్ట్రం నుంచి ఎగుమతి అయ్యాయని అయ్యాయని అధికారులు వివరించారు.2021-22లో ఎగుమతుల విలువ 1.43లక్షలు కోట్లుగాను,ముగిసిన ఆర్ధిక సంవత్సరంలో అది రూ.1.6లక్షలు కోట్లు పెరిగిందన్నారు.ఇదిమంచి ప్రగతిని సూచిస్తోందన్నారు.ఏ.ఎంవోయులు అమలు దిశగా ఇప్పటికే మనం చర్యలు ప్రారంభించామన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసామన్నారు.ఈ కమిటీ పూర్తి లక్ష్య నిర్దేశనంతో పనిచేయాలన్నారు.ఒప్పందాలన్ని అమలులోకి వచ్చే విధంగా చర్యలు ముమ్మరం చేయాలన్నారు.ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై సదస్సులో కుదిరిన ఎంవోయులు అమలు దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మరింతగా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించాలన్నారు. రాష్ట్రం నుంచి బహుళ ఉత్పత్తులు, బహుళ దేశాలకు ఎగుమతులు లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. పెట్టుబడులకు సంబంధించి అధికారులు సీఎం జగన్‌కు ఒక నివేదికలోని అంశాలను వివరిస్తూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళలో 10సార్లు ఎస్ఐపీబీ సమావేశం నిర్వహించి, 59 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామన్నారు. వీటి ద్వారా 3.39,959 కోట్లు పెట్టుబడులు,2,34,378 మంది ఉద్యోగాలు లభిస్తున్నాయని వెల్లడించారు. గ్లోబుల్ ఇన్వెస్టర్ సమి ్మట్ ద్వారా 387 ఒప్పందాలు కుదుర్చుకున్నారు.ఇందులో వాణిజ్య శాఖ తరుపున 100 ఒప్పందాలు కుదిరాయి. ఇందులో 13ఒప్పందాలు ఇప్పటికే వాస్తవ రూపందాల్చాయి.రూ.2.739కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. తద్వారా 6,858మందికి ఉద్యోగాలు లభించాయి. ≫2



## మున్సిపాలిటీలకు బిల్లుల బకాయిలు అసత్యం

### మంత్రి ఆదిమూలపు వివరణ

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** మున్సిపాలిటీలకు ఏపీ ప్రభుత్వం భారీగా బిల్లులు బకాయి పడినట్లు జరుగుతున్న ప్రచారం నిజంకాదని ఏపీ పురపాలక పట్టణాభివృద్ది శాఖా మంత్రి ఆదిమూల పు సురేష్ స్పష్టం చేసారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పురపాలక సంఘాలుకు సంబంధించిన పనులను నిర్వహించిన ఏ కాంట్రాక్టరుకు బకాయి లేమన్నారు.పురపాలక శాఖలో పెండింగ్‌లో ఉన్న రూ.511కోట్లు బిల్లును పూర్తి చెల్లించినట్లు మంత్రి ఆది మూలపు స్పష్టం చేసారు.సాధారణంగా ప్రభుత్వ పనులకు బిల్లులు ఆలస్యంగానే వస్తాయన్నారు. ఇందుకు సీఎఫ్ఎంఎస్ ప్రకారం చెల్లించడం వల్ల ఈ జాప్యం జరుగుతుందన్నారు. సీఎఫ్ఎంఎస్‌ను గత ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.మున్సిపాలిటీలు చిన్న,చిన్న పనుల్ని ప్యాకేజీలుగా చేసి పెద్ద కాంట్రాక్టర్లుకు ఇచ్చి ఉంటే ఇబ్బంది వచ్చేది కాదన్నారు.ఇంటి పన్ను పెరిగినా ప్రభుత్వం వసూలు చేసింది చాలా తక్కువన్నారు.ఇంటి పన్ను బకాయిలు ఒకే సారి చెలిస్తే వడ్డీ మాఫీ ప్రకటించామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ఈ మాఫీ వల్ల రూ.3500 కోట్లు భారం భరిస్తోందన్నారు.దేశంలో ఎక్కడా చెత్తపన్ను అనేది లేదన్నారు.అది యూజర్ మాత్రమేనని మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టం చేసారు.స్వచ్ఛంధ కార్పోరేషన్ ద్వారా రూ.2వేల కోట్లు పనులు జరుగుతున్నాయన్నారు.మున్సిపాలిటీలకు ఆర్థికంగా ఆదాయం పెరిగిందన్నారు. అభివృద్ధికి ఈ నిధులు కేటాయిస్తుం దన్నారు. పట్టణాభివృద్ధి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పట్టణాలు,నగరాలను సుందరీకరిస్తుందన్నారు.

మహారాష్ట్రలో పడిపోయిన ఉల్లిధర 5లో

# పేద ప్రజల మరుగుదొడ్లలో రూ.23 కోట్ల అవినీతి

### బహిరంగ చర్చకు నేను రెడీ, మీరు రెడీనా?

### అశోక్‌బాబు బహిరంగ సవాల్

### బస్టాండ్ సెంటర్లో అరెస్టు చేసిన పోలీసులు

### తీవ్రస్థాయిలో ప్రతిఘటించిన వైఎస్సార్సీ శ్రేణులు, కార్యకర్తలు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** కొండపి నియోజకవర్గంలో గత టీడీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ రాష్ట్రప్రభుత్వం ఉపాధి హామీపథకంలోని పేద ప్రజలకు మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణంలో టీడీపీ ప్రభుత్వం గ్రామాల్లో జన్మభూమి కమిటీల పేర్లతో మరుగుదొడ్లు కట్టకుండానే కట్టినట్లుగా ఆ ప్రాంతంలో గ్రామ నాయకుల, ఎన్జీవోల పేరుతో బ్యాంకుల్లో లక్షల్లో డ్రా చేశారని, అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు వీటన్నిటిపై ఎమ్మెల్యే డాక్టర్ స్వామి, షాడో ఎమ్మెల్యే సత్యకు భారీగా ముడుపులు అందాయని, ఒక్కొక్క బాత్‌రూంకు రూ.15000 చొప్పున సుమారు రూ.23కోట్లు అవినీతి అక్రమాలు జరిగినట్లు సోమవారం బస్టాండ్ సెంటర్లో వైకాపా కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు గ్రామాల్లో ఏ విధంగా అవినీతి జరిగినట్లు విస్తృత స్థాయిలో విమర్శించడం జరిగింది. దీనిపై బహిరంగ చర్చకు నేను సిద్ధంగా ఉన్నానని, మీరు సిద్ధమేనా అని వరికూటి బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యంగా కొండపి నియోజకవర్గంలోని కొండపి మండలంలో వెన్నూరు, అనకర్లపూడి, ఇలవర, కట్టుబడివారిపాలెం, మూగచింతల గ్రామాల్లో ఎక్కువగా ఈ మరుగుదొడ్ల నిర్మాణ స్కామ్ జరి గినట్లు ఆయన వివరించారు. అనంతరం ఆయన నాయుడుపాలెం ≫2





ప్రమాదంలో బోల్తాకొట్టిన ట్రాక్టర్ ట్రక్కు

# ట్రాక్టర్ ట్రక్కు బోల్తా

### 7గురు మహిళలు మృతి

### శుభకార్యానికి వెళ్తూ తిరిగిరాని లోకాలకు

### గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో ఘోరప్రమాదం

**వట్టిచెరుకూరు (గుంటూరుజిల్లా'), జూన్ 5, ప్రభాతవార్త:** శుభకార్యక్రమానికి బయలుదేరిన వారి కుటుంబాల్లో విధితీవ్ర విషాదం నింపింది. గుంటూరుజిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరులో సోమవారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగా, అశ్రద్ధగా నడపటంతో 7గురు మహిళల పాలిట మృత్యుశకటంగా మారింది. ఈ విషాద సంఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మృతుని బంధువులు, స్థానిక పోలీసులు తెలిపిన వివరాలమేరకు ప్రత్తిపాడు మండలంలోని కొండెపాడు దళిత వాడకు చెందిన కొందరు పొన్నూరు మండలంలోని జూపూడి గ్రామం జంగా బాబూరావు ఇంట్లో శుభకార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం అదే గ్రామానికి ≫2

# వ్యర్థాల నిర్వహణలో నిర్మాణాత్మక చర్యలు

### పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.లక్ష్మీ



**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో చెత్త నియంత్రణ,వ్యర్థాల నిర్వహణలో నిర్మాణాత్మకంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.లక్ష్మి తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఆయా మున్సిపాలిటీలకు,నగర పాలక సంస్థలకు బిల్లులు చెల్లించడం లేదనే విమర్శలపై స్పందించి వివరణ ఇచ్చారు.ఆరోగ్యవంతమైన సమాజాన్ని దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. చెత్త పన్ను వసూలుకు ప్రజల నుంచి సానుకూల స్పందన ఉందన్నారు. చెత్తపన్నును ప్రజలు స్వచ్ఛంధంగా కడుతున్నారన్నారు,స్వచ్ఛాసంకల్ప,స్వేచ్ఛాంధ్రప్రదేశ్‌కు ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. రాష్ట్రంలో చెత్తపన్నులు వసూళ్లపై స్పష్టతతో ప్రభుత్వం ఉందన్నారు.ఈ అంశంపై చెత్తపన్నును మున్సిపాలిటీలు,కార్పొరేషన్లు ప్రతిపాదించాయి. చెత్తపన్నుకు ప్రభుత్వం అభ్యంతరం చెప్పలేదన్నారు.వ్యర్థాల నిర్వాహణ సరిగా లేదన్న కారణంతో వివిధ రాష్ట్రాలకు ఎన్‌జీటీ రూ.2వేలకోట్ల జరిమానా వేసిందన్నారు. ఏపీ ఒక్కటేఎన్‌జీటీ జరిమానా ≫2

## ముందస్తు ఎన్నికలు రావు: మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు ఎట్టి పరిస్థితుల్లో జరగవని ఏపీ ఇంధన,పర్యావరణశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు.సీఎం జగన్ ప్రభుత్వం పూర్తికాలం పని చేస్తుందన్నారు.తమ పార్టీకి ప్రజల అభిమానం ఉందన్నారు.ప్రజలు సీఎం జగన్ నాయకత్వాన్నే మళ్ళీ కోరుకుంటున్నారన్నారు.రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలను



చేపట్టిందన్నారు.ప్లాసిక్ వినియోగాన్ని నియంత్రిస్తున్నామన్నారు.ఫ్లెక్సీలను నిషేదిస్తున్నామన్నారు.విజయవాడలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జరిగిన సదస్సును మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ≫2



గాయపడి చికిత్సపొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి అంబటి రాంబాబు

## మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు

### తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా

### మంత్రి అంబటి రాంబాబు వెల్లడి: క్షతగాత్రులకు మెరుగైన చికిత్సలు

**గుంటూరు, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** వట్టిచెరుకూరులో ట్రాక్టర్‌బోల్తాపడిన సంఘటనలో మృతిచెందిన వారికి రూ.5లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష, స్వల్పంగా గాయపడిన వారికి రూ.25వేలు ఎక్స్‌గ్రేషియోను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని మంత్రి అంబటి రాంబాబు,ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత తెలిపారు.సోమవారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో ప్రత్తిపాడు మండలం వట్టిచెరుకూరులో ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో మృతిచెందిన వారి ≫2



సంఘటనా స్థలంలో వివరాలు వెల్లడిస్తున్న సౌత్ డిఎస్పీ షేక్ సుభాని

# ట్రాక్టర్ ట్రక్కు బోల్తా

>> చెందిన ట్రాక్టర్‌పై 26 మంది మహిళలు బయలుదేరారు.. వీరు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ వట్టిచెరుకూరు మండల పరిధిలోని గారపాడు గ్రామం మీదుగా వట్టిచెరుకూరుదగ్గరలోని భారత్ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే డ్రైవర్ తుర్లపాటి ప్రశాంత్ అతివేగంగా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ట్రాక్టర్‌ను నడపటం వల్ల బోల్తాకొట్టిందని అన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలిన క్షతగాత్రులను ప్రైవేటు వాహనంలో గుంటూరు జీజీహెచ్‌కు వైద్యశాలకు తరలిస్తుండగా, మార్గమధ్యంలో మరో నలుగురు మహిళలు మృతిచెందారు. మృతుల వివరాలు ఇలా ఉన్నాయి. మిక్కిలి నాగమ్మ (53),గనికపూడి మేరిమ్మ (45),కట్టా నిర్మలమ్మ (55), గనికపూడి సుహాసిని (35), ఎ.రూస్సీ (44),గనికపూడి రత్నకుమారి (55), గనికపూడి సలోమి (47) మృతిచెందారు. సమాచారం అందుకున్న గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి దారితీసిన కారణాలను ఆరా తీశారు.ఈ ప్రమాదంపై విచారణ చేయాలని సౌత్ డీఎస్పీ షేక్ సుభానీని ఆదేశించారు.

**డ్రైవర్ నిర్లక్ష్యంవల్లే ప్రమాదం: నిందితుడిపై చట్టపరమైన చర్యలు: సౌత్ డీఎస్పీ షేక్ సుభానీ:** ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ఘోరప్రమాదం జరిగిందని విచారణలో తేలిందని సౌత్ డీఎస్పీ షేక్ సుభానీ అన్నారు. సంఘటనాస్థలంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలతో బయలుదేరిన ట్రాక్టర్ వట్టిచెరుకూరు దాటిన తర్వాత ట్రాక్టర్‌డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపటం వలనే ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఈ సంఘటనలో రోడ్డుకు కుడివైపున ట్రాక్టర్ తిరగబడిందని అన్నారు. వెంటనే ట్రక్కు కింద ఉన్న ఆరుగురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారని అన్నారు. చికిత్స కోసం తరలించిన గనికపూడి సలోమి కూడ మృతిచెందిందని అన్నారు. క్షతగాత్రులైన 8 మందిని స్థానిక తహశీల్దార్, వట్టిచెరుకూరు ఎస్ఐ,స్థానిక ప్రజలు, సిబ్బంది కలిసి వీరికి అత్యవసర చికిత్సనిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించటం జరిగిందన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని నిందితునిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# నిర్మాణాత్మక చర్యలు

>> నుంచి తప్పించుకోగలిగింది.పురపాలక శాఖ ఎలక్షన్ ఇతర సంస్కరణలతో కేంద్రం ఏపీకి రూ.645 కోట్లు అదనంగా ఇచ్చింది. ప్రజలు స్వచ్ఛందంగా చెత్త పన్ను కడుతుంటే కొన్ని మీడియా సంస్థలు తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు.కొన్ని మీడియాల్లో వచ్చిన కథనాలను ఆమె ఖండించారు. మున్సిపల్‌శాఖలో పెండింగ్‌లోఉన్న రూ.511కోట్ల బిల్లులను పూర్తిగా చెల్లించినట్లు తెలిపారు. సీఎఫ్ఎంఎస్ ప్రకారం చెల్లించడంవల్ల కాస్తజాప్యం అవుతుందన్నారు.ఈ విషయాన్ని అంగీ కరిస్తున్నా మన్నారు. ఈవిధానం గత ప్రభుత్వ హయాంలో అమలులో వచ్చిందన్నారు. మీడియా ప్రచారం చేసిన అన్ని పురపాలక,నగర పాలక సంస్థలకు బిల్లులు చెల్లించామన్నారు. స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ద్వారా రూ.2వేల కోట్లు పనులు జరుగుతున్నాయన్నారు.పన్నుల విధానంలో సంస్కరణలతో మున్సిపాలిటీలకు ఆదాయం పెరిగిందన్నారు అవినీతిక తావులేకుండా పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ పనులు చేపడు తుందన్నారు.

# పారిశ్రామికంగా ముందంజ

>> రానున్న నెలల్లో మరిన్ని కంపెనీలు పనులు మొదలు పెట్టనున్నాయి.జనవరి 2024లోపు 38 కంపెనీలకు పనులు ప్రారంభమవుతాయి. మార్చి2024 లోపు మరో 30 కంపెనీలు పనులు పూర్తయి ఉత్పత్తిని ప్రారంభిస్తాయి.ఈ వివరాలను అనుసరించి సీఎం జగన్ మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ ద్వారా ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీలన్ని కూడా ఫిబ్రవరి 2024 నాటికి పనులు ప్రారంభించేలా చూడాలని సీఎం జగన్ ఆదేశించారు.విశాఖ జీఐఎస్ ద్వారా 25విద్యుత్తు ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.ఇందులో 8 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం కోసం పంపించారు. మరో నాలుగు ప్రాజెక్టుల్లో పనులు ప్రారంభం కానున్నాయి.మరో 8 ప్రాజెక్టులు డీపీఆర్‌లు సిద్ధం అయ్యాయి.జీఐఎస్‌కి ముందే ప్రభుత్వం 20 విద్యుత్తు ప్రాజెక్ట్‌ల కోసం ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకోగా అందులో 6 ప్రాజెక్టుల పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.11 డీపీఆర్ పూర్తి చేసుకున్నాయి. మొత్తం వీటి ద్వారా విద్యుత్తురంగంలో 8.85లక్షల కోట్లు పెట్టుబడులు వస్తుండగా, 1,29,650 మందికి ఉద్యోగాలు వస్తాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ఈ సమీక్షా సమావేశంలో ఐటీ,ఐటీ ఆధారిత సర్వీసులు- ఎలక్ట్రానిక్స్ రంగంలో 88 ఒప్పందాలు చేసుకోగా, వీటి విలువ రూ.44,963 కోట్లని అధికారులు తెలిపారు.ఇందులో 85శాతం కంపెనీలు నిర్మాణ పనులు ప్రారంభించడమో,ఉత్పత్తికి సిద్ధం కావడమో జరిగిందని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు.దాదాపుగా రూ.38.53 కోట్లు పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఫుడ్ ప్రాసెసింగ్, పశుసంవర్ధక శాఖ,పర్యాటక రంగాల్లో ఒప్పందాలపైనా ఈ సమావేశంలో సీఎం జగన్ అధికారులతో సమీక్షించారు.ఆవాలు,జొన్న వంటి డిమాండ్‌లో తీవ్ర వ్యత్యాసం తరచూ వచ్చే పంటల విషయంలో ఈ ప్రాసెసింగ్ యూనిట్లనే నెలకొల్పే పనులను వేగవంతం చేయాలన్నారు.దీని వలన రైతులకు తోడ్పాటునిచ్చినట్లవుతుందన్నారు పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, చీఫ్ సెక్రటరీ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి ,పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ కరికాలవన్,ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది,మార్కెటింగ్ ,సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ ప్రవీణ్‌కుమార్,టూరిజం సీఈవో కన్నబాబు,ఐటీ శాఖ కార్యదర్శి కోన శశిధర్ ఎన్ఆర్ఈడీసీఏపీ అండ్ ఎండీ ఎస్.రమణారెడ్డి,పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ అమరేంద్రకుమార్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు

>> బంధువులను, గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులనుమంత్రి అంబటి రాంబాబు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎమ్మెల్యే లేళ్ల అప్పిరెడ్డి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా, జెడ్పి రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ పరామర్శించారు.. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. శవాగారం వద్ద మరణించినవారి బంధువులనుఓదార్చి, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యంచెప్పారు.. మంత్రి అంబటి మాట్లాడుతూ, ప్రత్తిపాడు మండలం కొండెపాడు గ్రామం నుంచి పొన్నూరు మండలం జూపూడిలోజరిగే శుభకార్యానికి మహిళలతో వెళుతున్న ట్రాక్టర్ వట్టిచెరుకూరు వద్ద బోల్తాపడి ఏడుగురు మహిళలు మృతిచెందటం,పలువురు గాయపడటం చాలా దురదృష్టకర సంఘటన అని విచారం వ్యక్తం చేశారు.. సంఘటన జరిగిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే సుచరిత , జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు స్పందించి వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి బాధితులను చికిత్సనిమిత్తం వెంటనే ఆసుపత్రులకు తరలించడం జరిగిందన్నారు.. సంఘటనను సీఎం దృష్టికి తీసుకెళ్లగా బాధితులకు అవసరమైన సహాయం అందించాలని అధికారులను ప్రజాప్రతినిధులను ఆదేశించారన్నారు.. బాధితులను ఆదుకునేందుకు మృతిచెందిన వారికి రూ.5లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించి రూ.లక్ష, స్వల్పంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స రూ.25వేలు ఎక్స్‌గ్రేషియాను సీఎం ప్రకటించారన్నారు. ప్రమాదం జరిగిన స్థలంలోనే ఆరుగురు మహిళలు మృతిచెందగా, ఒకరు వైద్యచికిత్స కోసం తరలిస్తుండగా, మృతిచెందారని అన్నారు. 18మంది వరకు తీవ్రంగా, స్వల్పంగా గాయపడ్డారన్నారు. వీరందరూ ఒకే గ్రామానికి చెందిన మహిళలు కావటం చాలా బాధాకరం అన్నారు. స్వల్పంగా గాయపడినవారి ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారని అన్నారు. స్వల్పంగా గాయపడినవారికి ప్రాథమిక చికిత్స చేసి ఒకటి రెండు రోజుల్లో డిశ్చార్జి చేయటం జరుగుతుందన్నారు. బాధితులందరూ పూర్తిస్థాయిలో కోలుకునే వారకు మెరుగైన వైద్యసేవలు అందించేలా నిరంతరం పర్యవేక్షించటంజరుగుతుందన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే సుచరిత, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్,మోదుగుల వేణుగోపాలరెడ్డి, డిప్యూటీ మేయర్లు బాల వజ్రబాబు, సజీలా, ఆర్డీఓ ప్రభా కర్‌రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్సీ శ్రేణులు

# పేద ప్రజల మరుగుదొడ్లలో రూ.23 కోట్ల అవినీతి

>> బయలు దేరి వెళ్ళాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ లోపు పోలీసులు అశోక్‌బాబును అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. అరెస్టును వైకాపా శ్రేణులు తీవ్ర స్థాయిలో అటకాయించారు. అయినను పోలీసులు అరెస్టు చేసి టంగుటూరులోని చెల్లెమ్మతోటలోని ఆయన నివాసానికి పోలీసు వాహనంలో ఇంటికి తరలించారు. తొలుత ఉదయానికి ఆయన పిలుపు మేరకు టంగుటూరులోని పార్టీ కార్యాలయానికి పెద్దఎత్తున వైకాపా శ్రేణులు, కార్యకర్తలు తరలివచ్చారు. పోలీసు బలగాలు కూడా భారీగా తరలివచ్చాయి. పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నిరసనగా చెంబులతో పార్టీ శ్రేణులు బయలు దేరి బస్టాండ్ సెంటర్లోని జాతీయ నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జగజ్జీవన రామ్, పూలే విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒంగోలు డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి పర్యవేక్షణలో సీఐలు, ఎస్సైలు, పోలీసులు, స్పెషల్ పోలీసులు భారీగాబందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్‌బాబుతో పాటు కొండపినియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే స్వామి ఆధ్వర్యంలో వైకాపా కార్యాలయం ముట్టడికి యత్నం:** వరికూటి అశోక్‌బాబు తన ఇంటి ముట్టడికి ప్రయత్నించడానికి వస్తున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్వామి తన అనుచరులతో వైకాపా కార్యాలయం ముట్టడికి యత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఎమ్మెల్యే స్వామిని కూడా పోలీసులు అరెస్టు చేసి నాయుడుపాలెంలోని ఆయన నివాసానికి తరలించారు.

# రైల్వే విధుల్లోకి కొందరు రెజ్లర్లు ఆందోళన ఆగదన్న సాక్షిమాలిక్

**న్యూఢిల్లీ, జూన్ 5:** కొన్ని వారాలుగా ఢిల్లీ రెజ్లర్లుచేస్తున్న ఆందోళనలో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఒలింపిక్ పతక విజేత సాక్షి మారిక్, బజరంగ్ పునియా, వినేశ్ ఫొగాట్ రైల్వేలో తిరిగి విధుల్లో చేరారు. రెజ్లర్ల బృందం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయిన రెండు రోజుల్లోనే ఈ విషయం బయటకు రావడం విశేషం. సాక్షి భర్త సత్యవర్త్ కడియన్ ఇటీవల మాట్లాడుతూ తమకు హోంశాఖమంత్రి నుంచి ఆశించిన ప్రతిస్పందన రాలేదని నిరాశ వ్యక్తం చేశారు. మరోవైపు ఈ టాప్ రెజ్లర్లు మే 31నే విధుల్లో చేరినట్లు రైల్వే శాఖ వర్గాలు పేర్కొన్నాయి. అయితే తమ ఆందోళనలను కొనసాగిస్తామని సాక్షి పేర్కొన్నట్లు తెలిసింది. ఏప్రిల్ 23వ తేదీ నుంచి దేశంలోని టాప్ రెజ్లర్లయిన బజరంగ్ పునియా, సాక్షిమాలిక్, వినేష్ ఫొగాట్ నేతృత్వంలో రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిన విషయం విదితమే. తమతో ఆయన దారుణంగా ప్రవర్తించేవారని, శరీరాన్ని తాకడం, అనుమతి లేకుండా దుస్తుల్లో చేతులు పెట్టడం, కౌగిలించుకోవడం, తదితర అసభ్య కార్యకలాపాలకు పాల్పడేవారని మహిళా రెజ్లర్లు ఇప్పటికే ఆయనపై పోలీసులకు ఫిర్యాదులు చేశారు. ఆరుగురు మహిళా రెజ్లర్లతో మొదటి ఎఫ్ఐఆర్, మరో మైనర్ రెజ్లర్ తండ్రి ఫిర్యాదుతో రెండో ఎఫ్ఐఆర్ ఏప్రిల్ 28న దాఖలైంది. ఇందులో పోక్సో చట్టం సెక్షన్ కూడా ఉంది. ఈ కేసు నిరూపితమైతే బ్రిజ్ భూషణ్‌కు ఏడేళ్ల వరకు జైలు శిక్ష అవకాశం ఉంది. మరోవైపు రెజ్లర్లు ఆందోళన విరమించారని జరుగుతున్న ప్రచారంపై రెజ్లర్ సాక్షిమాలిక్ ట్విట్టర్‌లో స్పందించారు. న్యాయం కోసం చేస్తున్న పోరాటంలో మేము వెనక్కి తగ్గలేదు. సత్యాగ్రహంతో పాటే రైల్వేలో నా బాధ్యతలను కూడా నిర్వర్తిస్తున్నాను. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసా గుతుంది. దయచేసి ఎలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దు అని కోరారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:05/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 183594
2nd Prize Rs.7000/- 75030
3rd Prize Rs.3500/-
11453 12954 19947 26514 29973
31641 45806 47502 47831 49728
4th Prize Rs.200/-
0524 1711 3597 3618 3762 4621 7217
7671 7751 8459
5th Prize Rs.100/-
1387 1845 1868 4897 7561 8213 8233
8259 8900 8945
6th Prize Rs.50/-
0312 1570 3491 4547 6321 8051 9508
0457 2043 3516 4804 6350 8345 9727
0538 2295 3816 4823 6806 8415 9742
0672 2428 3855 4839 6847 8437 9748
0952 2440 3889 4905 7121 8671 9756
1011 2535 4069 4906 7165 8859 9776
1024 2536 4080 5196 7447 8874 9778
1144 2547 4097 5375 7517 8877 9897
1183 2624 4198 5664 7723 9001 9943
1247 2662 4211 5683 7754 9076 9958
1267 2699 4262 5849 7780 9140
1339 2718 4279 5917 7818 9144
1350 3075 4322 6008 7847 9228
1423 3149 4356 6245 7906 9291
1472 3205 4429 6246 7966 9403

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 349589
2nd Prize Rs.7000/- 55294
3rd Prize Rs.3500/-
02993 14587 18561 25913 30511
44535 48950 59841 69082 83683
4th Prize Rs.200/-
1279 1428 1552 2544 2787 3855 4278
7101 7635 7789
5th Prize Rs.100/-
0349 0456 1406 1916 2566 5467 5471
7707 7879 9055
6th Prize Rs.50/-
0035 1278 2746 4963 6042 7329 9200
0222 1373 2758 5005 6162 7563 9211
0318 1462 3069 5075 6216 7636 9234
0354 1978 3182 5347 6229 8155 9400
0517 2040 3208 5404 6277 8278 9455
0528 2073 3353 5571 6453 8284 9794
0564 2162 3363 5634 6488 8298 9819
0574 2173 3504 5660 6675 8532 9839
0779 2335 3574 5704 6804 8575 9866
0824 2346 3805 5741 6824 8758 9887
0916 2459 4042 5744 6907 8824
0944 2593 4153 5805 6931 8945
1137 2619 4199 5839 6969 8980
1157 2693 4697 5865 7128 8999
1272 2719 4912 5990 7277 9134

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:05/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 396936
2nd Prize Rs.7000/- 16170
3rd Prize Rs.3500/-
01967 02448 08515 08606 11406
50746 51045 55215 62782 96569
4th Prize Rs.200/-
0784 1603 3455 3806 5299 6063 6984
7808 8400 8814
5th Prize Rs.100/-
0061 3417 3916 5411 5822 6678 7096
7275 7749 8963
6th Prize Rs.50/-
0111 1463 2841 3988 6633 7791 8973
0112 1482 2886 4038 6652 7879 9145
0298 1614 2918 4105 6680 7952 9337
0342 1676 3043 4261 6741 8014 9388
0447 1845 3393 4342 7014 8188 9427
0727 1871 3473 4371 7018 8258 9542
0820 1952 3579 4735 7212 8288 9638
0834 2079 3669 5095 7233 8359 9827
0870 2330 3673 5348 7272 8362 9885
0924 2364 3739 5560 7308 8518 9904
1144 2400 3808 5628 7457 8542
1175 2402 3810 5912 7500 8553
1248 2415 3843 5942 7593 8665
1442 2551 3871 6556 7645 8860
1444 2719 3927 6565 7701 8861

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 725748
2nd Prize Rs.7000/- 06152
3rd Prize Rs.3500/-
21887 38540 42924 44978 46570
60092 65749 71539 84917 96081
4th Prize Rs.200/-
1263 2080 3811 4804 5137 5862 8010
8819 8977 9575
5th Prize Rs.100/-
1170 1444 1719 2729 3570 8360 8923
9000 9282 9460
6th Prize Rs.50/-
0024 1435 3700 4793 6659 7417 8791
0042 1690 3717 4817 6718 7558 8962
0077 2358 3843 4840 6761 7609 8985
0295 2391 3870 4855 6781 7828 9317
0438 2402 3881 5073 6827 7842 9450
0458 2605 3911 5141 7017 7866 9639
0648 2906 4037 5275 7021 7992 9764
0735 3123 4127 5307 7069 8032 9851
0740 3132 4209 6039 7204 8169 9859
0958 3259 4248 6137 7228 8423 9894
1008 3370 4249 6161 7229 8430
1063 3482 4478 6208 7277 8464
1144 3514 4552 6293 7310 8627
1193 3538 4596 6332 7365 8771
1211 3540 4765 6476 7409 8772

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:05/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 467823
2nd Prize Rs.7000/- 52183
3rd Prize Rs.3500/-
04600 18765 18994 36627 52386
60030 61230 76964 77315 98328
4th Prize Rs.200/-
1418 1731 1764 2243 2840 6019 6154
6457 7258 8138
5th Prize Rs.100/-
0026 0597 0652 2292 4524 6952 7014
7525 9043 9720
6th Prize Rs.50/-
0185 1604 3866 5220 6246 7386 8767
0253 1691 3974 5265 6250 7590 8778
0303 1957 4003 5361 6318 7682 8923
0394 2349 4029 5457 6339 7754 9080
0518 2355 4311 5472 6384 7774 9081
0558 2388 4421 5532 6495 7834 9204
0582 2458 4518 5616 6649 8066 9628
0711 2644 4659 5622 6828 8122 9692
1048 2761 4776 5653 6837 8226 9707
1054 3050 4994 5698 6861 8380 9848
1088 3170 5045 5724 6900 8484
1133 3298 5069 5921 6951 8489
1399 3793 5167 5929 7186 8502
1412 3805 5170 6175 7241 8687
1527 3830 5197 6244 7306 8733

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 531557
2nd Prize Rs.7000/- 45361
3rd Prize Rs.3500/-
36124 50713 57428 70855 71002
84448 86577 92000 92942 98389
4th Prize Rs.200/-
0346 0621 1048 2322 4572 4926 5394
8069 8442 9788
5th Prize Rs.100/-
3505 4105 4152 4553 5060 5735 6747
8517 9683 9994
6th Prize Rs.50/-
0082 1290 2783 4138 5774 7061 8903
0164 1564 2822 4506 5851 7062 9146
0383 1597 2824 4565 5896 7129 9231
0437 1728 2927 4634 6065 7256 9367
0542 1734 3016 4636 6212 7262 9408
0544 1761 3020 4661 6329 7407 9613
0556 1764 3032 4815 6398 7447 9728
0647 1961 3369 4894 6460 7459 9795
0709 2011 3480 4898 6554 7727 9856
0800 2073 3766 4949 6641 7795 9962
0813 2105 3837 5270 6667 7863
0843 2311 3853 5311 6718 8594
0854 2433 3921 5484 6840 8668
1150 2494 4029 5607 6923 8770
1264 2554 4058 5640 7007 8791

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:05/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 211514
2nd Prize Rs.7000/- 95345
3rd Prize Rs.3500/-
01054 08471 16901 18269 24093
29599 33828 36961 40501 66727
4th Prize Rs.200/-
0361 2274 4668 5044 5177 6169 7351
8597 8713 8928
5th Prize Rs.100/-
0933 1790 4380 5250 6494 7711 7799
8769 9405 9523
6th Prize Rs.50/-
0054 1721 3237 4779 6300 7485 9129
0073 1745 3238 4928 6549 7589 9152
0277 2162 3267 4941 6554 7664 9201
0438 2414 3316 5043 6742 7832 9205
0551 2712 3321 5261 6748 7901 9221
0638 2758 3550 5379 6780 7955 9591
0686 2764 3587 5622 6789 8140 9607
0763 2797 3703 5745 6937 8451 9901
1120 2812 3724 5768 6976 8631 9904
1126 2899 3770 5816 6977 8633 9915
1294 2974 4065 5820 7243 8701
1339 3097 4341 5936 7302 8755
1420 3107 4504 5948 7388 8876
1434 3111 4709 5976 7420 8913
1515 3191 4753 6251 7458 8966

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 439627
2nd Prize Rs.7000/- 46207
3rd Prize Rs.3500/-
01822 24772 36730 38695 50522
51365 51477 80871 91119 95359
4th Prize Rs.200/-
0811 3437 4148 4995 6808 6920 7949
8068 8605 8625
5th Prize Rs.100/-
5135 6969 7108 7549 7655 7746 7937
8198 8460 9008
6th Prize Rs.50/-
0072 1232 3008 4583 5448 6862 8621
0217 1264 3046 4639 5721 6925 8677
0272 1605 3426 4667 5782 6939 9014
0320 1652 3647 4675 5895 7242 9208
0414 1798 3683 4680 5963 7391 9485
0506 2125 3712 4836 6060 7448 9571
0585 2135 3832 4849 6234 7556 9606
0613 2419 4043 4882 6247 7706 9933
0654 2431 4092 5041 6300 7834 9957
0734 2516 4113 5043 6314 8216 9990
0763 2711 4341 5052 6427 8317
0868 2736 4407 5191 6466 8371
0919 2792 4438 5200 6519 8388
0975 2808 4484 5266 6549 8541
1165 2880 4499 5319 6621 8550

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:05/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 582733
2nd Prize Rs.7000/- 69240
3rd Prize Rs.3500/-
01723 15672 36826 43304 59163
79843 88854 90376 98626 98630
4th Prize Rs.200/-
0543 0949 3716 4170 4710 6514 6592
6697 7798 9151
5th Prize Rs.100/-
1005 2931 3677 4168 4265 4456 4937
7443 8947 9066
6th Prize Rs.50/-
0120 1906 4120 4790 6340 7954 9455
0190 2333 4193 4849 6481 8008 9472
0194 2669 4216 4859 6502 8083 9657
0492 2758 4222 4913 6691 8093 9672
0722 2774 4242 4977 6771 8586 9684
0891 2894 4340 5512 6898 8616 9699
0956 2903 4486 5587 6930 8637 9729
1000 2934 4511 5680 6972 8679 9763
1125 3334 4679 5801 7045 8720 9786
1172 3368 4680 5853 7102 8885 9994
1354 3634 4681 5880 7505 8938
1407 3719 4698 5947 7535 8968
1676 3854 4709 6036 7761 9027
1743 3916 4718 6087 7810 9244
1905 4094 4761 6191 7945 9442

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 552217
2nd Prize Rs.7000/- 42499
3rd Prize Rs.3500/-
04901 24257 34187 48937 66499
69048 77337 85424 91065 97021
4th Prize Rs.200/-
0159 0351 3052 4588 5491 6158 7153
7185 7810 8227
5th Prize Rs.100/-
1277 1671 2003 2604 2890 4889 5360
8627 9486 9918
6th Prize Rs.50/-
0064 1292 4007 4967 6527 7302 8241
0350 1379 4028 5191 6549 7377 8266
0399 1440 4077 5210 6656 7482 8517
0414 1728 4086 5388 6700 7541 8629
0416 1731 4229 5418 6735 7647 9082
0535 1735 4323 5440 6754 7698 9330
0594 1739 4429 5540 6757 7773 9399
0651 2054 4514 5579 6784 7785 9429
0722 2168 4567 5793 6866 7811 9501
0739 2365 4577 5804 6909 7917 9842
0749 2442 4780 5927 6983 7995
0915 3025 4863 6220 6994 8095
1228 3439 4883 6303 7043 8169
1231 3570 4927 6429 7085 8208
1244 3911 4928 6481 7284 8211

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:05/06/23

DAY - SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 546820
2nd Prize Rs.7000/- 92727
3rd Prize Rs.3500/-
13568 24306 24877 35414 46151
57535 68251 79321 79607 92317
4th Prize Rs.200/-
0111 0338 0700 4239 4463 5258 8454
9235 9417 9840
5th Prize Rs.100/-
1095 1508 2825 5013 5161 5257 6765
7794 8449 8569
6th Prize Rs.50/-
0090 0900 1941 3530 5375 7390 9029
0152 1030 1992 3588 5510 7490 9057
0153 1113 2034 3695 5615 7577 9301
0217 1192 2167 3791 5809 7609 9308
0238 1218 2285 3933 5833 7724 9369
0375 1320 2473 3986 6210 7838 9515
0401 1340 2521 4128 6252 7889 9738
0462 1398 2572 4386 6381 7958 9854
0565 1429 2617 4713 6463 7976 9921
0653 1557 2674 4763 6495 8190 9943
0703 1677 2728 5028 6667 8498
0748 1722 2733 5045 6954 8660
0774 1779 2940 5079 7086 8663
0788 1787 3313 5182 7141 8684
0895 1925 3363 5315 7216 9021

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 434207
2nd Prize Rs.7000/- 67109
3rd Prize Rs.3500/-
12257 12463 23487 34641 45867
56282 67756 78976 89531 91521
4th Prize Rs.200/-
0052 2310 2615 5511 6532 6989 7381
7989 8952 9497
5th Prize Rs.100/-
1737 2580 4129 4474 5144 5189 5489
5604 5936 7717
6th Prize Rs.50/-
0054 1462 2970 4824 6453 7713 8971
0129 1564 2989 4956 6533 7728 8988
0231 1595 3153 4985 6690 7743 9153
0445 1838 3271 5172 6782 7767 9211
0460 1875 3413 5209 6789 7781 9391
0583 2079 3500 5272 6815 7838 9486
0770 2254 3617 5295 6822 8002 9561
0822 2265 3725 5314 6880 8099 9609
0970 2308 3898 5359 7127 8194 9683
1078 2329 3986 5389 7291 8225 9724
1246 2373 4143 5520 7411 8365
1288 2383 4225 5655 7416 8515
1322 2391 4229 5793 7508 8648
1335 2930 4235 5943 7525 8871
1455 2931 4821 6367 7644 8886

# చట్టం అందరికీ సమానమే : రెజ్లర్లతో భేటీలో అమిత్ షా

**న్యూఢిల్లీ, జూన్5:** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి ఎంపి, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు దిగిన భారత అగ్రశ్రేణి రెజ్లర్లు కేంద్ర మంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. బ్రిజ్ భూషణ్‌పై త్వరితగతిన చార్జ్‌షీట్ దాఖలయ్యేలా చూడాలని రెజ్లర్లు కేంద్ర మంత్రిని కోరారు. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అమిత్‌షాతో జరిగిన సమా వేశంలో రెజ్లర్లు బజ్‌రంగ్ పునియా, సాక్షి మాలిక్, సంగీత ఫొగాట్, సత్యవర్త్ కడియన్‌లు పాల్గొన్నారు. దాదాపు రెండుగంటలపాటు ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తున్నది. బ్రిజ్‌భూషణ్ మీద వచ్చిన ఆరోపణలపై పారదర్శక దర్యాప్తు జరిపించాలని వేగంగా చర్యలు తీసుకోవాలని రెజ్లర్లు ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కోరారు. అయితే చట్టం అందరికీ సమానమే. చట్టాన్ని తన పని తాను చేయనివ్వండి అని అమిత్ షా రెజ్లర్లకు చెప్పినట్లు సమాచారం . తాము కేంద్ర మంత్రితో భేటీ అయినట్లు బజ్‌రంగ్ పునియా మీడియా వద్ద ధృవీకరించారు. అయితే ప్రస్తుతానికి అంతకంటే తానేమీ చెప్పలేనని పేర్కొన్నారు. బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న రెజ్లర్లు ఇటీవల కొత్త పార్లమెంట్ ప్రారంభం రోజున చేపట్టిన ర్యాలీ తీవ్ర ఉద్రిక్తంగా మారింది.జంతర్‌మంతర్ నుంచి నూతన పార్లమెంట్‌కు బయల్దేరిన వీరిని పోలీసులు అడ్డుకున్నారు.బలవంతంగా అరెస్టుచేసి జంతర్ మంతర్‌ను ఖాళీ చేయించారు.ఆ సమయంలో రెజ్లర్లతో పోలీసులు ప్రవర్తించినతీరు దిగ్భ్రాంతికి గురిచేసింది.

## వారం - వర్జ్యం

**6-6-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి రోహిణి
తదియ తె.03-29; పూర్వాషాఢ రా.02-02
వర్జ్యం మ.12-26 ల 01-56
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# ముందస్తు ఎన్నికలు రావు: మంత్రి పెద్దిరెడ్డి

>> ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో పర్యా వరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు.సింగిల్ యూజుడ్డ్ ప్లాసిక్‌ను పూర్తిగా నిషేదించామన్నారు.ఈ ఏడాది ప్లాస్టిక్ వినియోగం వల్ల ఏర్పడుతున్న కాలుష్యం,దానికి పరిష్కారాలు అనే అంశంపై ప్రపంచం అంతా పర్యావరణ దినోత్సవంను జరుపుకుంటోందని వెల్లడించారు.విద్యుత్తు పొదుపు చర్యలు,నీటి పరిరక్షణ విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు.దేశంలోనే మొట్టమొదటిసారి మన రాష్ట్ర ంలో ఘన వ్యర్ధాల నిర్మూలన చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.పర్యావరణహితం కోసం కృషి చేస్తున్న వ్యక్తులు సంస్థ లను ప్రతి ఏటా పర్యావరణ.పరిరక్షణ దినోత్సవం రోజు ఘనంగా సన్మానిస్తామన్నారు. పర్యావరణశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శి ఎంఎల్‌ఏ మల్లాది విష్ణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముందు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తమ పార్టీ బలీయంగా ఉందన్నారు.తమ పార్టీ ఎవ్వరితో పొత్తులో ఉండదనా న్నరు.జగనన్న నేతృత్వంలో మళ్ళీ,మళ్ళీ మంచి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.చంద్రబాబు ఢిల్లీ వెళ్ళి అమిత్‌షాను కలవడంపై పెద్దిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికార దాహంతో ఉన్నారన్నారు.ఆయన రాజకీయంగా వైకల్యంతో ఉన్నారన్నారు.ఆయనకు ప్రజలు ఎన్నటికి నాయకత్వం అందించారన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తాను ఎటువంటి వ్యాఖ్యానం చేయనని స్పష్టం చేసారు.గత నాలుగేళ్ళలో సీఎం జగన్ నేతృత్వంలో ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమం అందుతుందన్నారు. ప్రజలు తమ పార్టీ చిత్తశుద్దితో వ్యవహరిస్తుందనే నమ్ముతున్నారన్నారు.ఇచ్చిన వాగ్దానాలల్లో 98శాతం వరకు అమలు చేసామన్నారు.ప్రభుత్వానికి ముందస్తు ఎన్నికలకు వెళ్ళాల్సిన అవసరం లేదన్నారు.వచ్చే ఏడాది పార్లమెంటుకు,రాష్ట్ర అసెంబ్లీకి ఒకే సారి ఎన్నికలు జరుగుతాయన్నారు.

# 51 గంటల్లోనే రైళ్ల ట్రయల్ రన్

>> స్తోన్న సమయంలో రెండుచేతులు జోడించి ప్రార్ధనలు చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. ప్రమాదం జరిగిన 51 గంటల్లోనే రైల్వేశాఖ పట్టాలను రాకపోకలకు సిద్ధం చేసింది. సోమవారం ఉదయం ఆ పట్టాలపై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కూడా ప్రయాణించింది. అక్కడ రైళ్లు తమ వేగాన్ని నియంత్రించుకుని కొంతదూరం నెమ్మదిగా ప్రయాణిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉంటే దెబ్బతిన్న ట్రాక్‌లనుపునరుద్ధరించడంతో పలు ప్యాసింజర్‌రైళ్లతోపాటు కొన్నిఎక్స్ ప్రెస్ రైళ్లనుకూడా పునరుద్ధరించారు.వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలు ఈ ప్రమాద ప్రాంతంలో వెళు తున్నసమయంలో వేగాన్ని అతితక్కువస్థాయికి పరిమితంచేసినడిపింది. ఇతర రైళ్లను కూడా ట్రాక్ పూర్తి స్థాయిలో అమలుకు వచ్చేంతవరకూ ఇదేవేగంతో నడపాలని రైల్వే ఉన్నతాధికారులు ఆదేశాలు అమలుచేస్తున్నారు.

# 342 మంది స్వస్థలాలకు..

>> ఈ ప్రమాదంలో వివిధ రాష్ట్రాలకు చెందిన మొత్తం 276 మంది మృతి చెందినట్లు సమాచారం ఉంది.అయితే వారిలో ఇప్పటికి వరకు 89 మందిని మాత్రమే గుర్తించారన్నారు.ఇంకా 187 మంది మృతదేహాలు అక్కడి మార్చురీల్లో ఉన్నాయన్నారు.వాటిని గుర్తించాల్సి వుందన్నారు.ఏపీకి చెందిన ఇద్దరు ఐఏఎస్ అధికారులు ఇంకా భువనేశ్వర్‌లోనే ఉంటూ అవసరమైన సహాయం అందిస్తారు, ప్రస్తుతం మన రాష్ట్రంలోని కం ట్రో రూమ్‌లకు కాల్స్ ఏమీ రావడం లేదన్నారు.ఖమ్మం జిల్లాకు చెందిన అంబటి రాములు అనే వ్యక్తి విజయవాడ నుంచి కోల్‌కత్తాకు వెళ్ళారని కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు వచ్చిందన్నారు. దానిపై విచారణ చేయిస్తున్నామన్నారు.బాధితులు ఎవరైనా కం ట్రోల్ రూమ్, వాట్సప్ ఫిర్యాదు చేయవచ్చున్నారు.ఘటన అనంతరం ఏపీ ప్రభుత్వం సహాయక చర్యల్లో సమర్ధంగా వ్యవహరించిందన్నారు.ఈ విషయంపై రాజకీయాలు,విమర్శలు చేయడం సరికాదన్నారు.మన ప్రభుత్వం చేసినంత సాయం ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. ఈ మాట కేంద్రమంత్రులే చెప్పారు. పక్క రాష్ట్రాల వారికి కుడా సహకారం అందిస్తున్నామన్నారు.బాదితులు ఆస్పత్రుల నుంచి బయటకు వచ్చేంత వరకు ప్రభుత్వమేఖర్చు భరిస్తుంది.బాధితులకు సేవచేయడం ముఖ్యం, పబ్లిసిటి కాదన్నారు.విమర్శలతో ప్రభుత్వానికి పనిలేదన్నారు.సీఎంజగన్ ఆదేశాలకు అనుగుణంగా రైలు ప్రమాద ఘటనల్లో ప్రయాణికులను సురక్షితంగావారి స్వస్థలాలకు తీసుకుని వచ్చేందుకు అన్ని ప్రయత్నాలు రాజీపడటం లేదన్నారు.

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు యథాతథం.

**మిథునం:** అకారణంగా ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో మనస్పర్థలు.

**కర్కాటకం:** మనోవేదన చెందుతారు. వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి ప్రతికూలతలు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడికి లోనవుతారు. ఉద్యోగులకు బాగుంటుంది.

**వృశ్చికం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**ధనుస్సు:** ఆకస్మిక ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికంగా ఉంటుంది.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులు సానుకూలంగా విడిపోతారు. రుణాలు చేస్తారు.

**కుంభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి ప్రతికూలతలుంటాయి.

**మీనం:** కుటుంబ సమస్యలు అసహనం కలిగిస్తాయి. చర్చలు వాయిదా వేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



తిరుపతి జిల్లా తడ వద్ద మాట్లాడుతున్న తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి

# రూ.128 కోట్లతో పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత

## మత్స్యకారులకు తిరుపతి ఎంపి గురుమూర్తి హామీ

**తడ, జూన్ 5 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడుతున్న పులికాట్ సరస్సు పూడికతీత పనులు త్వరలోనే చేపడతామని తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి పేర్కొన్నారు. జిల్లాల విభజన తర్వాత తీరప్రాంతం కూడా తిరుపతి జిల్లాలో కలిసిన తర్వాత ఒక ముఖ్యమైన కార్యక్రమంలో సోమవారం ఎంపీ గురుమూర్తి పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భీములవారిపాలెం పడవల రేవు సమీపంలో మడ చెట్లు నాటారు. గతంలో పులికాట్ సరస్సులో బంగాళాఖాతం నీళ్లు ఆశించినంత ప్రవహించడం లేదన్న జాలర్ల విజ్ఞప్తులకు రాష్ట్రప్రభుత్వం స్పందించినట్లు ఈ సందర్భంగా ఎంపీ చెప్పారు. ఇందుకు సంబంధించి కేంద్రప్రభుత్వంతో కూడా అనుమతులు తీసుకున్నామని, ఏకంగా రూ.128 కోట్లతో శ్రీహరికోటకు సమీపంలోని రాయదొరువు వద్ద ముఖద్వారం పూడిక తీస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. సరస్సు తీరంలో మడచెట్లు విస్తారంగా పెంచడం వల్ల చేపలు, రొయ్యల అభివృద్ధి పెరుగుతుందని ఆయన చెప్పారు. ఇప్పటికే మన దేశంలో 70 చోట్ల మడచెట్లు పెంచుతున్నట్లు గురుమూర్తి వివరించారు. అందులో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రత్యేకించి కృష్ణా జిల్లాలో మడచెట్లు పెంచడం వల్ల మత్స్యసంపద ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతోందని ఆయన చెప్పారు. పులికాట్ సరస్సు తీరప్రాంతంలో మడచెట్లునాటడం వరకు సరిపెట్టుకోకుండా వాటిని ఎప్పటికప్పుడు సంరక్షించుకోవాల్సిన బాధ్యత అధికారులతో పాటు మత్స్యకారులపై కూడా ఉందన్నారు. ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో పెదమాంగోడు, చినమాంగోడు ప్రాంతాల్లో చేపలు వేటాడేటప్పుడు ఉన్నసమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎంపీ పేర్కొన్నారు. పులికాట్ సరస్సు తీరప్రాంతంలో, ముఖ్యంగా జాలర్లకుప్పాలలో ఉన్న రోడ్ల సమస్యలు జాలర్లు ఎంపీదృష్టికి తీసుకెళ్లగా అవసరమైనన్ని నిధులు మంజూరుచేయిస్తామన్నారు. పలువురు అటవీ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యావరణ స్పృహ, వ్యక్తిగత బాధ్యత ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించవచ్చు: డాక్టర్ వేణుగోపాల్

**తిరుపతి (విద్య), జూన్ 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో, బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆల్టర్నేటివ్స్ టు సింగిల్ యూస్ ప్లాస్టిక్స్ అనే అంశం పైన వెబినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రౌండ్‌వాటర్, వాటర్ ఆడిట్ విభాగ మాజీ డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాల్ ముఖ్య అతిథిగా విచ్చేసి, కొన్ని కాలుష్యాలు సహజంగా ఏర్పడితే మరికొన్ని మానవ తప్పిదాలవల్ల ఏర్పడుతున్నాయని అలాంటి తప్పిదాలలో అతి పెద్దది ప్లాస్టిక్ వాడకం అని, ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ పర్యావరణ కాలుష్యానికి ప్రధాన మూలం అని అన్నారు. ప్రభుత్వం ప్లాస్టిక్‌ని నిషేధిస్తూ ఎన్ని మార్గదర్శకాలు సూచించినా వ్యక్తిగత బాధ్యత తీసుకోని ఎడల ఈ సమస్యను అధిగమించ లేమన్నారు. కేవలం బయో డీగ్రేడబుల్ వస్తువులను మాత్రమే దైనందినంలో వాడాలని, లేనిచో ప్రజల ఆరోగ్యంతో పాటు వన్యప్రాణులపైన పర్యావరణంపైన తీవ్ర దుష్ప్రభావం చూపిస్తాయని అన్నారు. ప్రతి ఏడాది దాదాపు రెండు మిలియన్ల పక్షులు, సముద్ర జీవులు కేవలం ప్లాస్టిక్ సంచుల వల్ల చనిపోతున్నాయన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ బయోడిగ్రేడ్ కాదు కనుక ఈ భూమిలో కలవడానికి దాదాపు 500 ఏళ్లకుపైగా పట్టొచ్చు కనుక ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి వాటి స్థానంలో జనపనార, క్లాత్ సంచులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 3ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి. నీరజ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ప్రొఫెసర్ విద్యావతి, డిసిఇ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కాత్యాయని, డాక్టర్ శ్రీరజని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పద్మావతి, మాధవి శిరీష, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన స్పీడ్ స్కేటింగ్ అసోసియేషన్ క్రీడాకారులు



స్టేట్ లెవల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు

**తిరుపతి (క్రీడా), జూన్ 5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ స్పీడ్ స్కేటింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల మూడు, నాలుగు తేదీల్లో గుంటూరులో జరిగిన స్టేట్ లెవెల్ ఛాంపియన్‌షిప్‌లో పుత్తూరు టాలెంట్ స్కేటింగ్ అకాడమీకు చెందిన 14 మంది క్రీడాకారులు వివిధ విభాగాలలో స్వర్ణం, రజిత, కాంస్యం 15 పథకాలు సాధించారు. అదేవిధంగా ఈ ఛాంపియన్షిప్‌లో మూడవ ఓనరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా పుత్తూరుకు చెందిన క్రీడాకారులను, కోచ్ ప్రతాప్, ప్రేమ్‌నాథ్‌ను మంచి ప్రతిభ కనపరిచారని తెలిపారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అండ్ టూరిజమ్ మినిస్టర్ రోజా సెల్వమణి వాట్సాప్ వీడియో కాల్‌లో కనిపించి క్రీడాకారులను ఉత్సాహ పరుస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# లక్షలు వెచ్చించి గాలికి వదిలేశారు!



## పెదవి విరిచిన ఛైర్మెన్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త:** లక్షలు వెచ్చించి భక్తుల కోసం చేపట్టిన పథకాలపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అసంతృప్తి వ్యక్తం చేసారు. సోమవారం ఆయన భరద్వాజతీర్థంలో సుమారు రూ.10లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను గమనించి పెదవి విరిచారు. గతంలో లోబావిలో చిన్న పిల్లల పార్కుతో కళ కళ లాడేదని అయితే నేడు ఎందుకు అక్కడ కళావిహీనం అయ్యిందనే అంశాన్ని పరిగణలోకి తీసుకొని ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఇక్కడ లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లను గమనించి అధికారులను ప్రశ్నించారు. ఇవి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసామని వివరించారు. మరి ఎందుకు వినియోగంలోకి తీసుకురాలేదని? ఎందుకు ప్రారంభించలేదంటూ? ప్రశ్నించారు. కానీ అధికారుల మౌనమే సమాధానంగా మిగిలింది. దాంతో అసంతృప్తి చెందిన ఛైర్మెన్ అంజూరు శ్రీనివాసులు మాట్లాడుతూ అధికారులు కేవలం ఆలయం లోపల పూజలు, ఆదాయాలకే పరిమితం కావద్దంటూ సునిశితంగా హెచ్చరించారు. లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లను ముళ్ళ కంపల చెట్లు మొలిచే వరకు ఎందుకు వదలి పెట్టారని ప్రశ్నించారు. ఇక్కడ పరిశుభ్రం చేసి ముళ్ళ పొదలను తొలగించి పది రోజులలోపు భక్తులకు అందుబాటులోకి తీసుకురావాని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పది బాత్‌రూంలు నిర్మించి వదలి పెడతారా? అని ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఇలాంటివి ఇంకెన్ని ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులపై కస్సు బుస్సు అన్నారు. అలాగే ఇక్కడకు చక్కటి దారి కల్పించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కాంట్రాక్టర్ల పని తీరు బాధాకరమన్నారు. పనులు తీసుకకుంటే వారు ఎంత కాలం చేయకున్నా అధికారులు ఎందుకు పట్టించుకోరని ఛైర్మెన్ ఇంజనీరింగ్ అధికారులను నిలదీసారు. ఏ కాంట్రాక్టర్ అయినా టెండర్‌లో పేర్కొన్నట్లు పనులు చేయకుంటే వారిని బ్లాక్ లిస్టులో పెట్టండని ఆదేశించారు. ఆయనతో పాటుఎఇఇ వేణుగోపాల్, బబాలాజి, పసుపులేటి కామేశ్వరరావు, ధన, బాల, కళ్యాణ్, తేజ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జీడికి మద్దతు ధర ప్రకటించాలి




**పలాస (శ్రీకాకుళం జిల్లా), జూన్ 5 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. 80 కిలోల జీడిపిక్కల బస్తాకు మద్ధతు ధర రూ.16వేలు ప్రభుత్వం ప్రకటించాలని, అలాగే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని జీడి రైతుసంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని వజ్రపు కొత్తూరు, అక్కుపల్లి, గునుపెల్లి తదితర గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జీడి పంటకు గిట్టుబాటు ధర లేక ఉద్దానం రైతాంగం ఉక్కిరిబిక్కిరవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీడి పంటకు గిట్టుబాటు ధర లేక అవసరాలు ఉన్నా అమ్ముకోలేక మంచి ధర వచ్చే వరకు నిల్వ చేసే సామర్ధ్యం లేక రైతులు మానసిక సంఘర్షణకు లోనవుతున్నారని అన్నారు. పలాస కాశీబుగ్గ పట్టణానికి జీడి ఉత్పత్తులు వలనే మంచి పేరు వచ్చిందని, జీడి వ్యాపారులు ఆ దిశగా ఆలోచించి రైతులకు అండగా నిలవా లని అన్నారు. పలాసలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రైతులకు పంట రుణాలు దానిపై బతుకుతున్న వ్యాపారులకు అనుబంధ పరిశ్రమలు స్థాపనకు ప్రోత్సాహకాలు, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో వజ్రపు కొత్తూరు మండలంలో ఏర్పాటు చేస్తామన్న జీడిప్రాంతీయ పరిశోధన కేంద్రం పనుల కు అతీగతీలేదని అన్నా రు. రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధాలతో రైతులు వ్యవసాయానికి దూరమయ్యే గడ్డు పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈప్రాంత రైతులకు ఉద్యమాలు కొత్తేమీ కాదని జరగబోయే ర్యాలీకి ప్రతి గ్రామం నుంచి రైతులు ప్రజలు విరివిగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మాజీసర్పంచ్ గురయ్య నాయుడు, తమ్మినాన భాస్కర్, కుత్తుమ వినోద్‌కుమార్, అక్కుపల్లిలో కారి పురుషోత్తం, మద్దు కామేశ్వరరావు, మద్దు శంకర్, గునుపల్లిలో వాసుపల్లి సాంబమూర్తి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోకు పవిత్రత తెచ్చిన వ్యక్తి సిఎం జగన్

## తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్సీనేత శృంగారపాటి సందీప్

### రాజధానిలో ఇరువర్గాల మధ్య అల్లర్లకు అవకాశం ఉందని ర్యాలీని అడ్డుకున్న పోలీసులు



రాజధానిలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్సీపీ నేతలు

**తుళ్లూరు, జూన్6, ప్రభాతవార్త:** మ్యానిఫెస్టోకు పవిత్రత తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తాడికొండ నియోజకవర్గ వైసీపీ నేత శృంగారపాటి సందీప్ అన్నారు. సోమవారం రాజధాని తుళ్లూరు కేంద్రంలో వైఎస్సార్ సీపీ నేతలు నిన్ను నమ్మం బాబు అంటూ నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా శృంగారపాటి సందీప్ మాట్లాడుతూ 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఆయన ప్రకటించిన హామీలను ఒక్కసారైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టో ఏ మేరకు అమలైందో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. గడప గడపకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు వెళ్లి సీఎం జగన్ ఏం చేశారో చెప్పి ప్రజల దీవెనలు కోరుతున్నారని.. చంద్రబాబు కూడా 14 ఏళ్ల పాలన ఎలా ఉందో చెప్పి ఓట్లు అడిగే దమ్ముందా అని సవాల్ చేశారు. సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాలను టీడీపీ మ్యానిఫెస్టోలో పెట్టుకున్నారంటే అక్కడే వైఎస్సార్ సీపీ విశ్వసనీయత, సామర్థ్యం అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో యువతను చంద్రబాబు ఆదుకుంటాననడం పెద్ద జోక్ అని గతంలో చంద్రబాబు చేసిన మోసాన్ని యువత మర్చిపోలేదన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా మళ్లీ వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు జరుగుతుండగా పోలీసులు బైబిల్ సెంటర్ వద్దనే అడ్డుకున్నారు. అమరావతి రైతు శిబిరం మీదుగా వెళితే ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ర్యాలీని అడ్డుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు తుమ్మూరు రమణారెడ్డి, సలివేంద్ర సురేష్, నేలపాటి నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# 10న శ్రీకాళహస్తిలో బిజెపి బహిరంగ సభ

## జెపి నడ్డా హాజరు

**శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో ఈ నెల 10న బిజెపి బహిరంగ సభను ఏర్పాటు చేసారు. ఈ మేరకు బహిరంగ సభ ఏర్పాట్లును సోమవారం జాతీయ కార్యవర్గ సభ్యుడు వై.సత్యకుమార్ రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్‌తో కలసి బేరి వారి మండపం వద్ద పరిశీలించారు. ఈ బహిరంగ సభకు జేపి నడ్డా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలో సాయంత్రం 4.15గంటలకు బహిరంగసభను నిర్వహించుటకు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో బిజెపి నాయకుడు మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్యనాయుడు ఇక్కడే బహిరంగ సభను నిర్వహించారు. అంతేకాక 2019ఎన్నికల సమయంలో యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇక్కడ బహిరంగసభను నిర్వహించి ప్రభుత్వ పథకాలకు ప్రచారం చేసారు. ఈ నేపథ్యంలో ఇక్కడ మరో సారి బిజెపి బహిరంగ సభను నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం వై.సత్యకుమార్ సభా స్థలిని పరిశీలించారు. కార్యకర్తలతో సమీక్షించారు. ఈ మేరకు సోమవారం ప్రచార గోడపత్రికలను సోమవారం సత్యకుమార్, కోలా ఆనంద్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆయనతో పాటు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బహిరంగ సభ నిర్వహణ ఇన్‌చార్జి ఎస్.విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సన్నారెడ్డిదయాకర్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్, పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, బద్వేల్‌కుచెందిన సురేష్‌లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.




శ్రీకాళహస్తిలో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న బిజెపి నాయకులు

# భోళాశంకరుని దర్శనం కోసం కడలి తరంగాల్లా కదలి వచ్చిన జనం

**శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. భోళాశంకరుని దర్శనంతో భక్తులు సంబరపడ్డారు. ఆలయంలో భొళాశంకరుని దర్శనానికి భక్తులు తహ తహ లాడారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు పచ్చతోరణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామిఅమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి ప్రత్యేకాలంకారాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో మృత్యుంజయుని దర్శనానికి వేచిఉన్న భక్తులు

# సిఎం జగన్‌ను కలిసిన విశాఖ పోర్టు అధారిటీ నూతన ఛైర్మన్



**విజయవాడ, జూన్5, ప్రభా తవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డిని విశాఖ పట్టణం పోర్టు అథారిటీ నూతన ఛైర్మన్ ఎం.అంగముత్తు (ఐఎఎస్) సోమవారం కలిసారు. సీఎం జగన్ వ్యక్తిగత కార్యాలయం లో అంగముత్తు ఆయనను కలిసారు. ఇటీవలే అంగముత్తు విశాఖ పట్టణం పోర్టు అథారిటీ నూతన ఛైర్మన్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం జగన్ మరా ్యదపూర్వకంగా కలిసారు. తన కార్యాలయానికి విశాఖ పట్టణం పోర్టు అథారిటీ నూతన ఛైర్మన్ అంగముత్తు రాగానే పూలబోకే ఇచ్చి ఆహ్వానించారు. కొద్ది సేపు సీఎం జగన్‌తో మాట్లాడిన తరువాత విశాఖ పట్టణం పోర్టు అథారిటీ నూతన ఛైర్మన్ అంగముత్తు ఆయనకు విశాఖ పోర్టు ప్రతిమను ఉంచారు. పోర్టులో నూతన సాంకేతిక విధానాల కనుగుణంగా జరుగుతున్న పురోగతి, రవాణా పెంపుకు జరుగు తున్న కృషిని వివరించారు. విశాఖ పోర్టును మరింత మెరుగైన రీతిలో అభివృద్ధిచేసేందుకు ప్రభుత్వం నూతనంగా పోర్టును, జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ రోడ్లు నిర్మిస్తుంది.



సోమవారం గుంటూరు జిజిహెచ్‌లో చికిత్సపొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్‌పవర్. చిత్రంలో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

# వట్టిచెరుకూరు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం

## వైద్యాధికారులకు కేంద్రమంత్రి భారతి ప్రవీణ్ పవర్ ఆదేశం

**గుంటూరు, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** వట్టిచెరుకూరు మండలంలో సోమవారం ట్రాక్టర్ బోల్తాపడిన దుర్ఘటనలో గాయపడి గుంటూరు సమగ్ర వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి భారతి ప్రవీణ్ పవర్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి జి.రాజకుమారితో కలిసి పరామర్శించారు. సంఘటన వివరాలను అధికారులు, బాధిత బంధువలు నుంచి తెలుసుకున్నారు.. బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భారతి ప్రవీణ్ పవర్ మాట్లాడారు.. ట్రాక్టర్ బోల్తా సంఘటనలో మృతిచెందినవారికి సంతాపం తెలియజేస్తున్నామన్నారు. గాయపడిన వారికి ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని, అవసరమైతే మరింత మెరుగైన వైద్యం కోసం ఎయిమ్స్‌కు తరలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తాయని తెలిపారు. డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి పాల్గొన్నారు.



# జమ్మూ వేంకటేశ్వర ఆలయంలో పంచగవ్యాధివాసం

## 8న మహా సంప్రోక్షణ

**తిరుమల, జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనభాగ్యం జమ్మూకాశ్మీర్ ప్రాంత ప్రజలకు కల్పించేందుకు వీలుగా సూర్యపుత్రి నదిఒడ్డున నిర్మించిన ఆలయంలో వేదోక్తంగా మహా సంప్రోక్షణ ప్రారంభ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, అక్షిన్మోచనం, నవకలశస్నపనం, పంచగవ్యాధివాసం, సాయంత్రంయాగశాల వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా చేపట్టారు. వైదిక కార్యక్రమాల్లో భాగంగా పంచగవ్యాధివాసం చేపట్టారు. ముడిశిలను శిల్పులు చాకచక్యంగా స్వామి, అమ్మవార్ల విగ్రహాలుగా మలుస్తారు. ఈ క్రమంలో సుత్తి, ఉలి దెబ్బలకు వేదనకు గురయ్యే విగ్రహాలకు ఉపశమనం కల్పించడం కోసం పంచగవ్యాలైన పాలు, పెరుగు, నెయ్యి, గోమయం, గోమూత్రంతో అభిషేకించారు. అనంతరం కర్పూర హారతులిచ్చారు. శాస్త్రోక్తంగా జరుగుతున్న వైదిక కార్యక్రమాల్లో మంగళవారం ఉదయం యాగశాల కార్యక్రమాలు, నవకలశస్నపనం, క్షీరాధివాసం, సాయంత్రంయాగశాల వైదిక కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమాల్లో తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానఅర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కంకణభట్టార్ రామకృష్ణ దీక్షితులు, డిప్యూటీఇఒలు గుణభూషణ్‌రెడ్డి, శివప్రసాద్, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఇరఘువర్మ, ఇఇఎలక్ట్రికల్ చెంగల్రాయలు, ఎఇఒ కృష్ణారావు, ఎఇ సీతారామరాజు, సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, ఆలయ ఇన్‌స్పెక్టర్‌సాయికృష్ణ అర్చకులు పాల్గొన్నారు.



# దేశంలోనే అత్యున్నత సుందర అడవులు శేషాచలం: టిటిడి ఇఒ

## పచ్చదనం నిర్వహణలో మూడుసార్లు పర్యావరణ అవార్డులు

**తిరుమల, జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి:** భూలోకవైకుంఠంగా అలరారుతున్న తిరుమల శేషాచలం అడవులద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా, పర్యావరణాన్ని పెంపొందించేలా ఉన్న అనేకరకాల వృక్షాలు, చెట్లుతో దేశంలోనే అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలక్షేత్రాన్ని కాలుష్యరహిత క్షేత్రంగా తీర్చిదిద్దడానికి అనేక చర్యలు తీసుకున్నామన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం తిరుమలలోని స్పెషల్ టైప్ కాటేజీల వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, నరసారావుపేటకు చెందిన పద్మ, అబుదాబికి చెందిన వంశీకృష్ణతో కలసి మొక్కలు నాటారు. కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ రోజుకు లక్షమంది వరకు భక్తులు వస్తున్నారని, వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు అడవులను మన దేశంలోనే అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. టిటిడి అటవీవిభాగం ఆధ్వర్యంలో 2వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. ఇందులో పైకాస్ డల్హౌసి అనే రావి, మర్రి జాతికి చెందిన వృక్షాలు ఉన్నట్లు తెలిపారు. ఈ జాతి వృక్షాలు తిరుమలలో నాలుగు మాత్రమే ఉన్నాయని చెప్పారు. తిరుమలలో పచ్చదనం పెంపొందించినందుకుగాను టిటిడికి ఇప్పటికే మూడుసార్లు పర్యావరణ అవార్డులు అందుకున్నట్లు తెలిపారు. శేషాచల అడవుల్లో సహజసిద్ధంగా ఎర్రచందనం మొక్కలు ఏ విధంగా పెరుగుతాయో, పశ్చిమ కనుమల్లో పైకాస్ డల్హౌస్ మొక్కలు అదేవిధంగా పెరుగుతాయన్నారు. సప్తగిరులలో జీవవైవిధ్యం, పచ్చదనం పెంపొందించడంలో భాగంగా 3 వేల హెక్టార్లలో శ్రీగంధం, మర్రి, రావి, మాను సంపంగి, పొగడ, కదంబం మొదలైన జాతుల వృక్షాలను నాటుతున్నట్లు తెలిపారు. ఈ మొక్కలను సంరక్షించడంతో పాటు అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు, భూమిలో నీటిశాతం పెంచేందుకు చర్యలుచేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఎఫ్ఒ శ్రీనివాసులు, ఇఇ 1 జగన్మోహన్‌రెడ్డి, ఇఇ ఎఫ్ఎంఎస్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఇఒ ఆర్ 2 భాస్కర్, ఎఫ్ఆర్ఒలు వెంకటసుబ్బయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో గ్రీన్ ర్యాలీ

## ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పార్ధసారధి

**గుంటూరు, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం గుంటూరు జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, జిల్లా అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీన్ ర్యాలీని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బిజీ పార్ధసారధి, గుంటూరుతూర్పు' ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, జిల్లా అటవీ శాఖ అధికారి కేఎం. బాషా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఎం. నారాయణతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడారు. భూమిమీద ప్రజల మనుగడకు పర్యావరణ పరిరక్షణ తప్పనిసరి అన్నారు. మొక్కలను విరివిగా నాటాలని, ప్లాస్టిక్ వస్తువుల వినియోగాని ్ర్రజలు గణనీయంగా తగ్గించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అవలంభించాల్సిన విధానాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించి అమలు చేయించటం ద్వారా భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించవచ్చన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి కేఎం బాషా మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ హిత జీవనవిధానంలపై ప్రజలకు గతనెలరోజులుగా వివిధ కార్యక్రమాల ద్వారా విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు. ఇంధన పొదుపు, నీటిని పొదుపుచేయటం, ఒకసారి వినియోగించిన ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించటం, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించటం, సుస్థిరమైన ఆహార పద్ధతులను అలవర్చు కోవటం, వ్యర్థాలను తగ్గించటం, ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చుకోవటం వలన పర్యావరణ సమతుల్యంగా ఉండి ప్రజలు ఆరోగ్యకరంగా జీవించవచ్చన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆరంభమైన ర్యాలీ హిందూ కళాశాల సెంటర్, ఏసీ కళాశాల వరకు సాగిన గ్రీన్ ర్యాలీలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అటవీశాఖ, ప్రజారోగ్యశాఖ, పరిశ్రమలశాఖ, మునిసిపల్‌శాఖ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం గుంటూరు సిటీలో గ్రీన్ ర్యాలీని ప్రారంభించినగుంటూరుజిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బిజీ పార్ధసారధి

వార్త


అవినీతి అనేది ఊబి వంటిది
అంటుకుంటే వదలదు.

- ఛార్లెస్ కాలెబ్ కాల్టన్

# ఈ పాపం ఎవరిది?

దేశ రైల్వేల చరిత్రలో మూడో అతిపెద్ద ప్రమాదం జరిగింది. వందలాది మంది క్షతగాత్రులయ్యారు. 280 మంది వరకూ చనిపోయిన ఈ సంఘటనకు ప్రధాన బాధ్యులు ఎవరన్నది ఇప్పటికీ నిర్ధారించలేకపోతున్నారు. సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక లోపాలని కొందరు, ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో వచ్చిన మార్పులని మరికొందరు, లూప్‌లైన్ లోకి ప్రవేశించడంవల్లనే ఈ ఘోర ప్రమాదం జరిగిందని ఇంకొందరు ఇలా రకరకాలుగా చెపుతూ పోతున్న ఈ ప్రమాదంలో ఇప్పటికీ క్షతగాత్రులు ఆసుపత్రుల్లో కదల్లేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వారి కుటుంబీకుల కోసం ఆర్తిగా ఎదురుచూస్తున్నారు. నైతిక బాధ్యత ఎవరు వహించినా హరించిన ప్రాణాలు తిరిగి తీసుకు రాలేరు. అసలు లూప్‌లైన్‌లోకి శరవేగంతో వెళుతున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఎలా వెళ్లింది? ఈ ఎక్స్‌ప్రెస్ రైలుకోసం మార్గం సుగమమంచేసి ఉంచిన ట్రాక్‌పైకి రాకుండా నేరుగా లూప్‌లైన్‌లోకి వెళ్లి ఢీకొనడం వల్లనే ఈ ఘోరప్రమాదం జరిగింది. ప్రమాద వేగానికి ఎగిరి పడిన బోగీలు మరో ట్రాక్‌పైకి పడటంతో అటువైపుగా వస్తున్న యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌సైతం ఈ బోగీలను ఢీకొనడంతో మరికొన్ని బోగీలు దెబ్బతిన్నాయి. మొత్తంగా 21 బోగీలు ఈప్రమాదంలో తీవ్ర నష్టానికి గురయ్యాయి. కవచ్ వ్యవస్థ ఉన్నా ఈ ప్రమాదం నిలిపే స్థాయి ఉండేది కాదని నిపుణులుసైతం చెపుతున్నారు. ఈ ప్రమాదానికి మూల కారణంగా చెపుతున్న ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో మార్పులుచేయడం వల్లనే ఈ దుర్ఘటన సంభవించిందని సాక్షాత్తూ కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. వాస్తవానికి మూడునెలల క్రితమే ఈ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ వైఫల్యాలను సంబంధిత అధికారులు గుర్తించారు. గతంలో కూడా సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు ఈ వ్యవస్థకారణంగానే తృటిలో ప్రమాదం తప్పింది. అప్ మెయిన్‌లైన్‌లో వెళ్లేందుకు రైలుకు అనుమతి లభించింది. కొద్దిదూరం వెళ్లాక డౌన్‌మెయిన్‌లైన్‌లో వెళ్లేలా ఇంటర్‌లాకింగ్ ఉన్నట్లు గుర్తించారు. గుర్తించిన లోకోపైలట్ అప్రమత్తం అయ్యారు. రైలును వెంటనే నిలిపివేసారు. ఈ వ్యవస్థ చూపించిన సంకేతాల ఆధారంగా వెళితే ఘోరప్రమాదం జరిగేదే. సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలున్నాయని ఈ వ్యవస్థ స్పష్టంగా తెలియజేస్తోంది. తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని నైరుతి రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ ఉన్నతాధికారులకు సవివరమైన లేఖరాసినా వాటిని సవరించే చర్యలు ఇప్పటికీ చేపట్టలేదు. అందువల్లనే ఈ వ్యవస్థ సాంకేతిక లోపాలతో మూడురైళ్లు ఢీకొని అపార ప్రాణనష్టం జరిగింది. పైగా ఈ ప్రమాదంలో ఎక్కువమంది విగతజీవులుగా మారింది వలసజీవులే. కోల్‌కత్తానుంచి బెంగళూరు, మద్రాసులకు దినసరికూలీలు, ఇతరత్రా తమకు అనువైన రంగాల్లో పనిచేసేందుకు ఎక్కువ జనరల్‌బోగీల్లోనే ప్రయాణిస్తారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎక్కువమంది వీరే గాయపడ్డారు. అత్యధిక సంఖ్యలో మృతులు కూడా ఉన్నారు. వీరిలో ఎక్కువమంది బీహార్, పశ్చిమబెంగాల్, ఒడిశాలనుంచి చెన్నైకి వెళ్లేవారు కొందరైతే ఈప్రాంతాల నుంచి స్వస్థలం బెంగాల్‌కు వచ్చేవారు మరికొందరున్నారు. వీరి కుటుంబాల్లో ఇపుడు ఉపాధి కరువయింది. కుటుంబ పెద్దకు వైకల్యం వచ్చిపడటంతో ఆ కుటుంబాలకు ఇపుడు దిక్కుతోచడంలేదు. ఇక మానవ తప్పిదమా? సాంకేతిక లోపమా? కుట్రకోణం దాగి ఉందా? ఉద్దేశ్యపూర్వకంగా ఎందుకు చేయాల్సి వచ్చింది. అపార ప్రాణనష్టం జరగాలని ముందే కుట్రకు పథకం వేసారా? అన్న అంశాలపై ఇపుడు దర్యాప్తు చేయాల్సి ఉంది. ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో మార్పులు అప్పటికప్పుడు ఎందుకు చేయాల్సి వచ్చిందన్నదే ఇపుడు అందరిలోను వస్తున్న అనుమానాలు? ఈప్రశ్నలన్నింటికీ రైల్వే బోర్డు లేదా రైల్వే మంత్రి వద్ద స్పష్టమైన సమాధానాలు లేవు. దర్యాప్తుసంస్థ ఇచ్చే నివేదికతోనే ఈప్రమాదంపై ఒక స్పష్టతకు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా ప్రమాదం జరిగిన మార్గంలో యాంటి కొలిజన్ వ్యవస్థ కవచ్‌ను అందుబాటులోకి తీసుకురాలేదు. అటు సిబిఐ దర్యాప్తుతోపాటు ఒడిశా పోలీసులుసైతం ఈ బహనాగస్టేషన్ ప్రమాదంపై కేసులునమోదుచేసారు. నిర్లక్ష్యంతోప్రాణాలకు హాని కలిగించారని, అనేకమంది మరణాలు, వందలాది మంది తీవ్రగాయాల పాలయ్యేందుకు కారకులయ్యారని కేసులు నమోదుచేసారు. అయితే ఈకేసులు ఎవరిపై నమోదయినట్లు? కోరమాండల్ రైలును నడిపిన లోకోపైలట్ ఆసుపత్రిలోనే చనిపోయాడు. అసిస్టెంట్ పైలట్ ఐసియులో ఇప్పటికీ ఆందోళనకర పరిస్థితులలో కొనసాగుతున్నాడు. ఇక సిగ్నల్ వ్యవస్థల ఇన్‌ఛార్జిపైనా, లేక ఆ స్టేషన్ మేనేజర్‌పైనా ఎవరిపై ఈ కేసులు నమోదు చేసారన్నది స్పష్టత లేదు. కొత్త టెక్నాలజీపై పూర్తి అవగాహనకు రాలేకపోవడం, ట్రాక్స్ నిర్వహణ, అపరిమిత వేగంతో వచ్చే రైళ్లకు అనుగుణంగా ట్రాక్‌ల ఆధునీకరణ వంటివి లేకపోవడం కూడా ఈ ప్రమాదాలకు కారణాలవుతున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా 275 మంది విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. వందలాది మంది ఇప్పటికీ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో క్షతగాత్రులుగా పడి ఉన్నారు. ఆసుపత్రుల్లో గుట్టలు గుట్టలుగా మృతదేహాలు గుర్తుపట్టేందుకు వీలులేని స్థితిలో పడి ఉన్నాయి. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రైల్వే అధికారులు తీసుకునే జాగ్రత్తలే ఇపుడు భవిష్యత్తు భద్రతకు దిక్సూచిగా నిలుస్తాయి. నిష్పాక్షిక దర్యాప్తుతో మూలకారణాలను వెలికితీసి వాటిని నివారించే దిశగా రైల్వేలు దృష్టిసారించకపోతే భవిష్యత్తులో మరిన్ని విపరీతాలు సంభవించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాలను పక్కనపెట్టి ముందున్న తక్షణ కర్తవ్యాన్ని ఏకైక లక్ష్యంగా పాలకులు చేపట్టకపోతే రైల్వేల్లో ప్రయాణం అంటేనే భయపడిపోయే రోజులు మనం చూడాల్సి వస్తుందని భావించవచ్చు.

గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

వేడిగా ఉన్నప్పుడే ఇనుమును వంచాలి. విశ్రాంతిగా దానికి మెరుగులు దిద్దుకోవచ్చు.



జాన్ డ్రైడెన్

## ప్రజావాక్కు



### పరిస్థితి తారుమారైతే?

గోదావరి డెల్టాకు ఆర్భాటంగా ముందస్తుగా నీటిని విడుదల చేశారు. రైతులపరిస్థితి చూస్తేపూర్తిగాఅప్పుల్లో కూరుకుపోయి, కుటుంబాలు గడవక ఇబ్బంది పడుతున్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, రుణసౌకర్యం, భూసార పరీక్షలు గాలికి వదిలేశారు. గత సంవత్సరం ఏరువాక ప్రారంభమైన రోజు నుంచి సీజన్ ముగిసే వరకు అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటల బీమా ప్రచారానికి తప్పితే రైతు లకు రూపాయి వచ్చింది లేదు. సాగునీటి సరఫరా వ్యవస్థ అధ్వాన్నస్థితిలో ఉంది. మరమ్మత్తులకు నోచుకోక నీటి వృధా అరికట్టే పరిస్థితి లేదు. ఎగువన జల విద్యుత్ ఉత్పత్తికి ఉన్న నీటిని వినియోగించేస్తున్నారు. గోదావరిలో నీటి నిల్వలు అడుగంటితే రైతులకు సాగునీరు అందే అవకాశం లేదు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

### ఉద్దానం కిడ్నీ సమస్య

గత పాతికేళ్లగా శ్రీకాకుళంజిల్లా ఉద్దానం కిడ్నీ వ్యాధులతో మరణాలతో సతమతమవుతోంది. ఈ ప్రాంతవాసులు నిత్యం పేదరికంతో పొట్టకూటికోసం దేశవిదేశాలకు వలసపోతున్నారు. కిడ్నీ వ్యాధుల బారినపడి వేలసంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అక్కడ ఏగ్రామాన్ని పలకరించినా ఏడు సంవత్సరాల వయసు నుండి 60 సంవత్సరాల పైబడిన వారి వరకు స్త్రీ, పురుష బేధంలేకుండా నిత్యం కిడ్నీ వ్యాధిగ్రస్తులతో అట్టుడుకిపోతోంది. అటు ఇచ్చాపురం నుండి ఇటు టెక్కలి మండలం వరకు ఉద్దానం గ్రామాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. గత 25 సంవత్సరాలలో దాదాపుగా 35వేల మరణాలు సంభవించాయని సర్వేలు చెబుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యాధిగ్రస్తులను గుర్తించి పరీక్షలు చేయించి ముందుగానే ఈ వ్యాధిబారిన పడకుండా చర్యలు చేపట్టాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఘోరమైన ప్రమాదం

ఒరిస్సా రాష్ట్రంలో జరిగిన రైల్వే ఘటన ఘోరమైనది. ముందెన్నడూ జరగని రీతిలో మూడు రైళ్ల ఒకే ప్రదేశంలో ప్రమాదానికి గురై వందకుపైగా మరణాలు సంభవించడం విచారకరం. ఈ దారుణానికి కారణాలని స్వతంత్ర అధికారులతో విచారణ చేపట్టాలి. ఉద్యోగులబాధ్యతారాహిత్యం అనితేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధ్యత పూర్తిగా రైల్వేశాఖదే. మరణించిన వ్యక్తుల కుటుంబానికి రైల్వేశాఖ తూతూ మంత్రంగా ఎక్స్‌గ్రేషియా ప్రకటించకుండా ఎక్కువ మొత్తంలో ప్రకటించాలి. వారి కుటుంబంలో ఒకరికి వారి శాఖలో ఉపాధి కలిగించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### విద్యుత్ ఛార్జీలు పెంచవద్దు

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఐదు సంవత్సరాలలో 24/7సరఫరాతోపాటు ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగేళ్లలో ఎనిమిదిసార్లు కరెంట్ ఛార్జీలు పెంచి కార్మికులు, సామాన్య ప్రజలనడ్డి విరగ్గొడుతున్నారు. చిన్నపరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కరెంటు సరఫరా లేని మూలంగా పనులు లేక రోడ్డున పడుతున్నారు. బోర్లుపనిచేయక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయి కర్షకులపరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఛార్జీలు పెంచబోమని, ఇరవైనాలుగు గంటలు నాణ్యమైనవిద్యుత్ సరఫరా చేస్తామని, అల్పాదాయ వర్గాలకు రెండువందల యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఏరుదాటక బోడిమల్లయ్యగా మారడంతోపాటు వేల కోట్ల భారం ప్రజలపై వేయడం దారుణం. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### ఉద్యమ ఆకాంక్ష నెరవేరలేదు

నీళ్లు, నిధులు, నియామకాలు ఈ నినాదాలే ప్రత్యేక తెలంగాణ ఉద్యమట్యాగ్‌లైన్. ఇవే ఉద్యమానికి ప్రాణం పోశాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి ఎందరో విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకుని, ఎందరో విద్యార్థులు, యువత విరోచితమైన పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో ఉద్యమ ఆకాంక్షమాత్రం నెరవేరలేదు. ఉద్యమకారుల పట్లముఖ్యమంత్రికి కనికరం లేకుండాపోయింది. ఇప్పటికైనా ఆకాంక్షలను గుణంగా పాలన చేస్తూ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-ముడితనపల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

### సినిమా హీరోల ప్రజాసేవ

ఒకప్పటి రోజుల్లో జనాలు సినిమా హీరోల పట్ల వీరాభిమానం చూపేవారు. వాళ్లని దేవుళ్లలా భావించేవారు. ముఖ్యంగా మాస్ హీరోల పట్ల పౌరాణిక పాత్రలు చేసేవారి పట్ల మరీ ఎక్కువగా అభిమానం చూపుతుంటే వారు రాజకీయాల్లోకి వచ్చిన హీరోకి అడుగడుగునా నీరాజనాలు అర్పిస్తూ బ్రహ్మరథం పట్టేవారు. దానికి తగ్గట్టుగానే ఎన్నికల సమయంలో తమ సినిమాలను విడుదల చేయిస్తూ ప్రజల అభిమానాన్ని క్యాష్ చేసుకునేవారు. అయితే అభిమానుల ఆలోచనాసరళిలో ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. వారు రాజకీయాలను సినిమాలను వేర్వేరుగా చూస్తున్నారు. అందువల్లనే నేటితరం హీరోలు రాజకీయాల్లో రాణించలేకపోతున్నారు. తమకున్న గోల్‌ని సాధించలేకపోతున్నారు.

-రాశి, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చదువుల్లో నాణ్యత ప్రభుత్వాల బాధ్యత!

*ఏ విషయాన్ని అవగాహన చేసుకో వాలన్నా భాషపై పట్టురావాలి. భాషాపరమైన వెనుకబాటు ఉంటే ఇతర సబ్జెక్టుల్లో రాణించలేరు. ఈ సమస్య పరిష్కరించబడాలన్నా పాఠశాల విద్య బాగుపడాలన్నా క్షేత్రస్థాయిలో ఇన్నాళ్ల నిర్లక్ష్యం వీడి ప్రభుత్వాలు టైం బాండ్ ప్రోగ్రాంతో బడులను సకల సౌకర్యాలతో ఎలాంటి ఖాళీలు, సమస్యలు లేనివిధంగా సర్వహంగులతో తయారు చేయాల్సి ఉంది. ప్రభుత్వబడంటే? సమాజ ఆస్తి. అది విలువలు, సమానత్వం, నైతికత పరిపూర్ణమైన వ్యక్తిత్వంగల పౌరులను తయారు చేసే కేంద్ర బిందువు. జీవితాన్ని నిలబెట్టే నాణ్యమైన విద్య పొందడం బాలబాలికల ప్రాథమిక హక్కు. విద్యావ్యాపారాన్ని ఆపి కామన్ స్కూల్ విధానంలో అందరికీ ఉచిత నాణ్యమైన విద్యను అందించాలి.*



మెకిరి దామోదర్

ఏ దేశాన్నైనా నాశనం చేయాలంటే ఆయుధాలు, బయోవెపన్లు ప్రయోగించనవసరం లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యనుదూరం చేసి, వారిచ్చే అసమర్థ నాయకులను అధికార పీఠంపై కూర్చోబెట్టాలా చేస్తే చాలు దానికదే సర్వనాశనమైపోతుంది అంటున్నారు నిపుణులు. దీన్ని బట్టి విద్యావ్యవస్థ ప్రాధాన్యత ఎంతో ఉందని తెలుస్తోంది. జ్ఞానానికి జన్మనిస్తుంది. జాతిభవితను నిర్మిస్తుంది. సరైన నిర్ణయాలకు, సామాజిక విలువలకు ప్రాణం పోస్తుంది. అజ్ఞానాన్ని నిర్మూలించే అత్యంత ప్రాముఖ్యత గల బడులు అనతికాలంలోనే పునఃప్రారంభం కాబోతున్నవేళ బడుల సర్వహంగులతో సిద్ధంగా ఉన్నాయా? సకల సమస్యలతో కూనరిల్లుతున్నాయా, ఉచిత, నాణ్యమైన చదువులు అందుకోబోతున్న తరుణంలో ప్రభుత్వ విధానాలు, బాధ్యతలను పరిశీలిద్దాం. ఉపాధ్యాయులు చదువులు చెప్పగలరు కానీ పాలకుల స్వభావాన్ని, విధానాలను మార్చలేరు. ప్రపంచంలోనే అతిపెద్ద పాఠశాల విద్యావ్యవస్థ మన దేశంలోనే ఉంది. దేశవ్యాప్తంగా సుమారు 15 లక్షల పాఠశాలలున్నాయి. వీటిలో 25 కోట్ల మందికి పైగా విద్యార్థులకు 85 లక్షల మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. మైనం ముద్ద లాంటి చిన్నారులను భావిభారత నిర్మాతలుగా మలచడంలో సర్వహంగులున్న పాఠశాలలు, గురువుల పాత్ర కీలకం. ఆహ్లాదకరమైన తరగతి గదిలో వృత్తి నిబద్ధత గల ఉపాధ్యాయుల బోధనలను అందిపుచ్చుకున్న జ్ఞానమే విద్యార్థుల భవిష్యత్తుకు చుక్కానిగా నిలుస్తుంది. వీరి ప్రతిభాపాటవాలే రేపటి దేశ అభివృద్ధికి దోహద పడుతుంది. కానీ పాలకులకు విద్యావ్యవస్థ మీద ఉన్న ఉదాసీన విధానాలకు తోడుగా, కొవిడ్ మహమ్మారి మరణ విజృంభణతో పాఠశాలలు దీర్ఘకాలం మూతబడినాయి. ఆ తర్వాత ఆన్‌లైన్ చదువుల పుణ్యాన చదువుల్లో అభ్యసన సామర్థ్యాలు, విద్యాప్రమాణాలు పాతాళానికి దిగజారిపోతున్నాయి. బడిగడప తొక్కకుండానే నేరుగా ఆ కాలంలోని విద్యార్థులు వయసు ఆధారం చేసుకొని మూడోతరగతిలోకి చేర్చుకోవలసి వచ్చింది. అలా ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో భాష, గణిత తదితర విషయాల్లో విద్యార్థుల్లో కనీస అభ్యాసన స్థాయిలైన పఠనం, లేఖనం, నైపుణ్యాలు ఘోరంగా తగ్గిపోయిన చేదు వాస్తవాలను అనేక నివేదికలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ సంక్షోభం ప్రైవేట్, ప్రభుత్వం అనే తేడా లేకుండా అందరిని కుదిపేసి దెబ్బతీసినది. ఆ తర్వాత ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కోసం వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ట్యూషన్లు పెట్టించడం వల్ల అభ్యసన మెరుగైనట్లు తెలుస్తుంది. కానీ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల్లో అత్యధికులు రెక్కాడితే కానీ డొక్కాడని పేద, బడుగు, మధ్యతరగతికి చెందిన పిల్లలు చదువుతున్నారు. వారి తల్లిదండ్రులు వారి బతుకు తెరువు, జీవనోపాధిపై పెట్టినంత శ్రద్ధ వారి పిల్లల చదువులపై పెట్టలేదు. ట్యూషన్లు లాంటివి సమకూర్చలేకపోయారు. వారి ఆర్థికపరిస్థితులు వారికి సహకరించవు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రాథమిక విద్యలో నాణ్యతలేమి వీరికి శాపంగా మారింది. వీరు విజ్ఞాన పోటీ ప్రపంచంలో తట్టుకోలేకపోతున్నారు. దీనిమూలంగా వీరి తల్లిదండ్రులతోపాటు ఈతరం పిల్లలను కూడా విజ్ఞాన, ఆర్థిక, సామాజిక అసమానతలు వెంటాడబోతున్నాయి. ఇది ముమ్మాటికి దేశాభివృద్ధికి రేపటి తరానికి గొడ్డలిపెట్టుగా మారనుంది. ఈ ఉపద్రవాన్ని గుర్తించిన పాలకులు పలు నివేదికల, సూచనల మేరకు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మూలమైన ప్రాథమిక తరగతుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గత విద్యాసంవత్సరం నుండి ఫౌండేషన్ లిటరసీన్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) పేరిట అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమాన్నిఅమలు చేస్తుంది. తెలంగాణలో తొలిమెట్టు పేరుతో 2022 ఆగస్టు 15న




దీనికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే ముందే అభ్యసన సామర్థ్యాలు ఎలా ఉన్నాయో? దేశవ్యాప్తంగా మౌఖిక, రాతపూర్వకంగా మొత్తం 20 మాతృభాషలు, గణితంలో మూడో తరగతి విద్యార్థుల ప్రగతిని జాతీయవిద్యాపరిశోధన శిక్షణమండలి (ఎన్సీఈఆర్టీ) పరిశీలించారు. దేశంలోని 10వేల ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో 3వ తరగతి చదువుతున్న 86వేల విద్యార్థుల అధ్యయన పరిశీలన నివేదిక ఇది. ప్రపంచ స్థాయి ప్రమాణాల ప్రకారం నిమిషంలో 8 పదాలలోపు మాత్రమే చదవగలిగిన వారిలో కనీస ప్రాథమిక పరిజ్ఞానం లేదని అర్థం. 9-26 మధ్యపదాలను తప్పుల్లేకుండా చదివితే, ప్రపంచకనీస ప్రమాణాలను పాక్షికంగా అందుకున్నట్లు. 27-50 పదాలు చదవగలిగితే ప్రపంచ కనీస సామర్థ్యాలు కలిగి ఉన్నారని లెక్క. రెండు తెలుగు రాష్ట్రాల్లో పాఠశాల విద్యార్థులపై ఎన్సీఈఆర్టీ పరిశీలనా నివేదికల మేరకు సగటున 52 శాతం మంది విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలు లేవని స్పష్టమైనది. అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా వరకు మెరుగ్గా ఉన్నారు. మూడో తరగతిలో మాతృభాషను చదవలేకపోతున్నారు. 19శాతం మంది ఒక్క తెలుగు పదం కూడా చదవలేకపోవడం ఆందోళన కలిగిస్తుంది. మన రాష్ట్రప్రభుత్వం పాఠశాల విద్యలో ఒక్కొక్క విద్యార్థిపై చేసే సగటు ఖర్చు అరవై వేలు దాటుతుంది అని చెప్తుంది. విద్యాప్రమాణాలు మాత్రం వెనుకబాటులో నాసిరకంగా ఉంటుందనే ప్రభుత్వాల వాదనలు ఇలా ఉంటే? వాస్తవ పరిస్థితులను పరిశీలిద్దాం. పాఠశాల విద్యాబడ్జెట్ పెరుగుతున్నా అందులో సుమారు 90 శాతం నిధులు జీతభత్యాలకు పోను, మిగిలిన 10 శాతం ఇతర సదుపాయాలకు వెచ్చిస్తున్నట్లు తెలుస్తుంది. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం ఉద్దేశించిన 'మన ఊరు, మనబడి' 'మనబస్తీ, మనబడి' పనుల్లో కూడా వేగం పుంజుకోవడం లేదు. ఇప్పటికీ 85శాతం బడుల్లోకంప్యూటర్లు లేవు. ఉపాధ్యాయుల కొరత ఉన్నా నియామకాలు చేపట్టడం లేదు. 6వేలకుపైగా బడుల్లో ఒక్క ఉపాధ్యాయుడే ఐదు తరగతులు బోధించాల్సి వస్తుంది. బడి పారిశుద్ధ్యం నిర్వహణ కోసం స్కావెంజర్లు లేరు. వాచ్మన్లు లేరు. పాఠ్యపుస్తకాలు, దుస్తులు సకాలంలో అందడం లేదు. గత అనుభవాలు, వివిధ రకాల ఖాళీలతో పాఠశాలల పర్యవేక్షణ పడకేసింది. 602 మండలాల్లో కేవలం 17 చోట్ల మాత్రమే రెగ్యులర్ ఎంఈఓలు ఉన్నారు. పిజిహెచ్ఎమ్‌లకు ఒక్కొక్కరికి నాలుగు, ఐదు మండలాలచొప్పున అదనపు బాధ్యతలు ఇవ్వడంతో అటు ఉన్నతపాఠశాల, ఇటు ప్రాథమిక పాఠశాలలో పర్యవేక్షణ కుంటుపడుతుంది. ప్రాంతీయ విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు, జిల్లా ఉప విద్యాధికారుల పోస్టులు ఇలా విద్యావ్యవస్థ మొత్తం ఖాళీలతో కూనరిల్లుతూ, పర్యవేక్షణలోపాలతో ప్రమాణాలు పడిపోతున్నట్లు అసర్ సర్వే 2022 చెప్తుంది. అంతేకాదు గతంకంటే గణనీయంగా పడిపోయినట్లు తెలిపింది. ఇలా ప్రభుత్వం లోపాలను కప్పిపుచ్చుకుంటూ సమస్యల పరిష్కారం చేయకుండా ఉపాధ్యాయులను సమాజంలో తక్కువ చేయడం భావ్యమా! ప్రభుత్వ బడిని ప్రయోగశాలగా మార్చినారు. ఇవిప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు పిల్లలు వెళ్లడానికి తోడ్పాటు కావా! అది మీకు తెలియదా! కరోనా మహమ్మారి మరణ మృదంగం వెరిసి విద్యార్థుల్లో మాతృభాష, గణితం మిగతా విషయాలలో కనీస సామర్థ్యాల వెనుకబాటుతనంతో విద్యార్థులు కాలం వెల్లదీస్తున్నారు. మరోవైపు భాషా పరిజ్ఞానంలో బలమైన పునాదుల కోసం ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక గ్రంథాలయాల ఏర్పాటు కోసం అమెరికాకు చెందిన జాన్‌ఉడ్ సంస్థ మనదేశంలో 17రాష్ట్రాల్లో పనిచేస్తుండగా వాటిలో తెలంగాణ ఒకటి. ఇక్కడ ఎనిమిది వందల పాఠశాలలో ఈ తరహా గ్రంథాలయాలు ఇప్పటికే ఉండగా, ప్రభుత్వంతో కలిసి మరో 2,400 పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయబోతుంది. వీటి ద్వారా సుమారు 1.8 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు మాతృభాష లేదా ప్రాంతీయ భాషల్లో చదవడం, రాయడం భాషా ప్రయోజనాలు చేకూర్చడం, జ్ఞాపకశక్తిని పెంచడం వంటి అంశాలపై రీడ్ టు రూమ్ దృష్టి పెడుతుంది. ఆకర్షణీయ పుస్తకాలు ఆకట్టుకునే కథలు ఉండేలా చూస్తున్నారు. ప్రాథమిక స్థాయిలో ఈ ప్రత్యేక గ్రంథాలయాల ద్వారా 2025 నాటికి 5వ తరగతిలోపు విద్యార్థులందరిలో భాషా నైపుణ్యాలను నేర్పడం లక్ష్యంగా రీడ్ టురూమ్ గ్రంథాలయాలు పనిచేయబోతున్నాయని తెలియచేస్తున్నారు. ఏ విషయాన్ని అవగాహన చేసుకోవాలన్నా భాషపై పట్టురావాలి. భాషాపరమైన వెనుకబాటు ఉంటే ఇతర సబ్జెక్టుల్లో రాణించలేరు. ఈ సమస్య పరిష్కరించబడాలన్నా పాఠశాల విద్య బాగుపడాలన్నా క్షేత్రస్థాయిలో ఇన్నాళ్ల నిర్లక్ష్యం వీడి ప్రభుత్వాలు టైం బాండ్ ప్రోగ్రాంతో బడులను సకల సౌకర్యాలతో ఎలాంటి ఖాళీలు, సమస్యలు లేనివిధంగా సర్వహంగులతో తయారు చేయాల్సి ఉంది. ప్రభుత్వబడంటే? సమాజ ఆస్తి. అది విలువలు, సమానత్వం, నైతికత పరిపూర్ణమైన వ్యక్తిత్వం గల పౌరులను తయారు చేసే కేంద్ర బిందువు. జీవితాన్ని నిలబెట్టే నాణ్యమైన విద్య పొందడం బాలబాలికల ప్రాథమిక హక్కు. విద్యావ్యాపారాన్ని ఆపి కామన్ స్కూల్ విధానంలో అందరికీ ఉచిత నాణ్యమైన విద్యను అందించాలి. ●

# రష్యాతో శాంతి సమావేశం జరిగేనా?

కనుమ ఎల్లారెడ్డి

యుద్ధంతో అలసిపోయి రెండు దేశాలు ఇప్పుడు శాంతి సమావేశం కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ విషయంలో రష్యా కంటె ఉక్రెయిన్ ముందు వరుసలో ఉంది. మొన్నటికీ మొన్న రష్యా భీకర దాడులతో దద్దరిల్లిన ఉక్రెయిన్ చిగురుటాకులా వణికిపోయింది. ఉక్రెయిన్ మునుపెన్నడూ లేని భారీ నష్టాన్ని మూటగట్టుకుంది. ఉక్రెయిన్ ఓ మరుభూమిని తలపిస్తోంది. పాపం జెలెన్‌స్కీకి ఏమి తోచడం లేదు. అమెరికా అందించిన సహాయంతో రష్యాపై దాడిచేసినా భారీ నష్టం ఉక్రెయిన్‌కే సంభవించింది. ఇప్పుడు ఎటూ తేల్చుకోలేని స్థితిలో జెలెన్‌స్కీ ఉన్నాడు. యుద్ధంలో రష్యా కంటే ఉక్రెయిన్ ఎక్కువగా నష్టపోయింది. యుద్ధం జులై నెల నాటికి ముగిసిపోవాలని జెలెన్‌స్కీ భావిస్తున్నాడు. 'నాటో'లో సభ్యత్వంపై, యూరోపియన్ యూనియన్‌లో ఉక్రెయిన్ చేరికపై ఓ స్పష్టమైన ప్రకటన వస్తుందని జెలెన్‌స్కీ భావిస్తున్నాడు. అయితే ఇది అంత సులభమైనది కాదని విశ్లేషకుల అభిప్రాయం. దీన్నిబట్టి చూస్తే జెలెన్‌స్కీ వెనక్కి తగ్గినట్లుగా తెలుస్తోంది. జులై మాసంలో మల్దవాలో జరిగే నాటో సమావేశంలో మాకు ఓ ఉపయుక్తమైన నిర్ణయం వస్తుందని వెల్లడించాడు. ఎటుతిరిగి రష్యాతో యుద్ధం ముగించడానికే మొగ్గు చూపుతున్నాడు. ఈ దిశలో రష్యాతో శాంతిసమావేశం కోసం తాను సిద్ధమని ప్రకటించాడు. ఉక్రెయిన్ నాటోలో చేరకుండా ఎప్పటిలా రష్యాతోనే ఉండాలి. లేదా స్వతంత్రంగా ఉంటూ రష్యాకు అనుకూలంగా ఉండాలి. అప్పుడే శాంతి సమావేశం అని రష్యా భావిస్తుంది. కానీ ఈ శాంతి సమావేశంలో ఇరునేతలు తమతమ వైఖరి ప్రకటిస్తారా అనేది ప్రశ్న. మేము



ముందు నుంచి చెప్పేది ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం ఉండకూడదనే విషయాన్ని రష్యా గట్టిగా ప్రస్తావించవచ్చు. మరి ఏమి ఆశించి జెలెన్‌స్కీ శాంతి సమావేశం అంటున్నాడు అర్థం కాని విషయం. ఒకవేళ రష్యా శాంతి సమావేశం ప్రతిపాదన తీసుకువస్తే ఉక్రెయిన్ నాటోలో చేరడానికి ఏమాత్రం ఇష్టపడదు. శాంతికోసం పలు దేశాలు ప్రయత్నం చేశాయి. వచ్చిన ప్రతి అవకాశాన్ని జెలెన్‌స్కీ జారవిడుచుకున్నాడు. ఇప్పుడు రష్యాతో శాంతి సమావేశం అని ఎలా అనగలుగుతున్నాడు. పైగా నాటో సమావేశంలో నలభై దేశాల యూరోపియన్ ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సమావేశంలోనే యుద్ధం ముగింపుపై మంచి నిర్ణయం వెలువడుతుందని ఉక్రెయిన్ ఆశాభావం. శాంతి సమావేశంపై ఉక్రెయిన్ గంపెడంత ఆశపెట్టుకుంది. అయితే ఇది ఉక్రెయిన్ అనుకున్నట్లుగా ఉండదు. ఉక్రెయిన్ నాటోలో చేరడం రష్యాకు సుతరాము ఇష్టం లేదు. అది ఉక్రెయిన్ ముందుగా గ్రహించి రష్యాతో సానుకూల దృక్పథంతో వ్యవహరించి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదు. ఇప్పుడు జెలెన్‌స్కీ యుద్ధ నష్టాన్ని, భయానక వాతావరణాన్ని చవిచూశాడు. ముఖ్యంగా పౌరులు వ్యతిరేక భావంతో ఉన్నారు. అక్కడి ప్రజల ఉద్దేశం జెలెన్‌స్కీ పశ్చిమ దేశాల ఉచ్చులో పడి ఉక్రెయిన్‌ను ఇంతవరకు తీసుకువచ్చాడని అభిప్రాయపడుతున్నారు. ఉక్రెయిన్ ప్రజలు కూడా యుద్ధానికి అలవాటు పడి బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. రష్యా శాంతి సమావేశంలో నాటో ప్రతినిధులు పాల్గొంటారు. కనుక రష్యా చెప్పే అంశాన్ని ఉక్రెయిన్ గ్రహించాలి. అంగీకరించాలి. అప్పుడే శాంతి సమావేశం సఫలం కాగలదు. లేదంటే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగకుండా కొనసాగుతూనే ఉంటుంది. ●

# రాజ్యాధికారంలో బిసిల వాటా ఎంత?

పోలం సైదులు

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76సంవత్సరాలు అయినప్పటికీ అటు దేశంలో, ఇటురాష్ట్రంలో సగానికిపైగా బిసిల జనాభా ఉన్నప్పటికి రాజ్యాధికారంలో వారికి రావాల్సిన వాటా దక్కకపోవడం దురదృష్టకరం. 1956 నవంబర్ 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించాక మొట్టమొదటగా ప్రజానేత, దళితుడు నీలంసంజీవయ్య ఉమ్మడి రాష్ట్రానికి రెండు సంవత్సరాలుపాటు ముఖ్యమంత్రి పీఠం అధిరోహిస్తే, 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించేంతవరకు 16 మంది ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహిస్తే అందులో 15 మంది 10 శాతంలోపు జనాభా కలిగిన అగ్రవర్ణాల సామాజికవర్గం అయితే ఒక్కే ఒక్కరు నీలం సంజీవయ్య కావడం గమనార్హం. 1958 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసి జాబితాలో 93 కులాలు ఉంటే 2014లో తెలంగాణ ఏర్పడే నాటికి వాటిసంఖ్య 138కి చేరింది. కానీ ప్రత్యేకతెలంగాణ రాష్ట్రంఏర్పడ్డాక ప్రభుత్వం ఆగస్టు 16, 2014న బిసి జాబితాలోని 26కులాలు కేవలం ఆంధ్రప్రదేశ్‌కు చెందినవని వాటిని తొలగించి 112 కులాలున్నట్లు ప్రకటించింది. 2021లో పార్లమెంటులో 127వ రాజ్యాంగ సవరణ చేస్తూ మరికొన్ని కులాలను బిసిల జాబితాలో కల్పగా ఆ తర్వాత మరో 17 బిసి ఉపకులాలను ఈ జాబితాలో కలుపుతూ మొత్తం 129 బిసి కులాలున్నట్లు నిర్ధారించింది. ఆ తర్వాత మరికొన్ని బిసి ఉపకులాలు మమ్మల్ని బిసిజాబితాలో చేర్చాలని దేశంలోని అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉన్నది. కావున ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను ఆశ్రయించాలని కోరగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి మరో 26 బిసి ఉపకులాలు తమను బిసి జాబితాలో చేర్చాలని విన్నవించుకోవడం జరిగింది. ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా స్వీకరిస్తే బిసి ఉమ్మడి జాబితాలో మొత్తం 155 కులాలకు చేరుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలోనే బిసి జాబితాలోని గ్రూపులను పరిశీలిస్తే 57 కులాలు 9 శాతం జనాభాతో బిసి-ఎలో కొనసాగుతూ ఏడుశాతం రిజర్వేషన్ పొందుతుండగా, 28 కులాలు, 15 శాతం జనాభాతో బిసి-బిలో ఉంటూ 10శాతంరిజర్వేషన కలిగి ఉంటే, 40 కులాలు 28 శాతం జనాభాతో బిసి-డీలో కొనసాగుతూ కేవలం 7 శాతం రిజర్వేషన్స్‌కు నోచుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత బిసి జాబితాలో మొత్తం 125కులాలు 52 శాతం జనాభాతో 24 శాతం రిజర్వేషన్ పొందుతూ రోజురోజుకు అత్యంత వెనుకబాటుతనానికి గురవుతూ వస్తున్నదని అవగతమవుతుంది. రిజర్వేషన్లకు, రాజ్యాధికారానికి మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. నేడు బిసికులాలు రాజ్యాధికారంలో తమకు రావాల్సినవాటా పొందలేకపోవడానికి కారణం విద్య, ఉద్యోగ, ఆర్థిక సామాజిక రంగాలలో వెనుకబాటుతనానికి గురికావడం. అందుకే భారత రాజ్యాంగంలోనే ఆర్టికల్ 15(4), 16(4)లలో వెనుకబడిన కులాలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి సామాజిక న్యాయం చేయాలని, అలాగే 243డి-(6) 243టి-(6) ప్రకారం స్థానికసంస్థలలో వారికి రిజర్వేషన్లు కల్పించాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. కానీ పాలకపక్షాలు వెనుకబడిన తరగతులపై చూపిన కపటప్రేమ ప్రతి ఒక్కరికి అర్థంకాకమానదు. నిజంగానే పాలకపక్షాలకు బిసిలపట్ల ప్రేమ ఉంటే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రతి పదిసంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలను చూపే పాలకపక్షాలకు కులాలవారీగా విడుదల చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి? ప్రతిపక్షాలు మేము అధికారంలోకి వస్తే కులజన గణన చేపడతామని చెప్పడం, అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడం మరల ప్రతిపక్షంలోఉన్నవారు అదేమాట చెప్పడం వెనకాలగల మతలబుఏమిటి? అంతెందుకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం 'సమగ్ర కుటుంబసర్వే' పేరిట ఒక్కరోజులోనే ప్రజల నుండి అన్నిరకాల వివరాలను సేకరించి నమోదుపరిచి దేశంలోనే రికార్డు సాధించిన ప్రభుత్వం కులాలవారిగా వాటి వివరాలను ప్రజలకు అందుబాటులోకి తేకపోవడానికి గలకారణంఏమై ఉంటుందో అందరికీ అర్థమవుతూనే ఉన్నది. 10శాతం జనాభా లోపు ఉన్న అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో ఎవ్వరు అడగక మునుపే రాత్రికిరాత్రి పార్లమెంటులో చట్టం చేసి పదిశాతం రిజర్వేషన్ కల్పించడం మన రాష్ట్రంతోపాటు పలురాష్ట్రాలలో అమలు పరచడం జరిగిపోయింది. ఈ మధ్యన రాష్ట్రంలో భర్తీచేసిన నియామకాల రోస్టర్ విధానం పరిశీలిస్తే వెనుకబడిన తరగతుల కంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కారణంగా అగ్రవర్ణాలకే అత్యధికపోస్టులు ఉండడం, 52శాతం జనాభా కలిగిన బిసిలకు 24 శాతం రిజర్వేషన్స్ ఉండడం, బిసిలలో సైతం కొన్నికులాలకు రిజర్వేషన్ ఫలాలు అందక సాగిస్తున్న పోరాట ఉద్యమాలు ప్రభుత్వాలకు ఎందుకు కనిపించడంలేదో అర్థంకాని పరిస్థితి. ప్రజాస్వామిక దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతిపౌరుడికి ఓటుహక్కు పొందడం స్థానిక సంస్థలలో 21 సంవత్సరాలకు చట్టసభలలో 25సంవత్సరాలకు పోటీ చేయడానికి ప్రతిఒక్కరికి రాజ్యాంగపరంగా అర్హత ఉన్నప్పటికీ రాజకీయరంగంలో బిసిలు వెనుకబడటానికి అనేక కారణాలు లేకపోలేవు. రాష్ట్రంలో 52 శాతం, బిసిలు ఏకమైతే రాజ్యాధికారం ఎటుపోదు. కానీ బిసిలు కేవలం ఓటుబ్యాంకుగా మారడానికి ప్రత్యేక కారణం ముమ్మాటికి అగ్రవర్ణాలు ప్రధానకారణమైన బిసి కులాల మధ్య చిచ్చుపెట్టడం, ఐక్యతగా ఏర్పడకుండా విభజించు పాలించు అనే ధోరణి అవలంబించడం, అగ్రవర్ణాలకు చెందినవారే రాజకీయ పార్టీలను స్థాపించి అధ్యక్షులుగా కొనసాగుతూ వారి సామాజిక వర్గానికి అత్యధిక ప్రాధాన్యతగా సీట్లు కేటాయించడం, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఆర్థిక వెనుకబాటు తనానికి గురిచేయడం, రాజకీయాలంటే కేవలం డబ్బున్న వాళ్లకే సాధ్య మనేలా వాతావరణాన్ని సృష్టించడం, సమాజంలో జరుగుతున్న అసమానతను, సామాజిక రుగ్మతలకు గల కారణాలను వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచే బిసినాయకులను ఇబ్బంది పెట్టడం, బెది రించడం, అప్పటికీ వీలుకాకపోతే లేనిపోని ఆశలను ఎరగావేసి తమవైపు తిప్పుకోవడం, అధికారయంత్రాంగాన్ని ఉపయోగించు కుంటూ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, రాజ్యాధికారాన్ని బిసిలకు అందనిద్రాక్షగా మిగిల్చారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ●

# కోరమాండల్ డ్రైవర్ ఏమన్నాడంటే!

## దర్యాప్తునకు ఇప్పుడు అదే పెద్ద 'క్లూ'

**బాలాసోర్, జూన్5:** ఒడిశాలోని బాలాసోర్‌లో మూడు రైళ్ల ఢీకొన్న ప్రమాదంతో తీవ్ర విషాదం సంభవించింది. దాదాపు 300 మంది మృతికి కారణమైన ఈ ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై ఇప్పటికీ సందిగ్ధత నెలకొంది. ఈ ఘటనపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించారు. ఇదిలా ఉండగా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లోకోపైలట్ గుణనిధి మొహంతి చెప్పిన మాటలు కీలకంగా మారాయి. సిగ్నల్ గ్రీన్‌గా ఉంది. 'మొహంతి అన్నమాట అది.' దీని ఆధారంగా విచారణాధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రతిపక్షాలు, వివిధ వర్గాల నుంచి తీవ్రమైన విమర్శలు వస్తున్న వేళ ఈ ప్రమాదంపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ విచారణకు సిఫారసు చేసినట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తెలిపారు. లోకోపైలట్ మొహంతి మాటలను దర్యాప్తులో పెద్ద క్లూగా భావించవచ్చని రైల్వే అధికారులు తెలిపారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కు లైన్‌క్లియర్ చేసేందుకు గూడ్స్‌రైలును లూప్‌లైన్‌లో నిలిపి ఉంచారు. ఆ తర్వాత లూప్‌లైన్‌లోకి ప్రవేశించడానికి కోరమాండ్ ఎక్స్‌ప్రెస్ గ్రీన్ సిగ్నల్ పొందిందని ప్రాథమిక పరిశోధనలు వెల్లడించాయి. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కు అప్ మెయిన్ లైన్‌లోకి ప్రవేశించడానికి తొలుత గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కానీ కాసేపటికి ఆ సిగ్నల్ తీసేశారు. ఆ తర్వాత రైలు లూప్‌లైన్‌లోకి ప్రవేశించింది. అక్కడ ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. దీంతో ఘోరప్రమాదం చోటు చేసుకుంది అని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. గ్రీన్‌సిగ్నల్ అంటే లోకోపైలట్‌కు తన ముందున్న మార్గం అన్ని విధాలుగా క్లియర్‌గా ఉందని సంకేతం ఇవ్వడం. ఆ మార్గంలో అనుమతించిన గరిష్ట వేగంతో అతడు ముందుకు వెళ్లగలడు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదనికి గురైన మార్గంలో అనుమతించిన గరిష్ట వేలం 130 కెఎంపిహెచ్. ప్రమాద సమయంలో ఆ రైలు 128 కెఎంపిహెచ్ వేగంతో ఉన్నట్లు తేలింది అని రైల్వే బోర్డులోని ముఖ్య అధికారులు ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆఫ్ సిగ్నలింగ్ సందీప్ మాథుర్, ఆపరేషన్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ సభ్యుడు జయవర్మ సిన్హా తెలిపారు. పాయింట్ మిషన్, ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లో వైఫల్యాలే ప్రమాదానికి మూల కారణమని గుర్తించినట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇండియన్ రైల్వేలో వినియోగిస్తున్న ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌ను సురక్షితమైన విధంగా భావిస్తున్నారు. పాయింట్ ట్రాక్షన్‌యూనిట్, ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌ను సిగ్నల్‌తో కనెక్ట్ చేయడం ద్వారా రైలు కదలిక స్పష్టంగా ఉండేలా రైలును స్టేషన్ నుంచి బయటకు నడిపించడానికి ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ ఇంటర్‌లాకింగ్ విధానాన్ని రెండు రకాలుగా వినియోగిస్తున్నారు. 1.ఎలక్ట్రానిక్ విధానంలో కంప్యూటర్ ఆధారంగా ఇంటర్‌లాకింగ్. 2.నాన్ ఎలక్ట్రానిక్ విధానంలో మాన్యువల్‌గా నిర్వహిస్తున్నారు. ముందున్న ట్రాక్ ఖాళీగా ఉందా? లేదా మరేదైనా రైలు ఉందా అనేది తొలుత నిర్ధారించాలి. అటుగా వచ్చే రైలును నేరుగా అదే లైన్‌లో అనుమతించాలా? లూప్‌లైన్‌లోకి మళ్లించాలా? అనేది నిర్ధారించి తదనుగుణంగా ఇంటర్‌లాకింగ్ చేస్తారు. పాయింట్ నేరుగా చూపిస్తున్నప్పుడు ముందున్న ట్రాక్‌కు సిగ్నల్ ఆకుపచ్చగా ఉంటుంది. వచ్చే రైలును లూప్‌లైన్‌లోకి చూపిస్తూ ఆ మార్గం క్లియర్‌గా ఉంటే సిగ్నల్ పసుపురంగులో ఉంటుంది అని రైల్వే అధికారులు వివరించారు. బాలాసోర్ రైలు ప్రమాదంపై ఒడిశా పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవడం అభియోగాలను ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును సిబిఐ దర్యాప్తు చేపట్టనుంది. ప్రస్తుతానికి నిర్లక్ష్యానికి పాల్పడిన రైల్వే ఉద్యోగులు ఎవరనేది తేలాల్సి ఉంది. దర్యాప్తులో ఆ విషయం బయటపడుతుందని అధికారులు తెలిపారు. ప్రమాదం వెనుక కుట్ర ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్న వేళ అన్ని కోణాల్లో కేసు విచారించనున్నారు.



# నవాబ్‌షఫత్ ఆలీఖాన్‌కు జీవనసాఫల్య పురస్కారం



బీహార్ అటవీశాఖ అధీకృత షూటర్ నవాబ్‌షఫత్ ఆలీఖాన్‌కు జీవన సాఫల్యపురస్కారం అందచేస్తున్న వైశాలి కలెక్టర్ జిల్లామేజిస్ట్రేట్ యశ్‌పాల్‌మీనా. చిత్రంలో ముఃయాసంఘ్ చైర్మన్ మంజేలాల్‌రాయ్ కూడా ఉన్నారు.

**పాట్నా, జూన్ 5:** రాష్ట్రంలోని వైశాలి ప్రాంతంలో రైతుల పంటపొలాలనుధ్వంసంచేస్తున్న పదివేల నీల్‌గాయ్ గ(బ్లూబుల్)లను మట్టుబెట్టినందుకుగాను అటవీశాఖ అధీకృత షూటర్ నవాబ్ షఫత్ ఆలీఖాన్‌కు జీవన సాఫల్య పురస్కారం లభించింది. వైశాలిజిల్లా ముఃయా సంఘ్ ఈ పురస్కారాన్ని ప్రధానంచేసింది. ఈ చర్యవల్ల రాష్ట్రంలో వేలాదిమంది వ్యవసాయ రైతులకు ఎంతోమేలు జరిగిందని ముఃయాసంఘ్ అధ్యక్షుడు మంజేలాల్‌రాయ్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రం లోనే కాకుండా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అటవీ జంతువుల కారణంగా పంటనష్టాలు జరుగుతున్నాయి. ప్రత్యేకించి అడవి దున్నలు, కోతులు, కొండముచ్చులు, పందులు, ఏనుగులు వంటి వాటివల్ల లక్షలాది ఎకరాల్లో పంట నష్టంజరుగుతోంది. వీటిపై నిత్యం రైతులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నా జంతునిషేధ చట్టం వల్ల వీటిని కట్టడిచేయలేకపోతున్నారు. బీహార్‌లో అయితే నీల్‌గాయ్‌లు(బ్లూబుల్) పదేపదే మొక్కజొన్న పంటలకు అపారనష్టం కలుగచేస్తున్నాయి. రాష్ట్రంలోని వైశాలి జిల్లాలోను, మాధేపుర ప్రాంతాల్లో రైతులు సాగుచేస్తున్న పంటపొలాల్లోకి చొచ్చుకువచ్చి పంటనష్టం కలిగిస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిపై జిల్లా అధికారులకు పదేపదే ఫిర్యాదులుచేయడంతో అటవీశాఖ ఆధ్వర్యంలో నిష్ణాతులైన షూటర్లు వచ్చి వాటిని కట్టడిచేస్తున్నారు. బీహార్ ప్రభుత్వ అధీకృత షూటర్‌గా పేరుపొందిన నవాబ్ షఫత్ ఆలీఖాన్ ఇప్పటివరకూ వైశాలి జిల్లాలో పదివేలకుపైగా ఈ నీల్‌గాయ్‌లను షూట్‌చేసి రైతులకు ఎంతో మేలుచేసారు. బీహార్‌లోని వైశాలి జిల్లాలో ఎక్కువగా ఈ నీల్‌గాయ్‌లు పంటనష్టం కలిగిస్తుండటంతో రైతులు ఫిర్యాదుమేరకే షఫత్ ఆలీఖాన్ ఈ నీల్‌గాయ్‌లను హతమార్చారు. దీనివల్ల రాష్ట్రంలో లక్షలాది మంది రైతులు తమకు ఎంతో మేలు చేసినట్లయిందని షఫత్ ఆలీఖాన్‌ను ప్రశంసించారు. వైశాలి జిల్లా ముఃయా సంఘ్ ఈ సందర్భంగా నవాబ్ షఫత్ ఆలీఖాన్‌కు జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది.

దశాబ్దాలుగా రైతులు ఎదుర్కొంటున్న ఈ పంటనష్టానికి ప్రభుత్వం ఒక పరిష్కారం చూపించాలని కూడా రైతులు ఈసందర్భంగా విజ్ఞప్తిచేస్తున్నారు. సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా మేజిస్ట్రేట్ యశ్‌పాల్‌మీనా చేతులమీదుగా షఫత్ ఆలీఖాన్‌కు ఈ పురస్కారం ఈ కార్యక్రమంలో ముఃయాసంఘ్ ఛైర్మన్ మంజేలాల్‌రాయ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# మ్యాజిక్ షోలు చేసైనా డబ్బు సంపాదిస్తా

## రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్

**జోధ్‌పుర్, జూన్ 5:** రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జోధ్‌పుర్ ప్రజలకు తాను ప్రథమ సేవకుడినని అభివర్ణించుకున్న ఆయన, ఈ ప్రాంత అభివృద్ధి కోసం అవసరమైతే మ్యాజిక్ చేసైనా సరే డబ్బులు సంపాదిస్తానని తెలిపారు. జోధ్‌పుర్‌లో కొత్తగా నిర్మించిన రావు జోధా మార్గ్' ప్రారంభోత్సవంలో పాల్గొన్న సిఎం, ఈ విధంగా వ్యాఖ్యానించారు. 42 యేళ్ల క్రితం ఈ ప్రాంతం నుంచి నేను తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యాను. అప్పుడు జోధ్‌పుర్ ఎలా ఉండేది? నీళ్లు లేవు, రైళ్లు లేవు, కానీ ఈ రోజు పరిస్థితులు మారిపోయాయి. నీటి సరఫరా, విద్యుత్, రైళ్లు, రోడ్లు, విద్య, ఆరోగ్య మౌలిక సదుపాయలు అన్నీ సమకూర్చగలిగాను. జోధ్ పుర్‌పై ఎవరైనా అధ్యయనం చేస్తే, అభివృద్ధి ఆర్యోగ మౌలిక సదుపాయాలు అన్నీ సమకూర్చగలిగాను. జోధ్‌పుర్‌పై ఎవరైనా అధ్యయనంచేస్తే, అభివృద్ధి అంటే ఏంటో వారు కచ్చితంగా తెలుసుకుంటారు. ఇలాంటి గొప్ప పట్టణానికి యునెస్కో వారసత్వ హోదా ఇవ్వాలి అని గహ్లోత్ తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాను మరింత కృషి చేస్తానని అన్నారు. అవసరమైతే మ్యాజిక్ ప్రదర్శనలు ఇచ్చి అయినా సరే డబ్బులు సంపాదిస్తా, అంతేగానీ జోధ్‌పుర్ ప్రజలను నిరాశపర్చను అని గహ్లోత్ వ్యాఖ్యలుచేశారు. జోధ్‌పుర్‌కు చెందిన ప్రొఫెషనల్ మ్యాజీషియన్ల కుటుంబంలో అశోక్ గహ్లోత్ జన్మించారు. అయితే సిఎం గహ్లోత్ మ్యాజిక్ వ్యాఖ్యలపై బిజెపి వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. సిఎం తన పదవీకాలంలో కేవలం మ్యాజిక్ ట్రిక్స్ మాత్రమే ప్రదర్శిస్తున్నారు. కేంద్రం ప్రారంభించిన ప్రాజెక్టుల పేర్లు మార్చి తమవిగా చెబుతున్నారు. ప్రభుత్వ ఆఫీసుల్లో బంగారం, నగదు దొరికాయి. అది మ్యాజిక్ కాక పోతే మరేంటీ? అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సిపి జోషి అన్నారు.






# రూ.1700 కోట్ల వంతెన కూల్చివేత - గార్డు గల్లంతు

**పాట్నా, జూన్ 5:** బీహార్ నిర్మాణంలో ఉన్న ఓ వంతెనను, డిజైన్ లోపాలతో కూల్చివేసినట్లు అధికారులు వెల్లడించారు. దీని తర్వాత సమీపంలో విధులు నిర్వర్తిస్తోన్న ఓ గార్డు ఆచూకీ గల్లంతైనట్లు తెలిపారు. భాగల్‌పుర్, ఖగడియా జిల్లాలను కలుపుతూ నిర్మిస్తున్న అగువానీ–సుల్తాన్‌గంజ్ వంతెన పిల్లర్లు గత ఏప్రిల్ నెలలో తుపాను కారణంగా కొంతభాగం దెబ్బతిన్నాయి. బీహార్ ప్రభుత్వం వంతెన నిర్మాణానికి రూ.1,717 కోట్లు కేటాయించింది. 2015లో నితీష్ కుమార్ శంకుస్థాపన చేసిన ఈ నిర్మాణం 2020 నాటికి పూర్తికావాల్సి ఉండగా, ఇప్పటికీ అసంపూర్తిగానే ఉంది. ఈ క్రమంలో డిజైన్ లోపాలతో దానిని కూల్చివేసినట్లు అధికారులు వెల్లడించారు. దాంతో అది ఒక్కసారిగా నదిలోకి కుప్పకూలిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. అయితే ఆ వంతెనకు సమీపంలో పనిచేస్తున్న గార్డు ఒకరు గల్లంతయ్యారు.' వంతెన కూలిన తర్వాత నుంచి ఎస్‌పి సింగ్లా సంస్థ తరపున గార్డ్‌గా విధులు నిర్వర్తిస్తోన్న ఓ వ్యక్తి కనిపించకుండా పోయారు. ఇప్పటి వరకు అతడి ఆచూకీ లభించలేదు. ప్రస్తుతం అతడి కోసం గాలింపు జరుగుతోంది' అని అధికారులు తెలిపారు. ఇక ఈ వంతెన కూల్చివేతపై బిజెపి తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ ఘటనపై జవాబుదారీ అవసరం, ఈ ప్రభుత్వంలో కమీషన్లు తీసుకునే సంప్రదాయం ఉంది. బీహార్ సిఎం నితీశ్ కుమార్‌కు రాజకీయ స్థిరత్వం లేకపోవడం వల్లే ఈ ఘటన జరిగింది. ఆయన వల్ల రాష్ట్రంలో అరాచక పాలన, అవినీతి నెలకొన్నాయి. ఒకవైపు వ్యవస్థలు కుప్పకూలిపోతుంటే, వారు ప్రతిపక్షాల ఐక్యత గురించి మాట్లాడుతున్నారు అని బిజెపి మండిపడింది. ఈ వంతెన నిర్మాణం చేపట్టిన సంస్థదే బాధ్యత అంతా. దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం అని ఇదివరకు సిఎం నితీశ్ కుమార్ వెల్లడించారు.

# విమానాన్ని వెంబడించిన ఫైటర్‌జెట్

**వాషింగ్టన్, జూన్5:** అమెరికా రాజధాని వాషింగ్టన్ గగనతలంలో ఓ చిన్న విమానం తీవ్ర కలకలం సృష్టించింది. అనుమానాస్పదంగా కనిపించిన ఆ విమానాన్ని ఎఫ్ 16 యుద్ధ విమానం వెంబడించింది. అయితే ఈ ఫైటర్ జెట్ అత్యంత వేగంగా జనావాసాలపై నుంచి ప్రయాణించడంతో భారీ స్థాయిలో శబ్దాలు



వినిపించాయి. దీంతో వాషింగ్టన్ ప్రజలు హడలిపోయారు. అసలేం జరిగిందంటే అమెరికా కాలమాన ప్రకారం టెన్నిసీ నగరంలోని ఎలిజబెత్‌టౌన్ నుంచి ఓ బిజినెస్ జెట్ టేకాఫ్ అయింది. లాంగ్ ఐలాండ్‌లోని మెక్‌ఆర్థర్ ఎయిర్‌పోర్టుకు వెళుతున్న ఆ బిజినెస్ జెట్ అనూహ్యాంగా తన దిశను మార్చుకుంది. లాంగ్ ఐలాండ్ గగనతలంలో కొంతసేపు చక్కర్లు కొట్టి ఆ విమానం ఆ తర్వాత ఉన్నట్లుండి వాషింగ్టన్ గగనతలంలోకి ప్రవేశించింది. భద్రతాపరంగా అత్యంత సున్నితమైన యూఎస్ క్యాపిటల్, వైట్‌హౌస్ మీదుగా తిరగడంతో వెంటనే మిలిటరీ అప్రమత్తమై ఆ బిజినెస్ జెట్ పైలట్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించింది. అయితే అటువైపు నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆ విమానాన్ని ఎఫ్16 యుద్ధ విమానం వెంబడించింది. సాధారణంగా జనసముదాయాల్లో యుద్ధ విమానాలు నిర్ణీత వేగంతో మాత్రమే ప్రయాణిస్తాయి. అయితే అత్యవసర పరిస్థితుల్లో ఫైటర్‌జెట్‌లు సూపర్‌సానిక్ వేగంతో ప్రయాణించేందుకు కూడా అనుమతి ఉంటుంది. బిజినెస్ జెట్ అనుమానాస్పదంగా కనిపించడంతో ఎఫ్16 అత్యంత వేగంతో గాల్లోకి ఎగరాల్సివచ్చింది. దీంతో భారీ స్థాయిలో శబ్దాలు వినిపించాయి. వాషింగ్టన్‌తో పాటు, వర్జీనియా, మేరీలాండ్ వరకు ఈ శబ్దాలు రావడంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. అంతేగాక బిజినెస్ జెట్ పైలట్ దృష్టికి తీసుకెళ్లేందుకు యుద్ధ విమానం నుంచి మంటలను కూడా విడుదల చేశారు. ఇవి చూసిన ప్రజలు అప్రమత్తమై ఇళ్లలోకి వెళ్లిపోయారు. అయితే కొంతసేపు వాషింగ్టన్‌లో ప్రయాణించిన ఆ బిజినెస్ విమానం వర్జీనియాలోని ఓ అటవీప్రాంతంలో కుప్పకూలినట్లు అధికారులు తెలిపారు. అత్యంత ఎత్తులో ప్రయాణిస్తున్న ఆ విమానం అమాంతం కూలినట్లు తెలుస్తోంది. నిమిషానికి 30 వేల అడుగుల కిందకు వచ్చి విమానం కూలిందని ఫైట్ ట్రాకింగ్ సైట్లు వెల్లడించాయి. ఈ విమానం ఫ్లోరిడాలోని ఎన్‌కోర్ మోటార్స్ అనే కంపెనీ పేరిట రిజిస్టర్ అయింది. ఈ కంపెనీ యజమాని జార్ రాంపెల్ స్పందిస్తూ ఆ విమానంలో తన కుమార్తె, రెండేళ్ల మనవరాలు, ఆయా, పైలట్ ఉన్నట్లు తెలిపారు. తనను చూడటానికి వచ్చి ఆ తర్వాత వారంతా ఆ విమానంలో ఇంటికి తిరుగుప్రయాణమైనట్లు చెప్పారు. అయితే ఘటనాస్థలంలో ఏ ఒక్కరూ ప్రాణాలతో కనిపించలేదని వర్జీనియా పోలీసులు వెల్లడించారు. యుద్ధ విమానం బిజినెస్ జెట్‌ను వెంబడించిన సమయంలో అధ్యక్షుడు బైడెన్ జాయింట్ బేస్ ఆండ్రూస్ వద్ద గోల్ఫ్ ఆడుతున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఘటన కారణంగా ఆయన షెడ్యూల్ ఏ మాత్రం ప్రభావితం కాలేదని పేర్కొన్నారు. ఘటన గురించి బైడెన్‌కు వివరించినట్లు వెల్లడించారు.

# మహారాష్ట్రలో పడిపోయిన ఉల్లి ధర!

## తల్లడిల్లుతున్న రైతులు

**ముంబయి, జూన్5:** మహారాష్ట్రలో ఉల్లిధరలు భారీగా పడిపోవడంతో రైతులు తల్లడిల్లు తున్నారు. ఉల్లి ధర రెండు నుండి నాలుగు రూపాయలు మాత్రమే ఉండటంతో కనీసం ఉత్పత్తి వ్యయం కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం నాణ్యమైన ఉల్లి కిలో ధర రూ.30 వరకు ఉండగా, మహారాష్ట్రలో మాత్రం కిలో ఉల్లి రెండు రూపాయలే పలుకుతోంది. దీంతో అక్కడి ఉల్లి రైతులు తల్లడిల్లుతున్నారు. చలీస్‌గావ్ మార్కెట్‌లో కేజీ ఉల్లి ధర రెండు నుండి నాలుగు రూపాయలు మాత్రమే పలుకుతోంది. మార్కెట్‌కు 2,500 నుంచి 3,000 క్వింటాళ్ల ఉల్లి రాగా వ్యాపారులు 200 నుండి 850 రూపాయలు వరకు చెల్లిస్తున్నారు. మార్కెట్‌లో ఉల్లికి మంచి ధర వస్తుందన్న ఆశతో రైతులు పెద్ద ఎత్తున పంట వేశారు. అయితే ఉల్లి ధరలు పడిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో రేటు తక్కువగా ఉండడంతో ఉత్పత్తి ధర రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఉల్లి ధర పెరిగే వరకు గోదాములలో నిలువు చేసుకునేందుకు రైతులు మొగ్గు చూపిస్తున్నారు. ఎకరానికి 13 నుంచి 15 వేల రూపాయల వరకు ఉల్లి కొతలకు ఖర్చు చేశామని రైతులు చెబుతున్నారు. గతంలో రూ.250 నుంచి రూ.300 వరకు ఉన్న కూలి ఇప్పుడు రూ.500 వరకు పెరగడంతో ఉత్పత్తి వ్యయం భారీగా పెరిగిందని రైతులు అంటున్నారు. కూలీ లకు ప్రయాణ ఖర్చులు కూడా చెల్లించాల్సి రావడం తో ఖర్చులు మరింత పెరిగాయి. ఉల్లి కోతకు పెద్ద మొత్తంలో కూలీలు అవసరం కావడంతో కూలీల కొరతతో ఉల్లి రైతులు అవస్థలు పడుతున్నారు. భారీగా పెరిగిన ఉష్ణోగ్రతలు ఉల్లిపంట దిగుబడిపై ప్రభావం చూపించాయి. ఇక ప్రస్తుతం పంట నిలువ చేయాలనుకున్నా వాతావరణ మార్పుల వల్ల ఉల్లి ఎక్కువ కాలం నిలువ ఉంటుందా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించిన తమను ఆదుకోవాలని ఉల్లిరైతులు కోరుకుంటున్నారు. పరిస్థితి చూస్తుంటే త్వరలో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఉల్లి ధరలు తగ్గే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే మహారాష్ట్ర నుంచి ఎపి, తెలంగాణకు భారీగా ఉల్లి దిగుమతి అవుతుంది. అందువల్ల అక్కడి పడిపోతున్న ధరల ప్రభావం తెలుగు రాష్ట్రాల్లో కూడా కనిపించే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 173, మృతులు ఒక్కరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,91,756

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 173 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,91,756కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,56,681మంది కోలుకోగా 3193 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,882చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,365కి చేరగా, 80,20,637మంది వరకు కోలుకున్నారు. 1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69, 06, 449కి చేరింది. అందులో 68,33, 015మంది కోలుకున్నారు. 71,933 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40, 88, 434కి చేరింది. అందులో 40,47, 977మంది కోలుకున్నారు. 40, 356మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,521కి చేరింది.

అందులో 35,72,406మంది కోలు కున్నారు. 38, 080మంది మరణించారు.

# 69 కోట్లకు చేరుకున్న వైరస్ కేసులు

## 68.87 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జూన్ 5:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. రకరకాల వేరియంట్లతో ప్రమాదకారిగా మారుతున్న ఈవైరస్ మరిన్ని దేశాలకు విస్తరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 68.99 కోట్లమందికి కరోనా సోకి వారిలో 68.87 లక్షలమంది చనిపోయారు. మరో 37,753 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.7 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5719 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కేసులు నమోదుకాగా వారిలో 16.34 లక్షలమంది చనిపోయారు. మరో 6031 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకు పైగా నమోదుకాగా మరో 24.32 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకు పైగా బాధితులుంటే వారిలో 15.46లక్షలమంది చనిపోయారు. మరో 15,248 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి సీరియస్‌కాగా రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదు కాగా 9,05,881 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,778 మంది చనిపోయారు.

రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,494 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది.

# గ్యాంగ్‌స్టర్ ముఖ్తారీ అన్సారీకి యావజ్జీవ కారాగార శిక్ష

**న్యూఢిల్లీ, జూన్ 5:** ఉత్తరప్రదేశ్‌లో 32 యేళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసులో గ్యాంగ్‌స్టర్ ముఖ్తార్ అన్సారీని వారణాసి కోర్టు దోషిగా తేల్చింది. అతడికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. అంతేకాకుండా రూ.1 లక్ష జరిమానా విధించింది. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అన్సారీ 1991లో ఓ కాంగ్రెస్ లీడర్‌ని హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడు. అప్పుడప్పుడే రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న అన్సారీ, 1991, ఆగస్టు 3న మాజీ ఎమ్మెల్యే అజయ్ రాయ్ సోదరుడు అవదేశ్ రాయ్‌ను అతడి ఇంటి ముందే కాల్చి చంపాడు. ఈ కేసులో అన్సారీతో పాటు భీమ్ ససింగ్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ కలీమ్, మరో ఇద్దర్నీ నిందితులుగా చేర్చారు. దీనిపై మే 19న తుది విచారణ చేపట్టిన వారణాసి ఎంపీ ఎమ్మెల్యే కోర్టు తాజాగా తీర్పును వెలువరించింది. తీర్పు నేపథ్యంలో కోర్టు పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరో హత్య కేసులో అన్సారీ ప్రస్తుతం 10 యేళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. కాంగ్రెస్ నేత హత్య తర్వాత కేసు దర్యాప్తును అక్కడి ప్రభుత్వం సిబిసిఐడికి అప్పగించింది. కేసు విచారణ దశలో ఉండగా, జూన్ 2022లో కేసుకు సంబంధించిన డైరీ మాయమవ్వడం అప్పట్లో చర్చనీయాంశమైంది. దీంతో డైరీ జిరాక్స్‌ల సాయంతో విచారణ కొనసాగించారు. జిరాక్స్ పేపర్ల ఆధారంగా ఓ కేసులో తీర్పు చెప్పడం ఇదే తొలిసారి. ముఖ్తార్ అన్సారీ 1996, 2002, 2007, 2012, 2017 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. చివరి మూడు విజయాలు అతడు జైల్లో ఉండగా సాధించినవు. 61 క్రిమినల్ కేసుల్లో అన్సారీ నిందితుడు. తాజా శిక్ష అతడికి ఐదోది. మరో 20 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. బిజెపి ఎమ్మెల్యే కృష్ణేందురాయ్ హత్య కేసులో కూడా అన్సారీ నిందితుడు కావడం విశేషం. అన్సారీ తాత డా.ముఖ్తార్ అహ్మద్ అన్సారీ స్వాతంత్ర్యోద్యమ కాలంలో కాంగ్రెస్‌కు జాతీయ అధ్యక్షుడిగా విధులు నిర్వహించారు.




# వెనిజులా అధ్యక్షుడికి సౌదీ రెడ్‌కార్పెట్



**దుబాయి, జూన్ 5:** సౌదీ అరేబియాలో అధికార పర్యటనకు వెనిజులా అధ్యక్షుడు నికోలాస్ మాద్యురోను సౌదీ ప్రభుత్వం సాదర స్వాగతం పలికింది. దౌత్యసంబంధాలను మెరుగుపరుచుకునేందుకు వీలుగా అమెరికాతో ఉన్న సంబంధాలనుసైతంపక్కనపెడుతూ సౌదీ వెనిజులా అధ్యక్షుడికి స్వాగతం పలికింది. సౌదీ అధికారులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడంపై సౌదీ అరేబియా అంతర్జాతీయ సదస్సు ను నిర్వహిస్తోంది. రియాద్‌లో జరిగే ఈ సదస్సుకు అమెరికా మంత్రి అంటోని బ్లింకెన్ సహఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. అమెరికాతో కొన్ని దశాబ్దాలుగా సత్సంబంధాలు కొనసాగిస్తున్న సౌదీ అరేబియాకు ఇటీవలి కాలంలో స్వల్పంగా దెబ్బతిననఆనయి. ఇరాన్‌తోను, సిరియా అధ్యక్షుడు బషర్ అసద్‌తోను సంబంధాలు కొనసాగించడం అమెరికాకు సుతరాము ఇష్టంలేదు. గతనెలలోనే సౌదీ ప్రభుత్వం ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెస్కీని ఆహ్వానించింది. అరబ్ లీగ్ సదస్సులో పాల్గొనేందుకు ఆయన్ను ఆహ్వానించింది. ఆ తర్వాత కొన్ని రోజులకే పాశ్చాత్య దేశాల ఆంక్షలతో కొనసాగుతున్న రష్యా సీనియర్ అధికారిని సైతం ఆహ్వానించింది. జాతీయ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని తాము కొనసాగుతామని సౌదీ చెపుతోంది. ప్రాంతీయ స్థిరత్వంతోపాటు సౌదీ రాజ్యం ప్రతిష్టను కూడా ఇనుమడింపచేసేవిధంగా తమ సంబంధాలుంటాయని చెపుతోంది.

# రష్యా స్వాధీనంలోని ప్రాంతాలపై ఉక్రెయిన్ దాడులు! - వీడియో విడుదల చేసిన రష్యా రక్షణ శాఖ

**క్వీవ్, జూన్ 5:** మాస్కో స్వాధీనంచేసుకున్న ప్రాంతాలపై ఉక్రెయిన్ కొనసాగిస్తున్న దాడులను తీవ్రంగా ప్రతిఘటించినట్లు రష్యా అధికారులు వెల్లడించారు. అయితే ఈ దాడులను ఉక్రెయిన్ నిర్ధారించలేదు. రష్యా రక్షణ మంత్రిత్వశాఖ ఇందుకు సంబంధించి ఒక విడియోనుసైతం విడుదలచేసింది. దక్షిణ ఉక్రెయిన్‌లోని దోనెట్స్క్ ప్రాదేశిక ప్రాంతంలో ఉక్రెయిన్ దాడులు చేసిందని వాటన్నింటినీ తీవ్రంగా ప్రతిఘటించినట్లు వెల్లడించింది. రష్యా అధ్యఉడు వ్లాదిమిర్‌పుతిన్ ఈ ప్రాంతం రష్యా పరిధిలోనిదని ఇప్పటికే ప్రకటించినట్లు తెలిసిందే. 250 మంది ఉక్రెయిన్ సిబ్బంది చనిపోయారని, 16 ఉక్రెయిన్ ట్యాంకులు, మూడు ఇన్‌ఫాంట్రీ యుద్ధ వాహనాలు, 21 సాయుధ వాహనాలను దెబ్బ తీసి నట్లు రష్యా వెల్లడించింది. ఆగ్నేయ ఉక్రెయిన్ లోని ఝపోరిజియా ప్రాదేశికంలో మాస్కో నియమించిన ప్రతినిధిగా వ్లాదిమిర్ రోగోవ్ మాట్లాడుతూ క్వీవ్ సైన్యం రష్యా సేనలను అధిగమించేందుకు ప్రయత్నించిందని, రష్యా ఆక్రమిత ప్రాంతంలో 400 మీటర్లు చొచ్చుకువచ్చినట్లు వెల్లడించారు. ముందురోజుకంటే ఉక్రెయిన్ భారీ సాయుధ సామగ్రితో దాడులకు పూనుకున్నదని, అయితే తమదళాలు శక్తివంతంగా తిప్పికొట్టాయని ఇప్పటికీ యుద్ధం కొనసాగుతోందని చెప్పారు. ఉక్రెయిన్‌పరంగా రష్యా ప్రకటనపై ఇప్పటివరకూ స్పందించలేదు. ఉక్రెయిన్‌రక్షణశాఖప్రతినిధి మాట్లాడుతూ ఇదంతా రష్యా విషప్రచారమని కొట్టివేసింది. ఉక్రెయిన్ సైన్యం నష్టపోలేదని, యుద్ధంలో ప్రతిఘటనలు తప్పవని ప్రకటించింది. రష్యా స్వాధీనంచేసుకున్న ప్రాంతాలు లూహాన్స్, దోనెట్స్క్‌లతోపాటు 2014లో దాడిచేసి స్వాధీనం చేసుకున్న క్రిమియా ప్రాంతాన్ని సైతం స్వాధీనంచేసుకునేందుకు బహుళ రంగాల దాడులు చేస్తామని ప్రకటించింది. 1100 కిలోమీటర్ల సరిహద్దు వెంబడి నిరంతర దాడులు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం.



# 400 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం వేలంకు నిర్ణయం

## అంతర్జాతీయ బిడ్డింగ్‌కు ఎపిఎఫ్‌డిసి ఉత్తర్వులు

## ఈ నెల 15న ప్రీ బిడ్ సమావేశం

## 200 కోట్ల ఆదాయంపై జగన్ సర్కార్ దృష్టి

**రాజంపేట అర్బన్, జూన్ 4 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఖజానాను నింపేందుకు మరోసారి ఎర్రచందనం దుంగల వేలానికి నిర్ణయించింది. స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం దుంగల వేలం వేసేందుకు ఇప్పటికే తిరుపతి సెంట్రల్ డిపోలో సరకు సిద్ధం చేశారు. విదేశాలలోని సంస్థలకు కూడా ఎర్రచందనం విక్రయం గురించి తెలిసేందుకు అంతర్జాతీయ బిడ్డింగ్‌ను రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ వైస్ ఛైర్మన్‌ను ప్రదీప్‌కుమార్ ఆహ్వానించారు. 400.876 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలు ఈ టెండర్ కమ్ ఈ వేలం ప్రక్రియ ద్వారా విక్రయించాలని టెండర్ నోటిఫికేషన్ వెలువడింది. ఈ యేడాది ఫిబ్రవరిలో కూడా ఇదేవిధంగా ప్రభుత్వం 15వ విడత ఎర్రచందనం విక్రయించింది. 423 మెట్రిక్ టన్నుల విక్రయానికి పెట్టగా వ్యాపారులు 329 టన్నులు ఎర్రచందనం దుంగలు కొనుగోలు చేశారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 175 కోట్ల ఆదాయం లభించింది. దీంతో మరలా ఎర్రచందనం విక్రయానికి రంగం సిద్ధం చేసింది. ఈ గ్లోబల్ టెండర్లకు సంబంధించి ఈనెల 15న తిరుపతిలో ప్రీ బిడ్డింగ్ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎపిఎఫ్‌డిసి వర్గాలు తెలిపాయి. యేడాదిలో అందులోనూ 6 నెలల వ్యవధిలో రెండుసార్లు దుంగలు వేలం వేయడం ఎపిఎఫ్‌డిసి చరిత్రలో మొదటిసారి.

# అంతర్జాతీయ గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్ట్

## - రూ.48 లక్షల విలువైన 240 కేజిల గంజాయి స్వాధీనం

**సూళ్లూరుపేట, జూన్ 5 ప్రభాతవార్త** సూళ్లూరుపేట పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి అనకాపల్లి నుంచి శ్రీలంక దేశానికి అక్రమంగా తరలుతున్న గంజాయిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఎస్పీ పరమేశ్వరరెడ్డి సమక్షంలో గంజాయి స్మగ్లింగ్ ముఠా వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ గంజాయి స్మగ్లింగ్ ముఠా గత కొంతకాలంగా స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు. సూళ్లూరుపేట పోలీసులు వలపన్ని ఎనిమిది మంది నిందితులను పట్టుకున్నారని తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఆయన చెప్పారు. వీరి వద్ద నుంచి 48 లక్షలు విలువైన 240 కేజిల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే ఐదు సెల్‌ఫోన్లు, బొలేరో ట్రాక్, ఇన్నోవా వాహనం, 120 ప్యాకెట్లలో ఉన్న గంజాయిని పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరందరిపై పిడి యాక్ట్ నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వీరిని సూళ్లూరుపేట పట్టణంలోని హోలీక్రాస్ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా నెల్లూరు వైపు నుంచి వస్తున్న వాహనాన్ని అనుమానంతో తనిఖీ చేయగా ఇందులో గంజాయి పట్టుబడిందని తెలిపారు. ఈ సందర్భంగా తమిళనాడుకు చెందిన సి.ఆనందవేలు, బాలకిషన్, సిహెచ్ తిరుమల, కె.రఘునాధన్, జె.వరదన్, అనకాపల్లికి చెందిన డి.లవ్‌రాజు, కాకర్ల వెంకటరమణ, డిఎల్ రవిలను అరెస్టు చేశామని ఎస్పీ పేర్కొన్నారు. మరో ఇద్దరు నిందితులు పరారయ్యారని, అనకాపల్లికి చెందిన అప్పలనాయుడు, శ్రీలంకకు చెందిన ఖాదర్‌బాయ్‌లు పరారయ్యారని తెలిపారు. నాయుడుపేట డిఎస్పీ ఎం.రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో సూళ్లూరుపేట సిఐ వెంకటేశ్వరరెడ్డి, ఎస్ఐలు రవిబాబు, తిరుమలరావు, సిబ్బందితో ఈ ముఠాను పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

# శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో సరస్వతీ యాగం

## - శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో శ్రీ శృంగేరి పాలిత శివగంగ పీఠాధిపతి



సరస్వతి యాగ నిర్వావాణలో అర్చకస్వాములు, పెన్నులు, అమ్మవారి ప్రసాద పంపిణీ

**ఇంద్రకీలాద్రి, జూన్ 5, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై లక్ష్మీ గణపతి దేవతామూర్తుల ఎదుట జేష్టమాసం మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి యాగం నిర్వహించి, విద్యార్థులకు, బాలలకు పెన్నులు, కుంకుమ ప్రసాదం పంపిణీ చేశారు. అలాగే శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో కర్ణాటక రాష్ట్రంలోని శ్రీ శృంగేరి పాలిత శివగంగ పీఠం పీఠాధిపతి శ్రీ పురుషోత్తమ భారతి స్వామీజీ శ్రీ దుర్గామల్లేశ్వరులను సోమవారం దర్శించుకున్నారు. ముందుగా శ్రీ పీఠాధిపతి స్వామీజీ వారిని ఆలయ ఈవో, ఛైర్మన్'లు ఆలయ మర్యాదలతో స్వాగతించి, స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, శ్రీ పీఠాధిపతి స్వామీజీ వారు ఆలయ అధికారులకు, భక్తప్రజానీకానికి మంగళాశాసనములు అందచేశారు.

# నిషేధిత డంపింగ్ యార్డుకు చెత్త తరలింపును అడ్డుకున్న నివాసితులు



**జగ్గయ్యపేట, జూన్ 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని ముక్త్యాల రోడ్‌లో పాలేటి ఒడ్డున శ్మశాన భూముల్లో గల చెత్తడంపింగ్ యార్డు కారణంగా తీవ్ర ఇబ్బందులు వాటిల్లుతున్నాయని, నిషేధిత యార్డులో చెత్త డంపింగ్ చేయటం పద్ధతి కాదని వార్డు కౌన్సిలర్ నకిరికంటి వెంకట్, విలియంపేట, పద్మావతినగర్ ప్రాంతవాసులు నిరసన కార్యక్రమం చేపట్టారు. దాదాపు దశాబ్దం క్రితం కృష్ణాజిల్లా కలెక్టర్ పీయూష్‌కుమార్ అంతకు ఐదేండ్లకు ముందు విజయవాడ సబ్‌కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ పర్యావరణ-కాలుష్య నియంత్రణా శాఖలతో విచారణ జరిపించారు. ఇక్కడికి దిగువన అతి సమీపంలో మున్సిపల్ హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్ ఉండటం వలన నీటి కాలుష్యం ఏర్పడుతుందని ఇక్కడ చెత్త డంపింగ్ చేయరాదని నిషేధాజ్ఞలు జారీచేశారు. దీంతో క్రిష్టియన్‌పేట పక్కన రూ.30 లక్షలు వెచ్చించి ఐదు ఎకరాల పోరంబోకు భూమిని రెవిన్యూశాఖ నుండి మున్సిపల్ అధికారులు కొనుగోలుచేశారు. ఇక్కడ చెత్తడంపింగ్ యార్డు ఏర్పాటుచేయాలని అధికారులు సంకల్పించిన సందర్భంలో రెండు సామాజిక వెనుకబడిన వర్గాల వారు తాము శ్మశానంగా వాడుకుంటున్నందున తమ స్థలం తమకు కేటాయించాలని ఆందోళనకు దిగటంతో చాలా కాలం తాత్సారం జరిగిన తర్వాత తుదకు రెండు ఎకరాలను వారికి కేటాయిస్తూ మిగిలిన 3 ఎకరాల్లో చెత్త డంపింగ్ యార్డు నిర్వహించాలని అధికారులు సంకల్పించారు. అప్పటి నుండి దీని అభివృద్ధి పనులు కార్యాచరణకు నోచుకోకపోటంతో నిషేధిత ముక్త్యాల రోడ్‌లోని చెత్త డంపింగ్ యార్డులోనే మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం వారు చెత్త డంపింగ్ కొనసాగిస్తున్నారు. ఈసమస్యపై టిడిపి కౌన్సిలర్ వెంకట్ పలుమార్లు అధికారులు, పాలకులకు ఫిర్యాదుచేసినా, కౌన్సిల్ సమావేశంలో ఘోషించినా ఫలితం లేకపోయింది. దీంతో నివాశిత ప్రాంతవాసులతో ఆయన ఆందోళనకు దిగారు. టిడిపి కౌన్సిలర్ కంచేటి గీతారాణి కూడా ఆందోళనలో పాల్గొన్నారు. సమాచారం అందుకున్న కమిషనర్ మల్లేశ్వరరావు, తహసీల్దార్ నాగరాజు వెంటనే అక్కడకు వచ్చి అతి త్వరలో ఈసమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు.

# అనేక మైలురాళ్లు, విషాదాలతో నిండిన భారతీయ రైల్వే

## 170 యేళ్ల చరిత్ర - మద్రాసులో 1837లో కదిలిన మొదటి సరకు రవాణా రైలు - ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త:** ఒడిశాలో శుక్రవారం జరిగిన ఘోర రైలు ప్రమాదంపై అంతర్జాతీయ మీడియా దృష్టి సారించిందని, 21వ శతాబ్దంలో జరిగిన ఈ అతి పెద్ద రైలు దుర్ఘటన వివరాలు ఇస్తూనే భారత రైల్వేల చరిత్రను, దాని విశిష్టతను ఈ ప్రపంచ వార్తా సంస్థలు అందరికీ తెలియజేస్తున్నాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ అంశానికి సంబంధించి పలు విషయాలు వెల్లడించారు. బ్రిటీష్ వారి పాలనలోని భారతదేశంలో 1853లో అంటే 170 ఏళ్ల క్రితం ప్రవేశపెట్టిన భారత రైల్వే వ్యవస్థ శరవేగంతో అభివృద్ధి సాధించింది. దేశంలో ప్రయాణికులను వారి గమ్యాలకు చేర్చడమే గాక, ఇతర సాంప్రదాయ సరకు రవాణా పద్ధతులతో పోల్చితే రైల్వేలు అంతే సామర్థ్యంతో, ఇంకాస్త చౌకగా వస్తు రవాణా చేయడం ద్వారా భారత ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు. 1991 నుంచి దేశ ఆర్థిక వ్యవస్థతో పాటే రోడ్డు మార్గాలు విపరీతంగా విస్తరించినా గాని పెరుగుతున్న వాణిజ్య అవసరాలకు అనుగుణంగా భారత రైల్వేలు వృద్ధి చెందాయే గాని వెనుకబడ లేదు. భారతదేశంలో నలుమూలలకూ విస్తరించిన భారత రైల్వేల రైలు పట్టాల వ్యవస్థ మొత్తం విస్తీర్ణం 2022 మార్చి 31 నాటికి 1,28,305 కిలోమీటర్లు కాగా, రైళ్లు నడిచే పట్టాల (రైలు ట్రాక్) పొడవు 1,02,831 కిమీ. అందులో అన్ని రైలు మార్గాల రూట్లు కలిపి చూస్తే వాటి మొత్తం పొడవు 68,043 కిమీ. 1853లో మొదలైన భారత రైల్వేల ప్రయాణం వేగంగా ముందుకు సాగడంతో 1880 నాటికి 9000 మైళ్ల పొడవైన రైలు మార్గాల స్థాయికి చేరిందని అన్నారు. దక్షిణాది నగరం మద్రాసులోనే కదిలిన మొదటి (గ్రానైట్ లోడుతో) భారత రైలు 1953 ఏప్రిల్ 16న భారత రైల్వేల మొదటి రైలు బొంబాయి నుంచి ఠాణె మధ్య లాంఛనంగా పట్టాలపై నడవడంతో ప్రారంభోత్సం జరిగిందని చరిత్ర చెబుతోందని అన్నారు. నాటి నగరం, బొంబాయితో సమీపంలోని ఠాణె, కల్యాణ్ వంటి ప్రాంతాలను రైలు మార్గాల ద్వారా కలపాలనే ఆలోచన 1843లో బొంబాయి ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ జార్జ్ క్లార్క్ బొంబాయి సమీపంలోని భాండప్ ప్రాంతానికి వచ్చినప్పుడు కలిగింది. వెంటనే రైలు మార్గాల నిర్మాణ ప్రయత్నాలు మొదలబెట్టడంతో ఈ ఆలోచన పదేళ్లకు వాస్తవ రూపం దాల్చింది. 21 మైళ్ల దూరం ఉన్న ఈ రూటు మొదటి రైలులోని 14 బోగీల్లో దాదాపు 400 మంది అతిథులు బోరీ బందర్‌లో రైలెక్కి ప్రయాణించారు. తర్వాత తూర్పు తీరంలోని బెంగాల్‌లో కలకత్తా నగరం సమీపంలోని హౌరా (బెంగాలీలో హావ్డా) నుంచి హుగ్లీకి మొదటి ప్రయాణికుల రైలు 1954 ఆగస్టు 15న బయల్దేరింది. ఈ రెండు కొత్త రైల్వేస్టేషన్ల మధ్య దూరం 24 మైళ్లు. భారత ఉపఖండం తూర్పు భాగానికి మొదటి రైలు మార్గాన్ని ఈస్టిండియన్ రైల్వే సంస్థ ఇలా ప్రారంభించింది. తర్వాత దక్షిణాదిలో మొదటి రైల్వే లైన్ ప్రారంభించారు. 1856 జూలై 1న మద్రాస్ రైల్వే కంపెనీ మద్రాసు నగరంలోని వ్యాసరపాడి జీవ నిలయం (వెయసరపాండి), వాలాజారోడ్డుమధ్య మొదటి ప్రయాణికుల రైలు నడిపింది. ఈ రైలు మార్గం దూరం 63 కిమీ. దేశంలో మొదటి రైలు 1853లో నాటి బొంబాయి నగరంలో బయల్దేరిందని చెబుతారు గాని అసలు, రైలు అనేది రైలు మార్గంపై నడించింది మాత్రం నాటి మద్రాసు నగర ప్రాంతంలోనే. 1837లోనే నగరంలోని రెడ్ హిల్స్ నుంచి చింతాద్రిపేట్ బ్రిడ్జికి మొదటి రైలును రెడ్ హిల్ రైల్వే సంస్థ నడిపింది. కానీ, ఇది ప్రయాణికుల రైలు కాదు, ప్రఖ్యాత ఈస్టిండియా కంపెనీ ఇంజనీరు సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు గ్రానైట్ రవాణా చేయడానికి ఈ రైలును తయారు చేశాడని అన్నారు. గ్రానైట్ రవాణాతో మొదటైన గూడ్స్‌రైళ్లే భారత రైల్వేలకు తెచ్చేది 74 శాతం ఆదాయం పైన వివరించినట్టు మద్రాసు నగరంలో గ్రానైట్ రాయి రవాణాతో మొదలైన భారత రైల్వేల గూడ్స్ రైళ్లు 1837 నుంచి అనూహ్య రీతిలో విస్తరించాయని విజయసాయిరెడ్డి తెలిపారు. ఫలితంగా ప్రస్తుతం భారత రైల్వేల ఆదాయంలో 74 శాతం సరకు రవాణా గూడ్స్ రైళ్ల వ్యవస్థ ద్వారానే ప్రభుత్వానికి వస్తోంది. ఆసక్తికర అంశం ఏమంటే చివరికి ఆటోమొబైల్ కంపెనీలు సైతం తమ వాహనాలను గూడ్స్ రైళ్ల ద్వారా వివిధ ప్రాంతాలకు పంపుతున్నాయి. 2027 నాటికి ఇలాంటి రవాణాను 30 శాతం పెంచాలని ఈ ఆటోమొబైల్ కంపెనీలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇలా అన్ని రంగాల్లో సర్వతోముంఖాభివృద్ధి సాధిస్తున్న భారత రైల్వేలు 2019 నుంచి మరింత వేగంతో ప్రయాణికును వారి గమన్యాలకు చేరవేసే వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం ద్వారా గత ఐదేళ్లుగా పత్రికల మొదటి పేజీ వార్తల్లో నిలుస్తున్నాయి. ఇది వందే భారత్ యుగమని ప్రజలు ఆనందిస్తున్న సమయంలో ఒడిశాలో శుక్రవారం జరిగిన అతిపెద్ద రైలు ప్రమాదం ఒక్కసారిగా దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టివేసింది. భారత రైల్వేలు ఇలాంటి అనేక సవాళ్లను తట్టుకుని ధైర్యంగా నిలబడ్డాయి. ప్రతి దుర్ఘటన తర్వాత ఎన్నో పాఠాలు నేర్చుకుని ముందుకుసాగుతున్నాయి.

ఒడిశా ప్రమాదం నుంచి కూడా ఎంతో నేర్చుకుని భారత రైల్వేలు శరవేగంతో ముందుకు పరుగెడతాయనడంలో ఎలాంటి సందేహం లేదని విజయసాయిరెడ్డి అన్నారు.

# టిడిపిది వెన్నుపోటు మేనిఫెస్టో

## వైఎస్సార్సీకి నవరత్నాలే శ్రీరామరక్ష

## డిప్యూటి సిఎం నారాయణస్వామి

తవణంపల్లె, జూన్ 5 ప్రభాతవార్త: ఇటీవల జరిగిన టీడీపీ మహానాడు సందర్భంగా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టో వెన్నుపోటు, రాక్షస, పెత్తందార్ల మేనిఫెస్టో అని డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఎద్దేవా చేశారు. సోమవారం మండలంలోని గాజులపల్లె సమీపంలోని జీసీఆర్ ఫుడ్స్ అండ్ బేవరీస్ మ్యాంగో ఫల్ప్ ప్యాక్టరీ ప్రారంభోత్సవం కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో వుంచుకుని టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో అమలు చేసేందుకు 70 లక్షల కోట్లు రూపాయలు ఖర్చవుతుందని తెలిపారు. ఈమేనిఫెస్టో అమలు సాధ్యం కాదని, ఈమేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో తమ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమమే తమకు శ్రీరామరక్ష అని, 175కు 175 సీట్లు గెలవడం ఖాయమన్నారు. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్సీ భరత్ చేతిలో చంద్రబాబు ఓటమి తథ్యమన్నారు. రానున్న ఎన్నికలు రాక్షసులకు దేవతలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని, రాక్షస మనస్థత్వం కలిగిన టీడీపీ ఎన్నికల్లో సమాధి కావడం ఖాయమన్నారు. ఎన్నికల్లో వైకాపా ఒంటరిగానే పోటీ చేస్తుందని అయితే ఒంటరిగా పోటీ చేసే సత్తా టీడీపీకి లేదందునే పొత్తుల కోసం చంద్రబాబు వెంపర్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పేదరికం పోవాలంటే జగన్ మళ్ళీ సీఎం కావాలని, దుర్భిక్షం, పేదరికం రావాలంటే చంద్రబాబు సీఎం కావాలని తెలిపారు. తాము ముందస్తు ఎన్నికలకు వెళ్ళాల్సిన అవసరం లేదని మంత్రి నారాయణస్వామి స్పష్టం చేశారు. ఇదిలా వుండగా తమ అవినీతి బయటపడుతున్నందున తనను తాను కాపాడుకునేందుకు డిల్లీ వెళ్ళి చంద్రబాబు ఇటీవల బిజెపీ నేతల కాళ్ళు పట్టుకున్నారని విమర్శించారు. ఈవిలేకరుల సమావేశంలో స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న ఆశయాలను పాటిస్తూ ప్రజల్లో నమ్మకం కలిగించిన మంత్రి అమర్నాథ్

## - ఒడిశా రాష్ట్రంలో రైలు ప్రమాద బాధితులకు అండగా

## - అమర్నాథ్‌ను శభాష్ అన్న ప్రజలు - మంత్రిని మెచ్చుకున్న జగన్

**విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త** తండ్రి తగ్గ తనయుడని జగనన్న నమ్మిన బంటుగా రాజకీయాల్లో తన ముద్ర వేసుకుంటూ ప్రజల్లో కష్టం వస్తే నేనున్నానంటూ ప్రజల్లో నిత్యం ఉంటున్న మంత్రి అమర్నాథ్ ఒడిశాలోని బాలాసోర్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో క్షేత్రగాత్రులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో హటాహుటిన ప్రయాణమై రాష్ట్రానికి సంబంధించిన ప్రయాణకుల క్షేమాలను తెలుసుకొని వారికి కావలసిన వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించడం జరిగింది. ఏ రాష్ట్రం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 50 అంబులెన్స్‌లు వైద్య సిబ్బందిని పంపించి ప్రయాణీకులు మెరుగైన వైద్యసేవలు అందించారు. సాక్షాత్తు రైల్వే మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు. జగన్ అప్పచెప్పిన పనిని మంత్రి అమర్నాథ్ చిత్తశుద్ధితో పనిచేయడంతో పాటు అక్కడే ఉండి ప్రయాణీకుల సమాచారం పూర్తిగా స్వీకరించి ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు వైద్య అధికారులతో మాట్లాడుతూ ప్రయాణికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంత్రి పనితనాన్ని చూస్తూ జగనన్న బంటుగా అందరూ చర్చించుకోవడం విశేషం జగనన్న పేదవాడు కష్టం వస్తే ఎలా ఉంటాడో మంత్రి అమర్నాథ్ కూడా పేదవాడికి కష్టం వస్తే అమర్నాథ్ కూడా అదేవిధంగా స్పందిస్తాడని పలువురు వాపోయారు. తండ్రికి తగ్గ తనయుడిగా ఉత్తరాంధ్రలో గుడివాడ గురునాథరావు అంటే ఒక ఉన్నతమైన రాజకీయ నాయకుడు అని అంటారు. ఎంతోమందికి రాజకీయ ఓనమాల నేర్పిన గుడివాడ పేదలపక్షాన కూడా ఉండేవాడు నేడు తండ్రికి తగ్గ తనయుడుగా ఉత్తరాంధ్రలో రాజకీయంగా బలపడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయ సాధనగా ఉత్తరాంధ్రలో పార్టీ అభివృద్ధికి కష్టపడుతూ జగన్ ఇచ్చిన పనిని మంచి ఫలితాలు చేస్తూ ప్రజల మన్నన పొందుతున్నాడు. అటు ప్రత్యర్థులపై విరుచుకుపడుతూ జగన్ ఇచ్చిన పనిని మంచి ఫలితాలు చేస్తూ జగనన్న మనసులో స్థానం సంపాదించాడు ఉత్తరాంధ్రలో జగన్ మెచ్చిన యువ నాయకుడు అమర్నాథ్ దూసుకుపోతున్నాడు ఘోర రైలు ప్రమాదంలో ఉత్తరాంధ్ర ఎంతో రాజకీయ అనుభవి ఉన్న జగన్ నమ్మిన బంటుగా అమర్నాథ్‌తో అధికారుల బృందాన్ని పంపించి రైలు ప్రమాద బాధితులను ఆదుకోవడంలో అమర్నాథ్ బృందానికి వచ్చిన ప్రాధాన్యత జగన్ ఎవరికి ఇవ్వలేదు.

# రైలు ప్రమాద ఘటనలో క్షతగాత్రులకు చెక్కులు అందజేసిన మంత్రి అమర్నాథ్

## - బాధిత కుటుంబాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా



**విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త** ఒడిశా రైలు ప్రమాద ఘటనలో గాయపడిన మరణించిన వారి కుటుంబాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ఒడిశాలోని రైలు ప్రమాధ దుర్ఘటనలో గాయపడిన విశాఖలోని వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను మంత్రి అమర్నాథ్ సోమవారం అందజేశారు. బాధితులను అందిస్తున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించి వీలైనంత త్వరగా కోలుకునే విధంగా చూడాలని డాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీన ఒడిశాలోని జరిగిన రైలు ప్రమాద దుర్ఘటన ప్రపంచాన్ని కుదిపివేసిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి స్పందించి తనతో పాటు ముగ్గురు ఐఏఎస్ ముగ్గురు ఐపీఎస్ అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసిందని అధికారులతో కలిసి తాము 10 గంటల్లో ప్రమాద స్థలానికి చేరుకున్నామని చెప్పారు. అధికారులు హుటాహుటిన రంగంలోకి దిగి 342 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బాధితులు ఉన్నారని గుర్తించారని చెప్పారు. వారిని భువనేశ్వర్‌లోని వివిధ ఆసుపత్రులకు తరలించామని అమర్నాథ్ చెప్పారు. ఈ ప్రమాదంలో గురుమూర్తి అనే వ్యక్తి మాత్రమే మరణించారని, తమకున్న సమాచారం ప్రకారం పెద్దగా క్యాజువాలిటీ ఉండకపోవచ్చన్న ఆశాభావం అమర్నాథ్ వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణ సహాయం అందించే విషయంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న చొరవను రైల్వే శాఖమంత్రి అశ్విని వైష్ణవ్ అభినందించారని అమర్నాథ్ తెలియజేశారు. ఈ ప్రమాదంపై మిటిలిన రాష్ట్రాలు కూడా ఏపీ ప్రభుత్వం మాదిరి స్పందించి ఉంటే మృతదేహాలను కానీ క్షతగాత్రులను గాని త్వరితగతిన గుర్తించి ఉండేవాళ్లమని మంత్రి వైష్ణవ్ అభిప్రాయపడినట్లు ఆయన చెప్పారు. ఒడిశాలోని వివిధ మార్చురీలలో 150మృతదేహాలకు సామూహిక అంత్యక్రియలు నిర్వహిస్తామని ఒడిశా ప్రభుత్వం ప్రకటించినట్టు మంత్రి అమర్నాథ్ వెల్లడించారు కాగా ఇప్పటికీ మన రాష్ట్రంలోని ప్రధాన నగరాలలో కంట్రోల్ రూమ్‌లు కొనసాగుతున్నాయని అలాగే 50 అంబులెన్సు మహాప్రస్థాన వాహనాలు భువనేశ్వర్‌లో అందుబాటులో ఉంచామని ఆయన తెలియజేశారు. ఇదిలా ఉండగా ప్రమాద ఘనటకు సంబంధించి మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ భారతీయ రైల్వేలో పటిష్టమైన సిగ్నలింగ్ వ్యవస్థ ఉండి కూడా ఇటువంటి ఘోరం ప్రమాదంలో మృతుల కుటుంబాలకు మంత్రి అమర్నాథ్ సానుభూతి తెలియజేశారు.



సోమవారం మల్కాజ్‌గిరి పార్లమెంటరీ ప్రయాస్ యోజన మేధావుల సదస్సులో మాట్లాడుతున్న కేంద్ర బొగ్గు గనుల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి

# ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా భారత్

## మోడీ హయాంలో టెక్నాలజీపరంగా మరింత అభివృద్ధి

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 5, ప్రభాతవార్త :** ప్రపంచ దేశాలలో భారత్ అగ్రగామిగా వెలుగొందుతుందని, ఆర్థికంగా, బద్రతా పరంగా భారత్ ఎంతో అభివృద్ధి చెందిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. సోమవారం మల్కాజ్ గిరి పార్లమెంటరీ ప్రయాస్ యోజన మేధావుల సదస్సు బాలంరాయి క్లాసిక్ గార్డెన్‌లో జరిగింది. ఈ సదస్సు కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. సికిందరాబాద్ మహంకాళీ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో మరో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డితో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు ప్రముఖులు పాల్గొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ విజయ రామారావు, పన్నాల హరీష్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు భానుక నర్మద, మాజీ బోర్డు సభ్యుడు భానుక మల్లి ఖార్జున్, బి.ఎన్.శ్రీనివాస్, వంశీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ కేంద్రం లోని ప్రధాని నరేంద్రమోదీ దేశాభివృద్ధికి చేస్తున్న కృషిని సుదీర్ఘంగా వివరించారు. కరోనా వైరస్ కష్ట కాలంలో విపత్తులను ప్రధాని నరేంద్రమోదీ ధీటుగా ఎదుర్కొని మన దేశంలోనే వ్యాక్సిన్ తయారు చేయించి లక్షలాది మంది ప్రాణాలను కాపాడారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు. తెలంగాణాలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి వ్యక్తి తలపైన ఒకలక్షా ఇరవై ఐదు వేల రూపాయల అప్పును పెట్టారని, దేశానికి ఉన్న అప్పులను మోడీ తీరుస్తుంటే తెలంగాణాలో కేసీఆర్ అప్పులు చేస్తున్నారని అన్నారు. కేసీఆర్‌కు గద్దెదిగే రోజులు దగ్గరపడ్డాయని అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ కుటుంబం కొడుకు, కూతురు, అల్లుడు బాగుపడి కోట్లు సంపాదించారని, తెలంగాణా ప్రజలకు మాత్రం ఎలాంటి మేలు జరగలేదని ఆయన ఆరోపించారు. అంతకు ముందు కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని కంటోన్మెంట్ వర్క్‌షాపు వద్ద నిర్మిస్తున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవన నిర్మాణ పనులను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు కాలనీల అసోసియేషన్లు, స్పోర్ట్స్ అసోసియే షన్‌లతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి వారు అందించిన వినతి పత్రాలను స్వీకరిస్తూ వారితో మాట్లాడారు. ఇందులో భాగంగా ఖేలో ఇండియా నిధుల నుండి కంటోన్మెంట్ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో సింథటిక్ స్టేడియం ను నిర్మించి అందుబాటులోకి తీసుకు రావాలని, కంటోన్మెంట్ ప్రాంత స్పోర్ట్స్ అసోసియేషన్లు, వివిధ క్రీడలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు మాజీ అంతర్జాతీయ ఫుట్ భాల్ క్రీడాకారులు. తెలంగాణా రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొని అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారుడు విన్సన్ పాల్, ఫిజికల్ డైరక్టర్ సిఎం ఆర్ స్పోర్ట్స్ అకాడమీ స్పోర్ట్స్ డైరక్టర్ జాతీయ క్రీడాకారుడు సుధీర్ ల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి వినతి పత్రాన్ని అందించారు.

సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఈ విషయాన్ని ఖేలో ఇండియా ప్రతినిధుల దృష్టికి తీసికెళ్లి స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని అన్నారు. ఆర్పీ, బీఎల్ఓల పరిస్థితి దారుణంగా ఉందని, అందుకే వారికి ఒకటే చెప్పా. కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించండి. మోదీ ప్రభుత్వంలో మీ జీవితాలు బాగుపడతాయని వారికి పిలుపు నిచ్చారు. కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రం నుంచి రావలసిన నిధులు మంజూరు చేయించాలని, రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ పై సవతి ప్రేమను చూపెడుతుందని విమర్శించారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ అధికారి బీజేపీ నాయకులు ఆరెపల్లి పరుశురామ్, సుస్మిత, మోండా కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ రక్షణపైనే భారత్ ఫోకస్

## ప్రధాని నరేంద్రమోడీ



**న్యూఢిల్లీ, జూన్ 5:** పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ మార్పులకు అనుగుణంగా భారత్ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మోడీ మాట్లాడుతూ భవిష్యత్ దృష్టితో ముందస్తుప్రణాళికలను సమన్వయం చేసుకుంటూ వెళుతున్నట్లు చెప్పారు. భారత్ ఇప్పటికే తన 4జి, 5జి టెలికామ్ నెట్‌వర్క్‌లను విస్తరించామని, అదే క్రమంలో వాతావరణ సమతుల్యతను పరిరక్షించేందుకు అటవీ విస్తీర్ణాన్ని కూడా పెంచామని మోడీ అన్నారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధం అంశంతోనే ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ఉందన్నారు. గడచిన నాలుగైదు సంవత్సరాలనుంచి భారత్ పర్యావరణ పరిరక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తోందని చెప్పినమోడీ 2018లో కూడా తాము సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిలిపివేతకు రెండుస్థాయిల్లో కృషిచేసామని అన్నారు. ఒకవైపు ఈ ప్లాస్టిక్ వినియోగం నిషేధం విధించామని, మరోవైపు ప్లాస్టిక్ వ్యర్థాలను క్రమం తప్పకుండా శుద్ధిచేయాలని నిర్బంధ ఆదేశాలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో మరే ఇతర దేశంలోను లేనివిధంగా భారత్ పర్యావరణ పరిరక్షణకు భారీ ఎత్తున కార్యాచరణ అమలుచేస్తోందని అన్నారు. అదేక్రమంలో నిరుపేదలకు సాయం అందిస్తున్నామని, మరోవైపు భవిష్యత్తు ఇంధన అవసరాలను కూడా భర్తీచేసుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. గడచిన తొమ్మిదేళ్లలో భారత్ స్వచ్ఛ హరిత ఇంధనంపైనే దృష్టిసారించిందని చెప్పారు.

# డిజిపి కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని డిజిపి కార్యాలయంలో సోమవారం నాడు మొక్కలు నాటే కార్యక్రమం జరిగి ంది, డిజిపి అంజనీ కుమార్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, ఆ విభాగం ఎండి రాజీవ్ రతన్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ జైన్, ఐజి లు కమలాసన్ రెడ్డి, రమేష్, శివకుమార్ తదితరులు మొక్కలు నాటారు. పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా జన్మదినం కూడా ఇదే రోజు కావడంతో అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇండియన్ ఐడల్‌లో సత్తాచాటిన సిద్దిపేట బిడ్డ

## ట్విటర్ ద్వారా మంత్రి హరీశ్‌రావు అభినందన



ఇండియన్ ఐడల్ సీజన్-2లో రెండో రన్నర్‌గా నిలిచిన లాస్యప్రియ

**సిద్దిపేట రూరల్, జూన్ 5, ప్రభాతవార్త:** సిద్దిపేటకు చెందిన గుమ్మడూరి లాస్య ప్రియ ఆహా ఆప్‌లో జరిగిన ఇండియన్ ఐడల్ సీజన్–2లో రెండో రన్నర్‌గా నిలిచి తన సత్తా చాటుకుంది. మొదటి నుంచి పట్టుదలతో తన సంగీత ప్రదర్శన చేస్తూ ప్రేక్షకులను అలరింపజేసింది. ప్రోగ్రాం జరుగుతున్న క్రమంలో మంత్రి హరీశ్‌రావు లాస్యప్రియకు తన ఆశీస్సులతో స్ఫూర్తినిచ్చారు. బాధ్యత, పట్టుదలతో లాస్య ప్రియ ఫైనల్‌కు చేరి సీజన్–2 రెండో రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు తన ట్విట్టర్ వేదికగా అభినందించారు. ఇండియన్ ఐడల్ తెలుగు 2023 సింగింగ్ కాంపిటీషన్‌లో రన్నరప్‌గా నిలిచిన సిద్దిపేట బిడ్డ లాస్య ప్రియకు అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తెలుగు సంగీతంలోని మాధుర్యాన్ని అద్భుతంగా ఆవిష్కరించిన గాయకులందరికీ గొప్ప భవిష్యత్ ఉండేలా దీవించాలని భగవంతుడిని వేడుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీసు కొలువుల భర్తీ.. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ పూర్తి

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో జరుగుతున్న కొలువుల భర్తీలో భాగంగా ఇటీవల వెల్లడైన ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీ తా లూకు ఫలితాలకు సంబంధించి కొందరు అభ్యర్థుల విన్నపం మేరకు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కూడా పూర్తయ్యింది, రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మొత్తం 1338 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వారికి సంబంధించిన ఈ ప్రక్రియను పోలీసు నియామక మండలి పూర్తిచేసి దీనికి సంబంధించిన ఫలితాలను సోమవారం విడుద ల చేసింది. కాగా పోలీసు కొలువుల భర్తీలో తుది అంకంగా జరిగే సర్టిఫికేట్ల పరిశీలన త్వరలోనే జరగనుందని నియామక మండలి తెలిపింది. ఇందుకోసం అభ్యర్థులకు ముందుగానే సమాచారం ఇస్తామని, ఈలోపు దరఖాస్తులో ఎడిటింగ్, మాడిఫైయింగ్ చేయాల్సి వుంటే అభ్యర్థులు దరఖాస్తు చేయాలని మండలి కోరింది. సర్టిఫికేట్ల ప రిశీలన తరువాత ఇటువంటి వాటికి ఆస్కారం వుండదని మండలి పేర్కొంది.



సమావేశంలో అభివాదం చేస్తున్న జెఎసి ప్రతినిధులు

# 'దళితబంధు'లో మాలలకు అన్యాయం

## మాల ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ జి.చెన్నయ్య

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో మాలలకు మాల సామాజిక భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించి, నిధులు విడుదల చేసి తక్షణమే పూర్తి చేయాలని అలాగే రెండోవిడత దళితబందులో మాలలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని మాల ప్రజాసంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో చైర్మన్ చెన్నయ్య అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో వర్కింగ్ చైర్మన్లు భూర్గుల వెంకటేశ్వర్లు, డాక్టర్ మంచాల లింగస్వామి, కరణం కిషన్, గద్ద శ్రీనివాస్, భాను ప్రకాశ్, పేరోజి మహేష్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చైర్మన్ చెన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మాల సామాజిక వర్గానికి చెందిన మేధావులు, విద్యార్థులు, యువత ,కవులు,కళాకారులు రచయితలు ,నాయకులు ముందు వరసలో ఉండి పోరాడారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కూడా తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడుతున్న మాలలకు హైదరాబాద్‌లో మాలసామాజిక భవనానికి తక్షణమే రెండెకరాల స్థలం, సరిపడా నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకుల మన్నె శ్రీధర్‌రావు, మేక వెంకన్న, జంగా శ్రీనివాస్, కోతి ఇందిరా, బంగి ఆనందరావు, గాజుల నాగరాజు, బైండ్ల శ్రీనివాస్, శశికాంత్, శివకుమార్, రామాంజనేయులు, రాకేష్, బాపనల్లి ప్రమోద్, గోకుల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, రామకృష్ణ, అంజి తదితరులు

# ఫీజుల రీయింబర్స్‌మెంట్ స్కీంను పునరుద్ధరించాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** ఇంజినీరింగ్, మెడిసిన్, పీజీ కోర్సులు చదివే బిసివిద్యార్థుల మొత్తం ఫీజుల రింబర్స్‌మెంట్ స్కీంను పునరుద్దరించాలని, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 5వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కాచిగూడలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ అధ్యక్షతన కార్య వర్గ సమావేశాన్ని నిర్వహించారు. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 2008లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోరాడి ఫీజుల రియింబర్స్‌మెంట్ స్కీంను సాధించుకున్నామని అప్పుడు కాలేజీ కోర్సులకు మొత్తం ఫీజులు చెల్లించే విధంగా ప్రభుత్వం జీవో 18ని జారీ చేసిందన్నారు. దాంతో 2013వరకు ఇంజినీరింగ్, మెడిసిన్, ఎంబిఏ, ఎంసిఏ, పిజి,డిగ్రీ తదితర కోర్సుల ఫీజులు ఎంతుంటే అంత ప్రభుత్వమే భరించేదన్నారు. బిసి విద్యార్థులు పెంచిన ఫీజులు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందిపడుతూ చదువులు మానేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం బిసి విద్యార్థులకు చెల్లించడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే పూర్తి ఫీజులు మంజూరు చేసి బిసివిద్యార్థులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, సతీష్, నీలవెంకటేష్, నర్సింహ్మా, నరేష్, నిఃల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరాతో వ్యవసాయం సుభిక్షం

- నాణ్యమైన విద్యుత్‌తో పరిశ్రమల్లో పెరిగిన ఉపాధి అవకాశాలు: మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 5, ప్రభాతవార్త:** విద్యుత్ కోతల నుండి నిరంతర విద్యుత్ అందించి వ్యవసాయ, పరిశ్రమల రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం వనపర్తిలో జరిగిన తెలంగాణ విద్యుత్ విజయోత్సవ వేడుకలు జిల్లా కలెక్టరేట్‌లో కలిసి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ ప్రభుత్వం అభివృద్ధి పథంలో నిలుస్తున్నదని, ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ కోతలతో రైతులు వినియో గదారులు అనేక సమస్యలు ఎదుర్కొనే వారని, ప్రస్తుతం నిరంతరం విద్యుత్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ద్వారా రైతులకు



జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

ప్రయోజనం చేకూరుతుందని మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్ ఉత్పత్తి సరఫరా, పంపిణీ వ్యవస్థలను విస్తరించడానికి ప్రభుత్వం రూ.97,321 కోట్లు ఖర్చు చేసిందన్నారు. గృహ, వాణిజ్య పరిశ్రమల రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నదని తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పరిశ్రమల అభివృద్ధితో పాటు ఉద్యోగ అవకాశాలు పెరిగాయని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం గృహ, వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు 24 గంటల విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయానికి ఉచితంగా కరెంటు సరఫరా అందిస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేశాఖలో 3.12 లక్షల ఉద్యోగాలు ఖాళీ

**దక్షిణ మధ్య రైల్వేలోనే 30వేల పోస్టులు..**

**భర్తీ చేయకపోవడంతో ఉద్యోగులపై పెరుగుతున్న ఒత్తిడి**

**ఉద్యోగాల భర్తీ కోరుతూ రైల్వే మంత్రికి వినోద్‌కుమార్ లేఖ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 5:** రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆయన లేఖ రాశారు. దేశంలో వ్యాప్తంగా రైల్వే శాఖలో 3.12 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఒక సౌత్ సెంట్రల్ రైల్వే కీలక విభాగాలలోనే 30వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఇతర విభాగాల్లో ఇంకా అనేక ఖాళీలు ఉంటాయని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. రైల్వే శాఖలో ఉద్యోగాల ఖాళీల వల్ల ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బందిపై పని ఒత్తిడి పెరుగుతోందని, దీని వల్ల పలు ప్రమాదాలు,అనర్థాలకు దారి తీస్తోందని వినోద్ అన్నారు. రైల్వే శాఖలో సౌత్ సెంట్రల్ రైల్వే ప్రయాణీకులు, సరకుల రవాణా ద్వారా అధిక ఆదాయం సమకూరుస్తు కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లతో పాటు కొంత భాగం కర్ణాటక, మహారాష్ట్రలతో సౌత్ సెంట్రల్ రైల్వే సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో కీలకమైన ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, టికెట్ కలెక్టర్స్,స్టేషన్ మాస్టర్స్,లోకో మోటీవ్ పైలట్స్,ట్రాక్ మెంటేనర్స్,టెక్నికల్ స్టాఫ్‌చ,ఇతర పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. నిరంతరంగా రైల్వే ట్రాక్స్‌ను, సిగ్నల్ లైటింగ్స్‌ను పర్యవేక్షణ చేసేందుకు తగిన స్థాయిలో సిబ్బంది లేని కారణంగా ప్రమాదాలకు చోటు కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చాలీ చాలని ఉద్యోగులు ఉన్న ప్రస్తుత తరుణంలో, ఉన్న సిబ్బందిపై పని ఒత్తిడి పెరుగుతోందని,దీంతో వారు మానసికంగా కృంగి పోతున్నారని తెలిపారు. రైల్వేశాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని నిరంతరం వృత్తి శిక్షణ శిబిరాలు నిర్వహిచాలని, ఉద్యోగులకు ఇన్సెంటివ్‌లు ఇచ్చి ప్రోత్సహించాలని, రైలు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రి వైష్ణవ్‌కు రాసిన లేఖలో వినోద్‌కుమార్ సూచించారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి పద్మశ్రీ కొలకలూరి

- మాజీ సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ
- ఇనాక్‌కు జీవనసాఫల్య పురస్కారం, స్వర్ణకంకణ ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 5, ప్రభాతవార్త:** పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ కవి, నవలాకారుడు, నాటక నాటిక రచయిత, కథా విమర్శకుడు, అనువాదకుడు, పరిశోధకుడు లాంటి ఎన్నో గొప్ప లక్షణాలు కలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి, తన భావాలను నిస్సంకోచంగా వెల్లడించేవారని, ఇలాంటి మహోన్నత వ్యక్తులు చాలా అరుదన్న భారతదేశ సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ఆయన నా అక్షరాలే నా ఆస్తులన్నారని, తన రచనలు తన కన్నీరుగా అభివర్ణించారంటే వెనుకవున్న ఆర్ధత, విస్పృహ, నిస్సహాయతలను గుర్తించవచ్చునన్నారు. ఇనాక్ జీవితానుభవాలను రంగరించి చేసిన రచనలు తెలుగువాడి జీవితాన్ని స్పృశిస్తాయన్నారు. అణగారిన నిరుపేద కుటుంబంలో పుట్టి ఆచార్య స్థాయికి ఎదిగిన ఇనాక్ వ్యక్తిత్వంగా కూడా సామాజిక, ఆర్థిక అసమానతలు, దుష్ప్రభావాలను అడుగడుగునా చవిచూశారన్నారు. ఇనాక్ రచనలు అస్పృశ్యగంగ, సర్కార్‌గడ్డి, ఊరుబావి కథానికలు అణగారిన వర్గాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని దళితుల అగచాట్లు కళ్లకుకట్టినట్లు కనిపిస్తాయని, ఆయన ఆశించిన ప్రజల మధ్య వివక్షణ రహితం ఫలించక నేటికీ కొనసాగుతుండడం సిగ్గుచేటని అభిప్రాయపడ్డారు. ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు జీవితసాఫల్య పురస్కారం, స్వర్ణకంకణ ప్రదానం చేయడం ఎంతో శ్లాఘనీయమని, ఎంతో సబబుగా ఉందని ఇనాక్‌కు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యాసంలో చైతన్య సాహితీమూర్తి పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్‌కి స్వర్ణకంకణ ప్రదానమంటే ఈ తెలుగునాట ఉన్న భావుకలకు భవ్యమైన దినమని, సాహితీమూర్తులందరికీ వసంతపు, శరత్ ఋుతువు రాకతో సమానమని అభిప్రాయపడ్డారు. ఎంతో కష్టపడి పైకివచ్చి చదువుకొని, తానొక విద్యావంతుడై, కవి, భావకుడై, రచయిత అయి, సాహిత్యమూర్తయి ఎంతోమంది విద్యార్థులతోపాటు తన కుటుంబానంతటిని సాహితీ సేద్యం చేయిస్తున్న మహనీయుడు ఇనాక్ అని కొనియాడారు. ఆయన వివిధరంగాల్లో నిష్ణాతులైన వారికి తన కుటుంబ పెద్దల పేరుమీద పురస్కారాలు అందించడం హర్షదాయకమని అన్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సోమవారం రాత్రి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతదేశ సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ



కొలుకలూరి ఇనాక్‌కు జీవనసాఫల్య పురస్కారం, స్వర్ణకంకణ ప్రదానం చేస్తున్న జస్టిస్ ఎన్.వి.రమణ, కె.వి.రమణాచారి, సారిపల్లి, బుద్ధప్రసాద్ తదితరులు

సభాప్రారంభకుడు సారిపల్లి కొండలరావు, విశిష్ట అతిథులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్, ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి పరీక్షా విభాగం పీఠాధిపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, నిర్వాహక సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, సమైక్య ఏపి పూర్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు తదితరులతో కలిసి ప్రముఖ సాహిత్యవేత్త, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్‌ను ఘనంగా సత్కరించి జీవన సాఫల్యం పురస్కారం, స్వర్ణకంకణ ప్రదానం చేశారు. అనంతరం మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఇనాక్ తెలుగు సాహిత్యంలో అన్ని పార్శ్వాలను స్పృశించారని, అన్ని ప్రక్రియల్లో తన అద్వితీయ ప్రతిభను కనబరిచారని, ఆయనకు మరిన్ని సత్కారాలు, గుర్తింపులు రావాలని కోరుకున్నారు. తదుపరి మాధవరావు, ఓలేటి తదితరులు ప్రసంగించారు. సభకుముందు వర్ధమాన గాయకులచే స్వర్ణయుగ సినీసంగీత సంబరం విచ్చేసిన అశేష ప్రేక్షకులు, ఔత్సాహికులను ఎంతగానో అలరించి సినీసంగీత లోకంలో విహారింపజేశాయి.

# అంబేద్కర్ విగ్రహం ముందు ఉద్యమ కళాకారుల భిక్షాటన

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త :** ఉద్యమంలో కాళ్లకు గజ్జలు కట్టి ఆడిపాడిన తమను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు వినూత్న నిరసనకు దిగారు. ట్యాంక్‌బండ్‌పై ఉన్న 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహం ముందు పాటలు పాడి, భిక్షాటన చేశారు. ఉద్యమంలో పాల్గొన్న నిజమైన కళాకారులకు కాకుండా తెలంగాన సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ తమ అనుచరులకు ఉద్యోగాలు ఇప్పించుకున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లినా ఆయన తమను పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం వస్తుందని గత ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్నామని, కుటుంబ పోషణ కూడా భారమైందని ఉద్యమ కళాకారులు కన్నీరు పెట్టుకున్నారు. ఇప్పుడైనా ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవ తీసుకొని మిగిలిన 350 మంది ఉన్న కళాకారులకు ఉద్యోగాలు కేటాయించాలని వారు వేడుకున్నారు. లేనిపక్షంలో ఏ పాటతో అయితే స్వరాష్ట్రం సాధించుకున్నామో..అదే పాటతో బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పాటలు పాడి తగిన గుణపాఠం చెబుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నిత్య కోతల నుంచి నిరంతర వెలుగులు

## దేశంలోనే రికార్డ్ స్థాయిలో రాష్ట్రంలో విద్యుత్ సరఫరా

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 6, ప్రభాతవార్త:** నిత్య కోతల నుంచి నిరంతర వెలుగులు అందిస్తూ రాష్ట్రంలో విద్యుత్ ప్రస్థానం విజయవంతంగా కొనసాగుతోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల విద్యుత్ ప్రగతి వేడుకల్లో వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే రికార్డు స్థాయిలో తెలంగాణలో విద్యుత్ సరఫరా జరుగుతోందని తెలిపారు. గృహ, వాణిజ్య, పరిశ్రమలు, వ్యవసాయం సహా అన్ని రంగాలకు 24 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని ఇది తెలంగాణ సాధించిన ఘనత అన్నారు. సమైక్య రాష్ట్రంలో విద్యుత్ నిర్లక్ష్యానికి గురైందని తెలంగాణ వచ్చాక అనేక విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నిర్మించి ఎంతో పురోగతి సాదించామని తెలిపారు. కొత్తగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సబ్ స్టేషన్‌లు, కొత్త



సమావేశంలో మాట్లాడుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్

లైన్‌లు నిర్మించడంతో రాష్ట్ర తలసరి విద్యుత్ వినియోగం 2140 యూనిట్లకు చేరిందని ఇది జాతీయ సగటు 1255 కంటే 70 శాతం అధికమని వివరించారు. సోలార్ పవర్ జనరేషన్‌లో దేశంలోని అగ్రగామి రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ఒకటని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థలను విస్తరించడానికి, పటిష్టం చేయడానికి కోట్లాది రూపాయలు వెచ్చించినట్లు పెర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి లాంటి బహుళ ఎత్తిపోథల ప్రాజెక్ట్‌ల విద్యుత్ డిమాండ్ మేరకు 6,436 మెగావాట్ల విద్యుత్ సరఫరా వ్యవస్థను నిర్మించడమే కాకుండ నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్ట్‌లకు అవసరమైన డిమాండ్ కోసం 6,454 మెగవాట్ల విద్యుత్ సరఫరా వ్యవస్థల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి రక్షణకు అందరం మొక్కలు నాటాలి

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోకాపేట్‌లో మొక్కలు నాటిన సిఎం కెసిఆర్

**హైదరాబాద్ (నార్సింగి), జూన్ 5, ప్రభాతవార్త :** సృష్టి మనుగడకు మూలమైన ప్రకృతిని పది కాలాల పాటు కాపాడుకున్నప్పుడే భావి తరాలు సుఖ సంతోషాలతో ఉంటాయని, అందుకే మనమందరం మొక్కలు నాటుదామని సీఎం కేసీఆర్ పిలుపు నిచ్చారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని కోకాపేటలోని హెచ్ ఎండిఏ లే అవుట్ నియోపోలీస్‌లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఫౌండర్, ఎంపి సంతోష్ కుమార్, అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాకర్‌లు అందించిన మొక్కను సీఎం కేసీఆర్ నాటారు. తెల్లాపూర్ హెచ ఎండిఏ నర్సరీలో పెంచిన మూడేళ్ల వయసున్న 7.5అడుగులున్న 'పొన్న' మొక్కను నాటి వర్మీ కంపోస్టు ఎరువును వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పచ్చదనంను పెంచడం, పర్యావరణ పరిరక్షణలను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. మానవులు చేసిన తప్పిదాల వల్లనే నేడు పంచ భూతాల్లో భాగమైన నీరు, ప్రాణ వాయువులను కొనే దుస్థితి దాపురించిందన్నారు. ప్రకృతిని మనం కాపాడుకుంటే ప్రకృతి మనలను కాపాడుకుంటుందన్నారు. తెలంగాణలో హరితహారం ద్వారా నాటిన మొక్కల వలన నేడు పచ్చదనం పెరిగి జీవ వైవిధ్యం పరిఢవిల్లుతుందన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత 7.7శాతం అడవులు పెరిగాయని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడించిందన్నారు. సోలార్ పవర్ ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రెండో స్థానలో ఉందన్నారు. హరితహారం ద్వారా 273.కోట్ల మొక్కలు నాటడం ప్రపంచంలోనే అతిపెద్ద మానవ ప్రయత్నంగా రికార్డులకెక్కడం, సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదికలో పర్యావరణ పరిరక్షణలో తెలంగాణకు ప్రథమ స్థానం దక్కడం వంటి విజయాలన్నీ పర్యావరణ పరిరక్షణ పట్ల మనకున్న నిబద్ధతతకు నిదర్శనమన్నారు. పర్యావరణహిత రాష్ట్రాన్ని ఆవిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి కేశవరావ్, మంత్రులు సబితారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, హెచ్‌ఎండిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ పర్యావరణ దినోత్సం సందర్భంగా కోకాపేట్‌లో మొక్కలు నాటుతున్న సిఎం కెసిఆర్

# దొంగతనమా? సిబ్బంది చేతివాటమా?

## సహకార బ్యాంక్‌లో 8 లక్షల నగదు మాయం

## వివరాలు సేకరించిన క్లూస్ టీం.. విచారిస్తున్న పోలీసులు

**గరిడేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త :** మండలంలోని కీతవారిగూడెంలో సహకారబ్యాంక్‌లో క్యాష్ కౌంటర్‌లో ఉన్న సుమారు 8లక్షల రూపాయల బెండల్ మాయమైంది.బ్యాంక్ వెనుక గదిలో ఉన్న కిటికి చువ్వలు తొలగించి ఉన్నాయి. దీంతో గుర్తుతెలయని వ్యక్తి దొంగతనానికి పాల్పడ్డట్లు భావిస్తున్నారు. శనివారం సాయంత్రం బ్యాంక్ క్యాషియర్ లాకర్ నుంచి తెచ్చిన 8లక్షల రూపాయలు క్యాష్ కౌంటర్‌లో ఉంచి బ్యాంక్‌కు తాళాలు వేసి వెళ్లిపోయారు. ఆదివారం సెలవు కావటంతో బ్యాంక్ తీయలేదు. సోమవారం ఉదయం బ్యాంక్ తెరిచి చూడగా





సహకారబ్యాంక్ కార్యాలయం

క్యాష్ కౌంటర్ ఓపెన్ చేసి ఉండటంతో గమనించిన క్యాషియర్ బ్యాంక్ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు.తెరిచి ఉంచిన క్యాష్ కౌంటర్ నుంచి 8లక్షల రూపాయల బెండల్ ఒకటి మాయమైంది. ఇతర సొరుగులలో ఉన్న రెండువేల రూపాయల నోట్లు, 5వందల రూపాయల నోట్లు అలాగే ఉన్నాయి. ఇవి కూడా సుమారు లక్షకు పైగా ఉన్నాయి. కాని దొంగతనానికి పాల్పడిన వ్యక్తి కేవలం 8లక్షల రూపాయల బెండల్ మాత్రమే తీసుకె ళ్లడం పలు అనుమానాలకు తావిస్తుంది. కిటికి తలుపులు కూడా వేయకపోవడంతో అడ్డంగా ఉన్న చువ్వలను తొలగించి దానిలోంచి వచ్చినట్లుగా ఆనవాల్లు ఉన్నా యి. అయితే కిటికి చువ్వలు తొలగించిన సమయంలో గొడలకు, కిటికి చెక్కలకు ఎలాంటి గీతలుకాని దెబ్బలుగాని కనిపించకపోవడం కూడా అనుమానాలకు తావిస్తున్నాయి. శనివారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం బ్యాంక్‌కు తాళాలువేసి వెళ్లిపోయారు. అయితే భద్రత కలిగివున్న లాకర్ నుంచి 8లక్షల రూపాయలు సాదారణంగా ఉపయోగించే క్యాష్ కౌంటర్‌కి ఎందుకు తీసుకొచ్చినట్లు.? క్యాష్ తీసుకురావడానికి కారణాలు తెలియాల్సివుంది. క్లూస్‌టీం వివరాలు సేకరించింది.

**సిసి కెమెరాలు లేవు**

సహకార బ్యాంక్ రైతులతో నగదు లావాదేవిలు నిర్వహిస్తున్నప్పటికి బ్యాంక్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయలేదు. బడ్జెట్ లేకపోవడంతో సిసి కెమెరాలు ఏర్పాటుచేయలేదని బ్యాంక్ సిబ్బంది పేర్కొనడం గమనార్హం. ఈవిషయంపై గరిడేపల్లి ఎస్ ఐ వెంకటరెడ్డిని వివరణ కోరగా బ్యాంక్‌లో 8లక్షలు మాయమైన విషయం వాస్తవమేనని తెలిపారు. ఈసంఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నామని, సంఘటనపై పలు అనుమానాలున్నాయని వివిధ కోణాల్లో విచారణ జరుపుతన్నట్లు తెలిపారు. గతంలో పలుసార్లు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించినపట్టికి సిసి కెమెరాలు పెట్టలేదని తెలిపారు.

# విద్యుదాఘాతంతో 32 గొర్రెలు మృతి

## 3లక్షల 50 వేల నష్టం

**నర్సాపూర్, జూన్ 5, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో 32 గొర్రెలు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ పట్టణంలోని జగన్నాథరావు కాలనీలోని గొర్రెల షెడ్ లో సోమవారం చోటు చేసుకుంది. ఈసంఘటన వివరాలు బాధితుడి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నర్సాపూర్‌కు చెందిన ఎద్దుపెద్ద మల్లేష్ యాదవ్ 2 వందల గొర్రెలను మేత మేపుతూ రాత్రి కాగా నే నర్సాపూర్‌లోని జగన్నాథ రావు కాలనీలో గల గొర్రెల షెడ్ లో ఉంచుతాడని తెలిపారు. కాగా గత రాత్రి ప్రమాద వశాత్తున విధ్యుత్ షాక్ తగిలి ఫెడ్ లో ఉన్న 32 గొర్రెలు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి.ఈ 32 గొర్రెలు మృతి చెందడంతో బాధితుడు పెద్ద మల్లేష్‌యాదవ్ కు సుమారు 3 లక్షల 50 వేలు నష్టం కలిగింది. దీంతో బాధితుడు 3 లక్షల 50 వేల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు నర్సాపూర్ పశుసంవర్ధక శాఖ ఏడి జనార్ధన్‌రావు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన గొర్రెలను పరిశీలించి పరీక్షలు నిర్వహించి పంచనామా చేశారు. విధ్యుత్ షాక్ తగిలి ఈ గొర్రెలు మృత్యువాత పడ్డాయని ఆయన నిర్ధారించారు.



# 9న హైదరాబాద్‌లో పెళ్లి రిసెప్షన్

హీరో శర్వానంద్, రక్షిత వివాహం చేసుకున్నారు.. జైపూర్‌లోని లీలాప్యాలెస్‌లో వీరి వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.. పెళ్లి వేడుకలు రెండు రోజుల ముందు జూన్ 2న మెహందీ, సంగీత్, హల్దీ ఈవెంట్‌తో ప్రారంభమైన సంగతి తెలిసిందే.. తాజాగా జైపూర్‌లోని లీలా ప్యాలెస్‌లో విక్రమ్ ఆదిత్య బాల్‌రూమ్‌లో పెళ్లికొడుకు వేడుక వైభవంగా జరిగింది.. ఈవేడుకకు మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, సిద్ధార్థ్,ఆదితిరావు హైదరీ, యూవీ క్రియేషన్స్ వంశీ, విక్రమ్, పింక్ షేర్వాని, రక్షిత సిల్వర్ క్రీమ్ కలర్ చీరను ధరించారు. జూన్ 9న హైదరాబాద్‌లో శర్వానంద్, రక్షిత పెళ్లి రిసెప్షన్ గ్రాండ్‌గా నిర్వహించనున్నారు.

# 'నటసింహ' డ్రీమ్ ప్రాజెక్టు

నటసింహ నందమూరి బాలకృష్ణతాజాగా ఓ కార్యక్రమలో తన డ్రీమ్‌రోల్ పాత్ర గురించి ప్రస్తావిం చారు. ఆయనకు 'చెంఘీజ్ ఖాన్' పాత్రలో నటించాలనే కోరిక ఉందట. కాగా బాలయ్య ఇమేజ్‌కు తగ్గట్టుగా చెంఘీజ్ ఖాన్ బయోపిక్ స్క్రిప్టును రెడీ చేస్తున్నారని సమాచారం.. తెలుగు ప్రేక్షకులకు చెంఘీజ్‌ఖాన్ గురించి పెద్దగా తెలియదు. .కానుక కల్పిత స్క్రీన్‌ప్లేను కూడ జోడించి ఒక కమర్షియల్ సినిమాగా రూపొందించే విధంగా స్క్రిప్టు పనులు జరుగుతున్నాయని తెలిసింది.. ఇదిలా ఉండగా, మంగోల్ సామ్రాజ్య వ్యవస్థాపకుడు అయిన చెంఘీజ్ ఖాన్ చరిత్రలో నిలిచిపోయే ఎన్నో కార్యక్రమాలు చేశారు. ఇప్పటికే ఒక ప్రముఖ దర్శకుడు ఈ బాధ్యతను తీసుకున్నట్టు తెలిసింది. నిర్మాతకోనేరు సత్యనారాయణ ఈచిత్రాన్ని తీసుకురాబోతున్నారు..



# 'తెలుగు ఇండియన్ ఐడల్ 2' విన్నర్

ప్రముఖ ఓటిటి ఆహా... తెలుగు ఇండియన్ ఐడల్2 కార్యక్రమాల ద్వారా ప్రేక్షకులను అలరి స్తోంది.. ఇందులోఎంతోమంది తమప్రతిభను కనబర్చారు. ఆహా అందిస్తున్న సంగీత మహోత్సవం గొప్పముగింపుతో పూర్తయింది.. 2సీజన్ ఫినాలేకి ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ షోకు న్యాయనిర్ణేతలుగా





సంగీత దర్శకుడు తమన్, సింగ ర్స్ కార్తీక్, గీతామాధురితోపాటు మేమచంద్ర పాల్గొన్నారు. 10000కు పైగా ఆడిషన్స్‌లో పాల్గొనానరు. ఇందులో నుంచి 12 మంది టైటిల్ గెలుచుకోవటానికి పోటీ పడ్డారు.. కొన్నివా రాలపాటు ఈ సింగర్స్ మధ్య గొప్ప పోటీ నెలకొంది. చివరగా 5గురు ఫైనల్‌లోకి అడుగు పెట్టారు.. ఫైనల్ పోటీలో విశాఖకుచెందిన సౌజన్య విజేతగా నిలిచింది. జయరామ్, లాస్యప్రియ ఫస్ట్, సెకండ్‌గా రన్నరప్‌లుగా నిలిచారు. ఈసందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడారు.. ఇందులో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందన్నారు. సంగీతంపై మరింత ప్రేమ పెరిగిందన్నారు.. ఈ షో తనకెంతోప్రత్యేకమన్నారు. సౌజన్యకు అభినందనలు అని తెలిపారు. విజేత సౌజన్య మాట్లా డుతూ,ఆహా... తెలుగు ఇండియన్2లోవిజేతగా నిలవటం, అల్లు అర్జున్‌గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవటం మర్చిపోలేనిదని అన్నారు. ఆహాకు థాంక్స్ అన్నారు.

# 'తెలంగాణ త్యాగధనులు' వెబ్‌సిరీస్

తెలంగాణ త్యాగధనులు పేరిట వెబ్‌సిరీస్‌ను తాజాగా ప్రారంభించారు. ఇదే కార్యక్రమంలో గీతావిష్కరణ కూడ నిర్వహించారు.. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమలో ఎఫ్‌డిసి చైర్మన్ కూర్మాచలం, దర్శకుడు రేలంగి నరసింహారావు, నటి రోజారమణి, నిర్మాత రాజ్ కందుకూరి, వకుళా భరణం కృష్ణమోహన్, తుమ్మపల్లి రామసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. విజన్ వివికె ఫిలిమ్స్ ప్రొడక్షన్ నెం1గా రూపుదిద్దుకుంటున్న ఈపీరియాడిక్ వెబ్‌సిరీస్




ప్రముఖుల సమక్షంలో లాంచ్ అయ్యింది.. నాగబాల సురేష్‌కుమార్ దర్శకత్వం వహిస్తు న్నారు.. ప్రముఖ పారిశ్రామికవేత్త విజన్ వివికె హౌసింగ్ ఇండియా. ప్రై.లి. అధినేత వి.విజయ్ కుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ఈ వెబ్‌సిరీస్‌తోపాటు 'వందనం వందనం తెలంగాణ త్యాగ ధనులకు ఇదే వందనం' గీతాన్ని సీనియర్ నటి రోజారమణి ఆవిష్కరించారు.. కూర్మాచలం చేతలమీదుగానిర్మాత వి.విజయ్‌కుమార్‌కు క్లాప అందించటంతో షూటింగ్ ప్రారంభమైంది. కార్యక్రమంలో దినేష్ చౌదరి, సంగీత దర్శకుడు ఖుద్దూస్, గేయరచయిత వెనిగళ్ల రాంబాబు, నిర్మాత వి.విజయ్‌కుమార్,నాగబాల సురేష్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు.

# 'సర్కిల్' టీజర్ రిలీజ్

ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు నీలకంఠ తాజాగా మరొక ఇంట్రెస్టింగ్ సినిమాతో రాబోతున్నారు. గతంలో షో అనే ఫీచర్‌ఫిల్మ్‌తోరెండు జాతీయ అవార్డులు అందుకున్నారు.. అలాగే విరోధి , షో చిత్రాలకు ఇండియన్ పనోరమ లోకూడ సెలక్ట్ అయ్యారు.. ఆ తర్వాత మిస్సమ్మ, సదా మీ సేవలోవంటి చిత్రాలతో ఆకట్టుకున్నారు.. కొంత గ్యాప్ తర్వాత ఇపుడు సర్కిల్ అనే చిత్రంతో వస్తున్నారు. ఈచిత్రం టైటిల్, మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది..టీజర్‌ను తాజాగా



విడుదల చేసింది యూనిట్.,.ఈసందర్భంగా నీలకంఠ మాట్లాడారు..సర్కిల్ ఆఫ్ లైఫ్, సర్కిల్ ఆఫ్ డెత్, సర్కిల్ ఆఫ్ ఫేట్ అని మనకి పోస్టర్ డిజైన్‌లోకన్పిస్తాయని, ఈ మూడిటి కలయిక గురించి చెప్పేదే ఈచిత్రమన్నారు.. తన జీవితంలో జరిగినకొన్ని సంఘటనల కారణంగా హీరో పాత్ర ఒక సర్కిల్‌లోకి లాగబడతాడని, ఎవరు శత్రువు ఎవరుమిత్రుడు అని తెలుసుకోలేని సందిగ్ధంలో పడతాడని, ఈ ప్రాబ్లమ్స్‌ను దాటుకుని తను బయటకు రాగలిగాడా? లేదా? అనేది సినిమా కథలో ఎమోషన్స్‌ని చాలా సరికొత్తగా చూపించామన్నారు.కార్యక్రమంలో హీరో సాయి రోనక్, బాబా భాస్కర్, నిర్మాత శరత్ చంద్ర మాట్లాడారు.. అరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై త్వరలో ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోంది..

# సిద్ధు 'టిల్లు స్క్వేర్' రిలీజ్ డేట్

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కలిసి భారీ బడ్జెట్ చిత్రాలతోపాటు యువతరం మెచ్చే కథాబలమున్న మీడియం బడ్జెట్ చిత్రాలను కూడ నిర్మిస్తున్నాయి.. ఇపుడు నిర్మాతలు నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా 'టిల్లు స్క్వేర్' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. శ్రీకరస్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. సిద్ధు ఈసారి రెట్టింపు వినోదాన్ని పంచటానికి స్టార్ నటి అనుపమ పరమశ్వరన్ తోడయ్యారు. ఈ ఏడాది సెప్టెంబర్ 15న విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధు, అనుపమ పరమేశ్వరన్‌ల రొమాంటిక్ పో స్టర్‌ను మేకర్స్ విడుదల చేశా రు.. ఈచిత్రం మొదటి భాగాన్ని మంచి రెట్టింపు వినో దాన్ని, థ్రిల్‌ను అంది స్తుందని యూనిట్ పేర్కొంది..



మల్లిక్ రామ్ ఈచిత్రా నికి దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే ఈచిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈచిత్రానికి రామ్ మిరియాల, శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



న్యూ ఫొటో షూట్ ప్రియాప్రకాష్ వారియర్

# డాడీతో బ్యూటీ సిస్టర్స్



'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి నటవారసురాళ్లు జాన్వీకపూర్, ఖుషి కపూర్ ఇద్దరూ సోషల్ మీడియాలో తమహవా చాటుకుంటు న్నారనే సంగతి తెలిసిందే.. .జాన్వీ హీరోయిన్‌గా వరుస సినిమాల్లో నటిసు ఉండగా, ఖుషి ఇటీవలే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. వీరిద్దరూ నిత్యం తమ హాట్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటారు. తాజాగా తండ్రితో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చారు. అక్క చెల్లెళ్లు ఇదర్దూ తండ్రి బోనీకపూర్‌తో కలిసి ఫొటోలు ఫోజులు ఇవ్వటంతో అవి కాస్తా వైరల్ అయ్యాయి.. అ ముద్దు గుమ్మల కెరీర్ విషయానికొస్తే.. జాన్వీ తాజాగా ఎన్టీఆర్‌కు జోడీగా తెలుగులో 'దేవర' చిత్రంలోనటిస్తోంది.. ఖుషి కపూర్ గతంలోచేసిన మూవీస్ సౌత్‌లో పెద్దగా కన్పించలేదు.. ఈమె కూడ అక్కదారిలోనే సౌత్‌లో కూడ ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతోందనే టాక్ విన్పిస్తోంది..

# శివ కందుకూరి 'మనుచరిత్ర' గీతం



యంగ్ హీరో శివ కందుకూరి హీరోగా తెరకెక్కిన యూనిక్ ఇంటెన్స్ లవ్ స్టోరీ 'మనుచరిత్ర'.. ఈచిత్రంలో శివ సరసన మేఘా ఆకాష్ , ప్రగతి శ్రీవాస్తవ్ హీరోయిన్లుగా నటించారు. భరత్ పెదగాని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రొద్దుటూరు టాకీస్ పతాకంపై ఎన్.శ్రీని వాసరెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. గతంలో విడుదల చేసిన టీజర్ శజివ కందుకూరిని ఫెరోషియస్ అవతార్‌లో ప్రజెంట్ చేసి క్యూరియాసిటీని పెంచింది.. తాజాగా ఈచిత్రం నుంచి ఇపుడే పరిచయమే పాటను హీరోయిన్ సంయుక్త మీనన్ లాంచ్ చేశారు.. గోపీసుందర్ సంగీతం అందించారు. మెలొడీగా కంపోజ్ చేశారు. ఈపాటకు ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ సాహిత్యం అందించారు.. ఆర్మాన్ మాలిక్ ఆలపించారు.. ఈచిత్రానికి రాహుల్ శ్రీవాత్సవన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు.. జూన్ 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'సైతాన్' వెబ్‌సిరీస్ ట్రైలర్

ప్రముఖ దర్శకుడు మహి.వి.రాఘవ్ తెరకెక్కిస్తున్న క్రైమ్ డ్రామా వెబ్‌సిరీస్ 'సైతాన్'..వన్నులో వణుకు పుట్టించే క్రైమ్, వయలెన్స్ అంశాలతోదర్శకుడు ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. తాజాగా ఈ వెబ్‌సిరీస్ ట్రైలర్‌లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. మీరు దీన్ని నేరం అని అంటే ..వాళ్లు మనుగడ కోసం అని అంటారు.. అనే థీమ్‌లో సైతాన్ సాగుతుందని అన్నారు. థీమ్‌కి తగ్గట్టుగానే ట్రైలర్ కూడ ఉందన్నారు.. ఎలాంటి పరిస్థితుల్లో తమ మనుగడ కోసం క్రైమ్స్ మొదటి పెట్టింది అనేది ఈచిత్ర కథ అన్నారు. ఇందులో రిషి., షెల్లీ, దేవియాని తదితరులు నటించారు.. ట్రైలర్ లాంచ్ సందర్భంగా దర్శకుడు మహి.వి.రాఘవ్ మాట్లాడారు.. సైతాన్ అనేది క్రైమ్ అన్నారు.. ఇంతకు ముందు మేం డిస్నీప్లస్‌స్టార్ కోసం సేవ్‌ది టైగర్స్ కోసం పనిచేశామన్నారు. సైతాన్ అనేది కంప్లీట్‌గా డిఫరెంట్ మూవీ అన్నారు.. వెబ్‌సిరీస్‌ను ఇష్టపడే వారికోసం టార్గెట్ చేసి తెరకెక్కించామని తెలిపారు. ప్రధానపాత్రలో నటించిన రిషి మాట్లాడుతూ, నాకు తెలుగులో ఇదే తొలి ప్రాజెక్టు అన్నారు. నేను నటించిన కవుల్దారి సినిమా తెలుగులో రీమేక్ అయ్యిందన్నారు. నాకు తెలుగు ఇండస్ట్రీతో స్పెషల్ రిలేషన్ ఉందన్నారు.. నాకు ఈసిరీస్‌లో స్ట్రాంగ్ రోల్ ఇచ్చిన మహిగారికి థాంక్స్ అన్నారు. ప్రతి ఒక్క క్యారెక్టర్‌ను ఆయన అన్ని కోణాల్లో ఇంటెన్స్‌గా చూపించారన్నారు. సైతాన్ సిరీస్ ఇంటెన్స్‌గా , హార్డ్ హిట్టింగ్‌గా ఉంటుందన్నారు. నటి దేవియాని మాట్లాడుతూ, జూన్15 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో సైతాన్‌ను చూసి మమ్మల్ని ప్రోత్సహించండి అని అన్నారు.



# యాక్షన్,న్యూఏజ్ లవ్ స్టోరీ 'టక్కర్' : సిద్ధార్థ

నువ్వొస్తానంటే నేనొద్దంటానా.. బొమ్మరిల్లువంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్న చార్మింగ్ హీరో సిద్ధార్థ్ నటించిన లేటెస్ట్ మూవీ టక్కర్... ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్తాగా వ్యవహరిస్తున్నారు. ఈసినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటించింది. ఈ ఏడాది జూన్ 9న ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్‌ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్, తరుణ్ భాస్కర్, వెంకటేష్, ప్రముఖ నిర్మాత సురేష్‌బాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా లెజెండరీ ప్రొడ్యూసర్




సురేష్‌బాబు మాట్లాడారు.. సిద్ధార్థ్ తనకు చాలా కాలం నుంచి ఫ్రెండ్ అన్నారు.. ఈసినిమా మంచి హిట్ అవ్వాలని కోరుకుంటు న్నానని అన్నారు.హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ, ఈచిత్రం ఈనెల 9న విడుదల అవుతుందని అన్నారు. ఈసినిమాను మంచి స్కేల్‌లో తీశారన్నారు.. ఇది ఒక యాక్షన్‌ఫిల్మ్ అన్నారు. ఈచిత్రం స్టోరీలో మధ్యలో ఒక న్యూఏజ్ లవ్‌స్టోరీని చూపించారని అన్నారు. ఈ సినిమాలో లవర్‌బాయ్ రగ్గ్‌డ్‌గా ఉంటే ఎలా ఉంటుందో చూపించారన్నారు.. నాకు సురేష్‌బాబు, వెంకటేష్‌గార్లు ఇచ్చిన ప్రోత్సాహం మరువ లేనిదన్నారు..సురేష్‌బాబుగారు ఈవేడుకకు వచ్చినందుకు ధన్యవాదాలు అన్నారు.. ఈచిత్రం ప్రేక్షకు లను 100శాతం అలరిస్తుందన్నారు. త్వరలోనే సినిమాను రెడీ చేసి మీ ముందుకు వస్తున్నా మన్నారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్, దర్శకుడు కార్తీక్‌జి.క్రిష్, హీరోయిన్ దివ్యాంశకౌశిక్, ప్రముఖ నిర్మాత టిజీ విశ్వప్రసాద్, నిర్మాత అభిషేక్ అగర్వాల్ తదితరులుమాట్లాడారు. టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, నేను అమెరికాలో పదేళ్లు నుంచి ఉంటున్నానని, సినిమాలు డివిడిలో చూడట ం దగ్గర నుంచి థియేటర్‌లోనేను చూసిన మొదటి సినిమా బొమ్మరిల్లు అన ఆనరు. .అప్పటి నుంచి సినిమాలను థియేటర్లలో చూడటం అలవాటైందన్నారు. ఇపుడు అంతా పాన్ ఇండియా ఎలా నడుస్తోంది.. మేం సుభాన్‌గారితో కలిసి త్వరలో తెలుగులోసినిమా నిర్మించబోతున్నామని అన్నారు.

**హాస్య ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్ర వేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్ స్టాపబుల్'.. బిగ్‌బాస్ విన్నర్‌విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటించారు.. ఈచిత్రంలో నక్షత్ర, ఆక్సాఖాన్ హీరోయిన్లుగా నటించారు. ఏ2బి ఇండియా ప్రొడక్షన్‌లో భరత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూన్9న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు డైమండ్ బాబు మీడియాతో మాట్లాడారు . ఆయన మాటల్లోనే..**

# ఇకపై నవ్వించే సినిమాలే నా నుండి వస్తాయి

ప్రతి రచయిత, దర్శకుడికి వారి బలం ఏమిటని చెక్ చేసుకోవటానికి కొంత సమయం పడుతుంది.. నేను చెక్ చేసుకున్న విషయం ఏంటంటే.. నేను రాసిన పిల్లా నువ్వులేనిజీవితం.. సీమశాస్త్రి, ఈడోరకం ఆడోరకం, లాంటి నవ్వించిన సినిమాలే నాకు పేరు తెచ్చారు. దర్శకుడిగా మారిన తర్వాత ప్రయోగాలు చేశాను.. ఫలితాలు ఆశించినట్టుగా రాలేదు.. ఇకపై నా నుంచి ప్రతి ఏడాది ఒక నవ్వించే సినిమా కచ్చితంగా ఉంటుంది.. ఇకపై నవ్వించే సినిమాలే నా నుంచి వస్తాయి.. ఒక వేళ ప్రయోగాలు చేయాలనుకుంటే కనుక ఓటిటిలో చేస్తాను.యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లతో పోల్చుకుంటే కామెడీసినిమా చేయటం కష్టం.. కామెడీ అనేది ఒక స్వీట్ లాంటిది.. అది ఎక్కువ పెట్టినా, తక్కువ పెట్టినా సమస్యే... అందుకే ఆ పనిని తీసుకోవటానికి కొందరు వెనుకా ముందు ఆలోచిస్తుంటారు.. రచయితగా నాకు మంచి తెచ్చింది కామెడీనే. ఇకపై దర్శకుడిగా కామెడీ సినిమాలు చేయాలను కుంటు న్నాను.. అన్‌స్టాపబుల్ పోస్టర్ నిండా హాస్యనటులుకన్పిస్తారు. దాదాపుఇండస్ట్రీలోని హాస్యనటులందరినీ పెట్టి రెండు గంటలపాటు నవ్విం చాలనే కృతనిశ్చయంతో తీసిన సినిమా ఇది.. అలాగే నిర్మాత రజిత్‌రావు సినిమాపై ఒక ప్యాషన్ ఉన్న ప్రొడ్యూసర్.. ఈచిత్రం ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉండాలనే మంచి ఉద్దేశ్యంతో ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు.. సినిమాలో



బ్రహ్మానందంగారు లేని లోటు మొన్న ఆయన ట్రైలర్ లాంచ్ చేయటంతో సరిపోయింది. ఈచిత్రంలో మంచి కాన్సెప్ట్ ఉంది.. అది ఏమిటనేది ఇపుడే చెప్పకూడదు.. ఈ సినిమా చూసిన తర్వాత మంచి స్క్రీన్‌ప్లే ఉందని అందరూ అభిమానింపేలా ఉంటుంది.. ఇందులో ప్రతిపాత్ర కథతో ముడిపడే ఉంటుంది. ప్రతి మనిషికి కెప్టెన్‌గా ఉండటం ఇష్టం..అందుకే దర్శకుడైతే మనం అనుకున్నది తీయొచ్చు.. అందుకే దర్శకత్వం వైపు వెళ్లాల్సి వచ్చింది.. ఇందులో రిస్కులు కూడ ఉంటాయి.. అయితే నాకు ఆత్మవిశ్వాసం ఉంది. నేను రెండు వేల నోటు కాదు.. వంద నోటు చిన్నదైనప్పటికీ ఎపడూ చలామణిలోనే ఉంటుంది.. ఇలా నన్ను నేను మోటివేట్ చేసుకుంటాను.. రచయితగా ఎలా అయితే నవ్వించానో దర్శకుడిగా కూడ నవ్వించే సినిమాలే చేస్తాను. సింగీతం శ్రీనివాస్‌గారు నాకు ఆదర్శం.. ఆయనలా వయసు వచ్చేవరకు నవ్వించాలనే నిర్ణయించుకున్నాను.. చివరి వరకూ డైరెక్టు చేయాలనే ఉంది. .నాకు సినిమా తప్పితే మరొకటి రాదు, తెలీదు.ఈ చిత్రానికి అందరూ హీరోలే.. ముఖ్యంగా టెక్నీ షియన్లు. సంగీత దర్శకుడు భీమ్స్ మంచి సంగీతం అందించారు.. ఇపుడు ప్రతి రచయిత లో దర్శకుడు ఉన్నారు.. ఒకరిద్దరికి తప్పితే కేవలం రచయితలైన వారికి ఇపుడు అవకాశాలు తక్కువగా ఉన్నాయి.. తమిళ ఇండస్ట్రీలో ఎవరైతే కథ రాస్తరో వాళ్లకే దర్శకత్వ అవకాశం వస్తుంది.. తెలుగులో కూడ అది మొదలైంది.. విషయం ఉంటే అవకాశం ఇస్తున్నారు.. రచయితలు కేవలం రచయితలుగానే కాకుండా దర్శకుడిగా కూడ ఆలోచించమని చెబుతాను.

# 'ఆగస్టు 6 రాత్రి'



ధన్విక్ క్రియేషన్స్ సమర్పణలో స్నేహాలయ క్రియేషన్స్ పతాకంపై యువ ప్రతిభాశాలి ఆర్‌కె గాంధీ దర్శకత్వంలో బి.సుధాకర్, కంభం దినేష్‌కుమార్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఆగస్టు 6 రాత్రి... సరికొత్త కథాంశంతో తెరకెక్కుతున్న ఈచిత్రం రెండో షెడ్యూల్ పూర్తిచేసుకుంది.. అజయ్ రాహుల్, దుర్గాప్రియ, పవన్ వర్మ, సుస్రితా రాజ్, నాగ మహేష్, ధీరజ అప్పాజీ, ముని చంద్ర, పద్మారెడ్డి, బక్తరపల్లిరవి, రాయదుర్గం రాజేష్, మణిసాయి తేజ, ఆనంద్ మట్ట, శ్రీనిరావ్, వినోద్ కుమార్ తదితరులు నటిస్తున్నారు. క్రైం థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. అంతేకాకుండా లవ్‌స్టోరీ కూడ ఉండటం విశేషం.. ఈచిత్రం చివరి షెడూ ్యల్ హైదరాబాద్‌లోజరగనుంది.. దర్శకుడు ఆర్‌కె గాంధీ మాట్లాడుతూ, ఇప్పటికే 5 రోజులు షూటింగ్ పూర్తిచేసుకున్నామని, ఇక బ్యాలెన్స్‌లో ఉన్న పార్ట్‌ను ఒకరోజులో పూర్తిచేస్తామన్నారు.

# స్నానంలో జాగ్రత్తలు



వేసవిలో ఉక్కపోత, చెమట.. కారణంగా రోజు ముగిసే సరికి తీవ్రంగా అలసిపోతుంటాం. దీన్ని దూరం చేసుకొని తిరిగి ఉత్సాహంగా ఉండాలంటే స్నానం చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో చూద్దామా...

**పాలే. తేనెతో....** ఒక కప్పులో పచ్చిపాలు, తేనె సమపాళ్లలో (అరకప్పు చొప్పున తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని స్నానం చేసే నీటిలో కలుపుకోవాలి. కావాలనుకుంటే కొన్ని తాజా గులాబీ రేకల్ని కూడా ఈ నీటికి జత చేయచ్చు. ఈ నీటితో స్నానం చేయడం వల్ల చర్మం తిరిగి తాజాగా మారడంత పాటు, ప్రశావంతంగా మెరిసిపోతుంది. పాలలోని లాక్టిక్ అమ్లం చర్మంపై ఉండే మృతకణాలను తొలగిస్తే, తేనె చర్మానికి తేమనందించి మృదువుగా ఉంచుతుంది.

**సీ సాల్ట్, బేకింగ్ సోడాతో...** సీ స్టాల్, బేకింగ్ సోడా కొద్దికొద్దిగా తీసుకుని స్నానం చేసే నీటిలో వేసి బాగా కలపాలి. ఈ నీటితో స్నానం చేయడం వల్ల చర్మంతిరిగి తాజాగా మారుతుంది. ఇందులో ఉపయోగించిన ఉప్పు చర్మపు పొరల్లో ఉన్న జిడ్డుని తొలగిస్తే బేకింగ్ సోడా ఎక్స్‌పోలియూటర్‌గా పనిచేసి చర్మాన్ని తాజాగా, ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తుంది.



**కీరదోస గుజ్జుతో...** కావాల్సినవి : కీరాదోస (పెద్దది)-1, ఎప్సం సాల్ట్-2 కప్పులు, పెప్పర్‌మెంట్ టీ బ్యాగ్స్-3, ముందుగా కీరాదోసం తొక్క, చెక్కేసి ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. దీనిని ఒక మెత్తని వస్త్రంలో వేసి దాని నుంచి వచ్చే రసాన్ని స్నానానికి సిద్ధం చేసుకున్న బకెట్ నీళ్లలో పిండుకోవాలి. తర్వాత ఒక మగ్గు నీళ్లు తీసుకొని అందులో రెండు కప్పుల ఎప్సం సాల్ట్, పెప్పర్‌మింట్ టీ బ్యాగ్స్ వేసి బాగా మరిగించాలి. ఆ నీళ్లు సగం అయ్యే వరకు మరిగించి వాటిని కూడా బకెట్ నీటిలో కలుపుకోవాలి. ఈ నీటితో స్నానం చేస్తే అలసిన చర్మం తిరిగి తాజాగా మారడమే కాదు. మనలో కొత్త ఉత్సాహం వస్తుంది. ఆసక్తి ఉన్నవారు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్‌ను కూడా కలుపుకోవచ్చు.



**ఇవి కూడా...**1. ఐదారు బ్లాక్ లేదా గ్రీన్ టీ బ్యాగ్స్‌ను లీటర్ నీటిలో వేసి ఆ నీళ్లు సగం అయ్యేంత వరకు బాగా మరిగించాలి. ఈ మిశ్రమాన్ని కూడా స్నానం చేసే నీళ్లలో కలుపుకోవచ్చు.

2. రోజ్ ఆయిల్, ఓట్స్, వివిధ రకాల ఎసెన్షియల్ ఆయిల్స్, సాల్ట్స్, మొదలైనవి ఉపయోగించి కూడా ఎండ కారణంగా అలసిన చర్మానికి తిరిగి సాంత్వన చేకూర్చచ్చు. ❑

# ఆత్మవిశ్వాసంతో జాతీయ స్థాయికి ..

అండా ఉండాల్సిన తండ్రి దూరమైనా.. అమ్మ నీడలో పెరిగారు. కూలీనాలీ చేసుకుంటూ వాళ్లిచ్చిన ఆత్మవిశ్వాసంతోనే జాతీయ స్థాయికి ఎదిగారీ అమ్మాయిలు. ఒకరు పారా ఒలింపిక్స్‌లో రాణించేందుకు సిద్ధమవుతుంటే మరొకరు ఒలింపిక్స్‌లో మెరవాలని కలలుకంటున్నారు. వాళ్లే శ్రీకాకుళం జిల్లా చెందిన పడాల రూపాదేవి. నంద్యాలకు చెందిన పల్లె చౌడేశ్వరి..

**ప్రమాదంలో కాళ్లు కోల్పోయి...** అనుకోని ప్రమాదం తన జీవితాన్ని దెబ్బకొట్టినా.. బ్యాడ్మింటన్‌లో రాణిస్తూ తనేంటో నిరూపించుకుంటోంది రూపాదేవి. శ్రీకాకుళం జిల్లా సంతవు రిటికి చెందిన యశోద, సత్యనారాయణల రెండో కూతురు. ఆరేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయింది. తల్లి వ్యవసాయ కూలి పనులు చేసి చదివించింది. 2019లో డిగ్రీ మొదటి సంవత్సరంలో ఉండగా ఒక రోజు మేడపై నుంచి కళ్లు తిరిగి పడిపోయింది. వెన్నెముక దెబ్బతినడంతో రెండు కాళ్లూ చచ్చుపడిపోయి నడవలేని స్థితి. తమినాడులోని క్రిస్టియన్ మెడికల్ కళాశాల (సిఎంసి)లో చేరి తన పనులు తాను చేసుకొనేందుకు కావాల్సిన శిక్షణ తీసుకుంది. సాఫ్ట్‌వేర్ కోర్సు నేర్చుకుని అమ్మకి ఆర్థికంగా సాయపడాలని బెంగళూరు వెళ్లింది. అక్కడే దివ్యాంగుల కోటాలో ఓపెన్ స్టేట్స్ పారా బ్యాడ్మింటన్ పోటీల సమాచారాన్ని పత్రికలో చూసింది. దాని గురించి ఎలాంటి పరిజ్ఞానం లేకున్నా దరఖాస్తు చేసింది. యూట్యూబ్‌లోనే మెలకువలు నేర్చుకుంది. 2021 డిసెంబరులో తొలి ప్రయత్నంలోనే సత్తా చాటి రజత పతకాన్ని అందుకుంది. ఆనంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకుబు ఆనందకుమార్ ఆమె ప్రతిభను చూసి మైసూరులో ఆరు నెలల పాటు శిక్షణ అందించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ 2022 ఆగస్టులో, 2023 ఫిబ్రవరిలో వరుసగా రెండు స్వర్ణ పతకాలు సాధంచింది. లఖ్‌నవూర్‌లో మార్చి నెలాఖర్లో నిర్వహించిన జాతీయ స్థాయి పారాబ్యాడ్మింటన్ పోటీల్లో సింగిల్స్‌లో స్వర్ణం, డబుల్స్‌లో రజిత పతకం కైవసం చేసుకుంది. ఇలా అవరోధాలను అధిగమిస్తూ ముందుకు సాగుతోంది. వచ్చే నెల థాయ్‌లాండ్‌లో జరగనున్న అంతర్జాతీయ పారాబ్యాడ్మింటన్ పోటీల్లోనూ సత్తా చాటుతానని, తనను ప్రోత్సహిస్తోన్న అమ్మ, ఆర్థికంగా అండగా ఉంటెన్న తాతయ్య, శ్రేయాభిలాషులు తనపై పెట్టుకున్న ఆశల్ని నెరవేరుస్తానని కొండంత ఆత్మవిశ్వాసంతో చెబుతోంది రూప.



పడాల రూపాదేవి.

**పొట్టి దుస్తుల్లో పోటీలకు అవసరమా అన్నారు. .....** పొట్టి దుస్తులు వేసుకోవాలి. పోటీలంటూ ఊరూరా తిరగాలి. ఇంటి పనులు నేర్చుకుని లక్షణంగా ఉంటే మంచి సంబంధాలోస్తాయంటూ చౌడేశ్వరికి ఎంతోమంది ఉచిత సలహాలిచ్చారు. తన పతకాలే వాళ్లకి సమాధానం చెముతాయనుకుందామె. అన్నట్లుగానే జాతీయస్థాయిపవర్ లిఫ్టింగ్‌లో పతాకాల పంట పండిస్తోంది. మాది నంద్యాల జిల్లా చాబోలు. ఊళ్లో పనుల్లేక పట్టణానికి వచ్చేశాం. నాన్న కృష్ణ, అమ్మ భూలక్ష్మి.కొదిపాటి పొలం కౌలుకు చేసే వారు. అమ్మనాన్నలకి మే ముగ్గురం. ఎస్‌వైవిసిపి ప్రభత్వ కళాశాలలో ఇంటర్ చదువుతున్నా నేను ఏడో తరగతి లో ఉండగా నాన్న గుండెపోటుతో చనిపోయాడు. దాంతో మా జీవితాల తలకిందులయ్యాయి. నాన్న ఆపరేషన్ కోసం చేసిన అప్పు తీర్చడానికి అమ్మ కూలీకి వెళ్లేది. ఆ పనులు లేకపోతే ఇళ్లలో పనికి వెళుతుంటుంది. అమ్మ ఒక్కతే కష్టపడుతుంటే చూడలేక వేసవి సెలవుల్లో నేను కూలీకి వెళ్తుంటా. స్కూల్లో త్రోబాల్ ఆడటం నేర్చుకుని రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. కబడ్డీ ఆడగలను. కానీ శిక్షణ తీసుకునేందుకు డబ్బులేక ఆగిపోయా. పట్టణంలోని మహంకాళీ హనుమాన్ వ్యాయమశాలలో పవర్ లిఫ్టింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నారని తెలుసుకుని వెళ్లా. ఏడాదంతా కష్టపడి మెలకువలను తెలుసుకున్నా. కోచ్ చెన్నెంశెట్టి పులయ్య సాయంతో పవర్ లిఫ్టింగ్‌పై పట్టు సాధించాను. 2019 వైజాగ్ స్టీల్‌ప్లాంటులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రజతం సాధించాను. ఆ విజయం ఇచ్చిన ఉత్సాహంతో తర్వాత ఎన్నో రాష్ట్రస్థాయి పతకాలు సాధించా. చత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో జాతీయ పోటీల్లో స్వర్ణాలు సాధించా. ఈ ఏడాది విశాఖ స్టీల్‌ప్లాంటులో జాతీయ పోటీల్లో స్వర్ణంతోపాటు స్ట్రాంగ్ ఉమెన్ ఆఫ్ ఇండియా పురస్కారమూ దక్కింది. అనే చౌడేశ్వరి శాకాహారి కావడం విశేషం. ఒలింపిక్స్‌లో స్వర్ణాన్ని గెలిచి మా కోసం అహోరాత్రాలూ కష్టపడుతున్న అమ్మకు బహుమతిగా ఇవ్వడమే తన కల అంటోంది అమ్మాయి. ❑



పల్లె చౌడేశ్వరి..

## చెలి చిట్కా



కూరగాయలు తరిగే చాపింగ్ బోర్డును నిమ్మచెక్కతో రుద్దండి ఆ తర్వాత మామూలుగా కడిగేయడం వల్ల ఉల్లి, వెల్లుల్లి వంటి వాసనలు రావు. ❑

# మినప వడియాలు



ఎండ కాలంలో ఎండబెట్టి వండుకునే వడియాలను చేద్దాం. ఇంతకీ ఇవి అర్కపక్వాలా? అగ్నిపక్వాలా? ఎండలో ఎండుతాయి. మంటకు పొంగుతాయి. వంటకాలకు తోడయ్యి.. జిహ్వను సంతోషపరుస్తాయి. సంతృప్తికరమైన భోజనాలనికి మినిమమ్ గ్యారంటీనిస్తాయి.

**కావలసినవి :** మినపప్పు-అరకేజీ, పచ్చిమిర్చి-7 లేదా 8, జీలకర్ర-టీస్పూన్, అల్లం - రెండు అంగుళాల ముక్క, ఉప్పు టేబుల్‌స్పూన్..

**తయారీ :** మినపప్పు కడిగి మునిగేలా నీటిని పోసి రాత్రంతా నానబెట్టాలి.

2. ఉదయాన్నే గ్రైండర్‌లో మెత్తగా రుబ్బాలి. మనపప్పు మెదిగేటప్పుడు అందులో ఉప్పు, పచ్చిమర్చి జీలకర్ర వేయాలి. మొత్తం మెత్తగా మెదిగిన తరవాత ఒక గిన్నెలోకి తీసుకుని కలిపితే వడియాల పిండి రెడీ. తడి వస్త్రాన్ని లేదా పాలిథిన్ షీట్‌ని ఎండలో పరచి దాని మీద వడియాలు పెట్టుకోవాలి. ఒక గిన్నెలో నీటిని తీసుకుని అందులో స్పూన్‌ని ముంచి అప్పుడు పిండి తీసుకుంటే పిండి సులువుగా జారుతుంది. ❑

# ఇంట్లో మొక్కలతో లాభాలెన్నో..

మొక్కల్ని పెంచడం కొందరికో వ్యాపకం.. ఇంటి అలంకరణలో భాగంగానూ పెంచుతారు. చూడటానికి అందంగా ఉండటమే కాదు. వాటి వల్ల ఎన్ని ప్రయోనాలున్నాయో తెలుసా? తోట ఉన్నా రోజంతా అక్కడే గడపలేం. పైగా అందరికీ అంత వెసులుబాటు ఉండదు. అందుకే మంచి ఇండోర్ మొక్కల్ని ఎంపిక చేసుకొని పెంచేయండి...

ఇంట్లో వంట చేసినప్పుడు ఘాటు వాసనలు వస్తుంటాయి. మొక్కలు వాటితోపాటు వేడిని కూడా తగ్గిస్తాయి. స్పైడర్, పీస్‌లిల్లీ, వంటివైతే గాల్లోని కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛతను పెంచుతాయి. వీటి వాసనకు మానసిక స్థితి మెరుగుపడి, ఒత్తిడి తగ్గుతుంది.



**ప్రశాంతంగా...** మానసికంగా ధైర్యంగా ఉండేందుకు మొక్కలు చక్కగా తోడ్పడతాయి. ఆకుపచ్చగా ఉన్న వాటిని చూస్తూ కూర్చున్నప్పుడు మనసు ప్రశాంతంగా మారుతుంది. అదీకాక మనం పెంచిన మొక్కలు ఎదుగుతుంటే సంతోషంగానూ ఉంటుంది. మొక్కల మధ్య తిరుగుతుంటే గాలి, రంగు మరింత ఉత్సాహంగా పనిచేసేలా మెదడును ప్రోత్సహిస్తాయి. దాంతో పాటు సానుకూల ధోరణి కూడా ఏర్పడుతుంది.

**అలర్జీలనూ తగ్గించేలా..** మొక్కల నుంచి వచ్చే స్వచ్ఛమైన గాలి మనకు జలుబు, దగ్గు లాంటివి రాకుండా ఆపుతుంది. ఇంట్లో తులసి మొక్కల్లాంటివి పెంచుకుంటే రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు అలర్జీలనూ దూరం చేస్తాయి.

**మంచి నిద్ర..** ఒత్తిడి తగ్గి మానసికంగా ప్రశాంతంగా ఉన్నామంటే వెంటనే నిద్ర పట్టేస్తుంది. అలా తేలికగా నిద్రలోకి జారుకునేలా చేసే లావెండర్ వంటి మొక్కలని ఎంపిక చేసుకోవచ్చు. వీటితో మనసుకు హాయిగా అనిపించి గాఢనిద్రలోకి వెళ్లిపోతాం. ❑

# ఎండాకాలం చల్లగా, హాయిగా..

అదిరే ఈ ఎండల్లో నూనె పదార్థాలు పెద్దగా రుచించవు. చల్లటివి తినాలి, తాగాలి అనిపిస్తుంది. అలాగని వంటింట్లో చెమలు కక్కుతూ గంటల తరబడ శ్రమించాలంటే కష్టం. అందుకే తేల్గిగా, త్వరగా పూర్తియ్యే లాంటివి ప్రయత్నించండి. పిల్లలూ, పెద్దలూ అందరూ ఇష్టంగా ఆరగిస్తారు.


- ఈ కాలం కాఫీ, టీలకు బదులు మజ్జిగ, రాగిజావ, నిమ్మకాయ షర్బత్, పుచ్చకాయ జ్యూస్, కర్బూజా రంస లాంటి నోటికి హితవుగా ఉంటాయి. ఆరోగ్యానికీ మంచిది.



- కస్టర్డ్ పౌడర్లలో నచ్చిన ఫ్లేవర్ తెచ్చుకుంటే నిమిషాల్లో కస్టర్డ్ తయారైపోతుంది. యాపిల్, అరటి, కర్బూజా లాంటి పండ్ల ముక్కలు కలిపితే పసందుగా ఉంటుంది.
- ముందు రాత్రి నానబెట్టిన పెసలు, శనగల్లో ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసం వేసి తింటే జిహ్వకు రుచిగా ఉండటమే కాదు, మంచి పోషకాహారం కాబట్టి ఎండలకు నీరసమూ రాదు.
- . కీర దోసను సగానికి చీల్చినట్లు కోసి అందులో గింజలు తీసేసి ఉల్లి, టమాటో ముక్కలు నానబెట్టిన శనగలు, ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసాలతో చేసే కుకుంబర్ బోట్స్ నోరూరించేలా ఆకర్షణీయంగా కనిపిస్తాయి. తీపి ఇష్టపడే వాళ్లు ఉప్పు బదులుగా పంచదార వేసుకుంటే అదో గమ్మత్తయిన రుచి.
- యాపిల్ లేదా పీచ్‌తో మిల్క్ షేక్ చేయమంటే పిల్లలు కూడా సులభంగా సరదాగా చేసేస్తారు.
- రసాయనాల కూల్ డ్రింక్స్ ఎంత హానికరమో తెలుసు కనుక మామిడి, సపోటా లాంటి ఈ కాలపు తాజా పండ్లరసం తాగితే రుచికిరుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం.
- ఉల్లి, టొమాటోల స్టఫ్‌తో బ్రెడ్ శాండ్‌విచ్, గ్రీన్ చట్నీ ఈ కాలంలో సులువుగా చేసుకునే చక్కటి అల్పాహారం. ❑

# బెదరింపులనెదుర్కొనేలా..

స్కూల్ మారినప్పుడు, కొత్తగా కాలేజీలో చేరినప్పుడు కొన్ని సార్లు పిల్లలకు టీజింగ్ లేదా బెదిరింపులూ ఎదురవుతాయి. వీటిని నుంచి ఎలా బయట పడాలో తల్లిదండ్రులు ముందు నేర్పించాలంటున్నారు. నిపుణులు. లేదంటే ఇవి భవిష్యత్తుపైనా ప్రభావం చూపిస్తాయంటున్నారు.



సహ విద్యార్థుల బెదిరింపులు పిల్లల మానసికారోగ్యంపై ప్రభావం చూపుతాయి. రోజులో ఎక్కువ సమయం తరగతిలోనే గడిపే పిల్లలకు వారి చుట్టూ వాతావరణం సానుకూలంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ ఏకాగ్రత ఉంటాయి. లేదంటే అన్నింటా వెనుకబడటమే కాదు, మనసులోని భయాన్ని చెప్పలేక తీవ్ర ఒత్తిడికి గురవుతారు. ఇది క్రమేపీ కుంగుబాటును లోనుచేస్తుంది. పిల్లలను స్కూలు, కాలేజీలో చేర్చేటప్పుడు అక్కడ ర్యాగింగ్ ఉన్నట్లు గమనిస్తే యాజమాన్యానికి తల్లిదండ్రులు ఆ సమాచారాన్ని ఆందించాలి.

గుర్తించి... విద్యాసంస్థల్లో బెదిరింపులు లేదా ర్యాగింగ్ ఎలా ఉంటుందో ముందుగానే పిల్లలతో చెప్పాలి. దీన్నెలా ఎదుర్కొవాలో నేర్చుకుంటే భయ పడాల్సిన అవసరం లేదని అవగాహన కలిగించాలి. బాధించే వారి నుంచి ఎలా తప్పించుకోవచ్చో నేర్పించాలి. అలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు కుటుంబ సభ్యుల సహకారం తీసుకుంటే ఈ సమస్యతేలికగా పరిష్కరించుకోవచ్చని తెలియజేయాలి. ❑

# పవ్వళించిన విష్ణువు-లక్ష్మీదేవి పాదసేవ

ఆధ్యాత్మికం

క్షీర సముద్రంలో ఆదిశేషునిపై విష్ణుమూర్తి పవ్వళించి ఉంటాడని, లక్ష్మీదేవి ఆయన పాదాలను వత్తుతుంటూ ఒకసారి లాలాజీని (రామచంద్రజీని) అది నిజామా, దాని భావమేమని అడిగారు. అప్పుడు లాలాజీ దాన్ని ఇలా వివరించారు. అదంతా అలంకారాత్మక వర్ణన మాత్రమే. క్షీరసముద్రం అంటే ఆధ్యాత్మిక ఆ సాగరం ఆధిశేషుడనే సర్పము. విషయవాసునలకు చిహ్నాము ఆ పరమాత్మునిపాదాలాత్తుచున్న లక్ష్మీదేవి మాయకు ప్రతిక. అంటే తన విషయవాసనలను అదుపులో ఉంచుకొన్ని వారికి మాయదాసి అవుతుంది. అది దీని అర్థం విషయవాసనలను అధిగమించిన వాడు విష్ణువుని కూడా మనం భావించవచ్చు.




పురాణాల్లోవున్న ఎన్నో కథల్లో అంతరార్థముంటుంది. దాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అవన్నీ అలాగే జరిగి ఉంటాయని గుడ్డిగా నమ్మరాదు, లేదా అర్థం పర్థం లేని కథలని తీసిపారేయరాదు. దుర్భేద్యమైన పురాణాలలో నుండి సులభంగా అర్థమయ్యే నైతిక సూత్రాలు వెలువడాలి, అని అంటాడు. వివేకా నందస్వామి పాలసముద్రం, పెరుగు సముద్రం, వెన్న సముద్రం, నెయ్యిసముద్రం నిజంగా ఎక్కడ ఉంటాయని ఏ మూర్ఖుడూ చెప్పడు నమ్మడు, వివేకాన్ని వినియోగించి మనం తాత్పర్యాన్ని గ్రహించి మనల్ని మనం ఉద్ధరించుకోవాలి.

- రాచమడుగు శ్రీనివాసులు.

# ఆమె అభిమానులు.. 40 కోట్లు !

ఇన్‌స్టాగ్రామ్ స్టార్ ఎవరో తెలుసా? అమెరికన్ పాప్‌సింగ్ సెలెనా గొమెజ్. ఆమెకు ప్రపంచవ్యాప్తంగా అభిమాన గణముంది. ఇన్‌స్టాలో ఆమెను అనుసరించేవారి సంఖ్య40 కోట్లు. అందుకే పోస్టు పెడితే క్షణాల్లో లక్షల్లో లైకులు. వీడియో పెడితే పెడితే క్షణాల్లో లక్షల్లో లైకులు, వీడియో పెడితే కామెంట్ల వరద వాటితో తనకు కాసుల వర్షమూ కురుస్తోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఎకువమంది ఫాలోయర్లున్న మహిళెవరా అని పరిశీలిస్తే ఈమె అని తేలింది. గతంలో ఈ స్థానంలో నటి, వ్యాపారవేత్త కైలీ జెన్నర్ ఉండేది. 382 మిలియన్ల (38.2కోట్ల) ఫాలోయర్లతో ప్రథమ స్థానంలో ఉన్న అమిడను దాటి సెలెనా మొదటి స్థానంలో నిలిచింది. 2002లో 'బార్నీ అండ్ ఫ్రెండ్స్' అనే సీరియర్‌తో సెలెనా కెరియర్ ప్రారంభించింది. చిన్నప్పుడు కెమెరా అంటేనే భయపడేదాన్ని. యాక్షన్, కట్ పదాలసలు పరిచయమే లేదు. బార్నీ నుంచి ప్రతి విషయాన్నీ నేర్చుకున్నా అనే సెలెనా 17 ఏళ్లప్పుడు యూనిసెఫ్‌కు బ్రాండ్ అంబాజిడర్ అయ్యింది. 2017లో బిల్‌బోర్డ్ ఉమెన్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికైన



ఈమె నటి, గాయని, నిర్మాత, వ్యాపారవేత్తగానేకాదు. ఇంకా ఎన్నో అంశాల్లో దూసుకెళుతోంది. సాయం లోనూ ముందే అనేక స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ఇటీవల ఈమె నటించిన కొత్త సిరీస్ 'ఓన్లీ మర్డర్స్' ఇన్ ద బల్డింగ్ చిత్రంలోని ఫొలో ఇన్‌స్టాలో పోస్టు చేశాక ఫాలోయర్లు అమాంతం పెరిగారట. ఇంత అభిమానులున్న ఈమె మాత్రం ఒత్తిడికి గురైతే సోషల్ మీడియా నుంచి విరామం తీసుకుంటుందట. ఇదెంతో ఆరోగ్యకరమైన నియమం. ఆలా మానసిక ప్రశాంతత కలుగుతుంది. ❑

# మొటిమలకు మంచి మందు



- టి ట్రీ నూనె మొటిమలకు మంచి మందు. ఇది చర్మంలో త్వరగా ఇంకిపోతుంది. దీంతో ముఖాన్ని రాత్రి సమయాల్లో మృధువగా మర్దనా చేసుకుంటే మొటిమలు రాకుండా పరిరక్షిస్తుంది.
- తలలో చుండ్రు కూడా మొటిమలకు ప్రభావాన్ని చూపుతాయి. మరికొందరికి సబ్బు, షాంపూవంటివి మారినప్పుడు కూడా మొటిమలు వస్తాయి. కొందరిలో హార్మోన్ల ప్రభావమూ కారణమవుతుంది. వైద్యులను సంప్రదించి ఈ సమస్యనుంచి బయటపడాలి.
- మొటిమలు తగ్గుముఖం పడుతున్నప్పుడు చాలామంది గోటితో గిల్లుతుంటారు. దీన్ని వల్ల ఆ ప్రాంతంలో మచ్చలేర్పడి శాశ్వతంగా ఉండిపోతాయి. వీటిపై రోజుకి రెండుసార్లు పుచ్చకాయ రసం లేదా తేనె రాస్తే చాలు. మటుమాయం అవుతాయి. ముఖమూ కాంతులీనుతుంది. ❑

# పిఎస్జీ క్లబ్‌కు మెస్సీ రాంరాం!



**ప్యారిస్:** కొంతకాలంగా క్లబ్ మేనేజ్‌మెంట్‌తో అభిప్రాయభేదాలు, అభిమానులనుంచి విమర్శలు రావడంతో పారిస్ సెయింట్ జర్మన్ (పిఎస్‌జి) జట్టుతోరెండేళ్ల ఒప్పందానికి అగ్రశ్రేణి ఫుట్‌బాలర్ లియోనెల్ మెస్సీ చిరునవ్వుతో ముగింపు పలికాడు. పీఎస్జీ సొంతమైదానం పార్క్ ది ప్రిన్సెస్ స్టేడియంలో క్లెర్మాంట్‌తోజరిగిన మ్యాచ్ ఆతనికి చివరిమాచ్ అవుతోంది. ఈ మ్యాచ్‌లో పిఎస్జీ 2:3తో ఓడింది. మ్యాచ్ ఆరంభానికి ముందు మైదానంలో వ్యాఖ్యాత మెస్సీ పేరుప్రకటించినపుడు స్టాండ్స్‌లోని ఫ్యాన్స్ ఆతడిని కించపరిచేలా అరిచారు.

అవేమీ పట్టించుకోని మెస్సీ తన ముగ్గురుపిల్లల చేతులుపట్టుకుని చిరునవ్వుతో మైదానంలో ప్రవేశించాడు. పిఎస్జీతరపున చివరి మ్యాచ్‌లోనూ గోల్‌కొట్టేందుకు ఆతడు తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. మ్యాచ్ ముగిసాక సహచర ఆటగాళ్లను హత్తుకున్న ఆతడు ప్రత్యర్థి ఆటగాళ్లతో చేతులు కలిపాడు. ఈ రెండేళ్లపాటు ఆడే అవకాశం కల్పించిన క్లబ్‌కు పారిస్‌కు అక్కడి ప్రజలకు ధన్యవాదాలు భవిష్యత్తులో ఈక్లబ్‌మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నానని మెస్సీ అన్నాడు.

పిఎస్జీతో ఆడటం సంతోషకరంగానే ఉందని ఈ ఏడాది మార్చిలో ఆతడు చెప్పడంతో మరో ఏడాది ఈ క్లబ్‌తోనే ఉంటాడని భావించారు. కాని తర్వాత తమ అనుమతిలేకుండానే సౌదీ అరేబియా వెళ్లాడని మెస్సీని క్లబ్ సస్పెండ్ చేసింది. పిఎస్జీ తరపున మెస్సీ 32 గోల్స్‌చేయడంతోపాటు 35 గోల్స్‌లో సాయం చేసాడు. జట్టుకు రెండు ఫ్రెంచ్‌లీగ్ టైటిళ్లు, ఓ ఫ్రెంచ్ ఛాంపియన్ ట్రోఫీ అందించాడు. ఆతడు సౌదీ అరేబియాకు చెందిన ఒకక్లబ్‌తో ఒప్పందం చేసుకున్నట్లు ఫుట్‌బాల్ ఫ్యాన్స్ చెపుతున్నారు.



# ఆస్ట్రేలియా నా టైటిల్ ఫేవరెట్

## పాక్ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్

**కరాచి:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌పై టైటిల్ విన్నర్ ఎవరన్న అంశంపై విపరీత అంచనాలు ట్రోల్ అవుతున్నాయి. డబ్ల్యుటిసి ఫైనల్‌పై పలువురు మాజీక్రికెటర్లు తమ అంచనాలు చెప్పేస్తున్నారు. పాకిస్థాన్‌క్రికెట్ దిగ్గజం వసీమ్ అక్రమ్ మాట్లాడుతూ ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకునే అవకాశాలు భారత్‌కంటే ఆస్ట్రేలియాకే ఎక్కువగా ఉన్నాయన్నాడు. ఓవల్‌లో సాధారణంగా టెస్టుమ్యాచ్‌లు ఆగస్టు చివరివారం లేదా సెప్టెంబరు మొదటివారంలోజరుగుతాయి. అప్పుడు పిచ్‌బాగా డ్రైగా ఉంటుంది. బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుంది. కానీ డబ్ల్యుటిసి ఫైనల్‌మాత్రం జూన్‌లో జరుగుతోంది. పిచ్ ఇపుడు ఫ్రెష్‌గా ఉంటుంది. దీనితో పిచ్‌లలో బంతి బౌన్స్ అయ్యే అవకాశం ఎక్కువ ఉంటుంది. డ్యూక్ మబంతి ఎక్కువగా స్వింగ్ అవుతుందని, డ్యూక్‌బంతి కూకాబురా కంటే చాలా గట్టిగా ఉంటుందని, ఆసీస్ బౌలర్లు ఎక్కువగా బౌన్సర్లు వేస్తే భారత బ్యాటర్లు కచ్చితంగా ఇబ్బందులుపడతారని అక్రమ్ అన్నాడు. భారత్ బౌలింగ్ ఎటాక్ ఆస్ట్రేలియాతోపోలిస్తే కొంత వీక్‌గా ఉంటుందని, నావరకూ అయితే ఆస్ట్రేలియానే టైటిల్ ఫేవరేట్ అని ఒక ఐసిసి ఈవెంట్‌లో అన్నాడు. సాధారణంగా టెస్టుక్రికెట్‌లో కూకబుర్రా బంతిని వాడతారు. కానీ డబ్ల్యుటిసి ఫైనల్‌లోమాత్రం డ్యూక్ బంతిని ఐసిసి ఉపయోగిస్తోంది.

# మమ్మల్నిచూసి ఆసీస్‌జట్టు భయపడుతోంది

## మాజీ కెప్టెన్ రన్‌మెషీన్ విరాట్‌కోహ్లీ



**లండన్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు ముందు టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఆస్ట్రేలియా గడ్డపై వరుసగా రెండు సిరీస్‌లలో విజయం సాధించడంతో కంగారూ జట్టు టీమిండియాను చూసి భయపడుతోందని అన్నాడు. 2018:19 ఆసీస్‌టూర్‌లో కోహ్లీ కెప్టెన్సీలో టెస్టుసిరీస్‌ను భారత్ సొంతంచేసుకోగా 2020:21లో రహానె సారథ్యంలో కూడా చరిత్రాత్మక టెస్టుసిరీస్ విజయం సాధించింది. అయితే ఈ సిరీస్‌లో తొలిటెస్టుకు విరాట్‌కోహ్లీనే నాయకత్వం వహించాడు. అయితే వ్యక్తిగత కారణాలవల్ల కోహ్లీస్వదేశానికి రావడంతో రహానె టీమిండియా సారథ్య బాధ్యతలుచేపట్టాడు. ఇదేవిషయమై తాజాగా ఒక క్రీడా టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టెస్టు క్రికెట్ తొలిరోజుల్లో భారత్ ఆస్ట్రేలియాలమధ్య పోటీ చాలాతీవ్రస్థాయిలో ఉండేదని, రెండుజట్ల మధ్య ఉద్రిక్తంగా జరిగేదన్నాడు. మేం ఆస్ట్రేలియాలో వరుసగా రెండు సిరీస్‌లు గెలిచిన తర్వాత ఆపోటీ కాస్త గౌరవంగా మారింది. అప్పటినుంచి మమ్మల్ని ఆసీస్‌జట్టు తేలికగా తీసుకోవడంలేదు. వారి గడ్డపైకూడా మేం గట్టిపోటీనిచ్చాం. అలా అని ఆసీస్‌ను మేం తేలిగ్గా తీసుకోబోమని కోహ్లీ అన్నాడు. ఓవల్‌మైదానంపై మాట్లాడుతూ అక్కడిపరిస్థితులకు త్వరగా అలవాటుపడిన జట్టే ఛాంపియన్‌గా వస్తుందని అన్నాడు.

## ఇంగ్లండ్‌కు మారుతున్న

# ఐసిసి టి20 వేదిక



**దుబాయి:** ఐసిసి టి20 ప్రపంచకప్ 2024 వేదిక మారే సూచనలు ఎక్కువగా ఉన్నాయి. షెడ్యూలుప్రకారం వచ్చే ఏడాదిజూన్‌లో వెస్టిండీస్, లేదా అమెరికా వేదికగా ఈ మెగా ఈవెంట్ జరగాలి. అయితే అంతకుముందు వెస్టిండీస్ ఐసిసి ఈవెంట్‌లు నిర్వహించినా అమెరికాకు మాత్రం ఒక ప్రధాన క్రికెట్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి. ఈక్రమంలో టి20 ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీని నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను అమెరికా ఇంకా సిద్ధంచేయలేదు. ఈ టోర్నీ ఆరంభానికి ముందు ఇంకా ఏడాదిసమయం మాత్రమే ఉన్నందున ఐసిసి నిర్దేశించిన మౌలిక సదుపాయాలను అమెరికా ఏర్పాటుచేయడం కష్టమే అని చెప్పాలి. దీనితో టోర్నీ వేదికను మార్చాలని ఐసిసి భావిస్తోంది. ఈ మెగా ఈవెంట్‌ను ఇంగ్లండ్‌లోనిర్వహించాలని ఐసిసి భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఇంగ్లండ్ క్రికెట్ బోర్డుతో ఐసిసి సంప్రదింపులు జరిపిందని చెపుతున్నారు. కాగా టి20 ప్రపంచకప్ 2030 ఆతిథ్య హక్కులను ఇంగ్లండ్, ఐర్లాండ్, స్కాట్‌లాండ్‌లు సంయుక్తంగా దక్కించుకున్నాయి. ఈ నేపథ్యంలో టి20 ప్రపంచకప్ 2024ను ఇంగ్లండ్ నిర్వహిస్తే టి20 ప్రపంచకప్ 2030ని వెస్టిండీస్ అమెరికా నిర్వహించే ఛాన్స్ ఉంది.



# ఆసీస్‌కు కన్సల్టెంట్‌గా ఆండీ ఫ్లవర్

**లండన్:** టీమిండియాతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కుముందు క్రికెట్ ఆస్ట్రేలియా కీలక నిర్ణయం తీసుకుంది. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం తమ జట్టు బ్యాక్‌రూమ్ కన్సల్టెంట్‌గా జింబాబ్వే మాజీ కెప్టెన్ ఆండీ ఫ్లవర్‌ను నియమించింది. ఇంగ్లండ్‌పరిస్థితులపై కోచ్‌గా ఫ్లవర్‌కు అపారమైన అనుభవం ఉండటంతో సిఎ ఈనిర్ణయం ప్రకటించింది. కాగా 2009నుంచి 2014వరకూ ఇంగ్లండ్ జట్టుకు హెడ్‌కోచ్‌గా ఫ్లవర్‌పనిచేసాడు. అంతకుముందు ఇంగ్లీష్ జట్టుకు డైరెక్టర్‌గా పనిచేసాడు.

ఆతడు హెడ్‌కోచ్‌గాఉన్నపుడు ఇంగ్లండ్‌జట్టు మూడు సార్లు యాషెస్ విజేతగా నిలిచింది. అదేవిధంగా ఐపిఎల్‌లో లక్నో సూపర్‌జెయింట్స్ జట్టుకు హెడ్‌కోచ్‌గాఫ్లవర్ పనిచేసాడు. ఇక డబ్ల్యుటిసి ఫైనల్ తర్వాత యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టుతో ఆస్ట్రేలియా తలపడుతుంది. ఈ చరిత్రాత్మక టెస్ట్‌సిరీస్‌లో కూడా ఆసీస్‌జట్టుకు ఫ్లవర్ బ్యాక్‌రూమ్ కన్సల్టెంట్‌గా నియమించే అవకాశం ఏర్పడింది. కాగా జూన్ ఏడునుంచి లండన్‌లోని ఓవల్ మైదానంలో భారత్ ఆస్ట్రేలియాలమధ్య ఈ ఫైనల్ జరుగుతుంది. ఫైనల్‌కోసం ఆసీస్ జట్టు కెప్టెన్‌గా పాట్‌కమిన్స్, స్టీవ్‌స్మిత్, డేవిడ్ వార్నర్, స్కాట్ బోలాండ్, అలెక్స్ క్యారీ, కామెరాన్‌గ్రీన్, మార్కస్ హ్యారిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిష్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లియోన్, మిచెల్ మార్షాన్, టాడ్‌మర్ఫీ, మిచెల్ స్టార్క్, మాథ్యూ రెన్షాలు న్నారు. ఇక భారత్ జట్టుపరంగా కెప్టెన్‌గా రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, ఛతేశ్వర్‌పుజారా, అజింక్యరహానె, ఇషాన్‌కిషన్ ఆర్ ఆశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్‌పేటల్, కెఎస్‌భరత్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లుంటారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. చివర్లో అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీలు ఇంట్రాడే గరిష్టాల నుంచి దిగొచ్చాయి. ఉదయం సెన్సెక్స్ 62,759.19 వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 240.36 పాయింట్లు పుంజుకొని 62,787.47 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 59.75 పాయింట్లు పెరిగి 18,593.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.68 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, టిసిఎస్, భారతీఎయిర్‌టెల్, టైటాన్, ఎన్‌టిపిసి వంటి షేర్లు అత్యధికంగా క్షీణించాయి. మహీంద్రా గ్రూప్ అమర్‌జ్యోతి బారువాను ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించింది. గ్రూప్ స్ట్రాటజీ ఆఫీస్‌కు నేతృత్వం వహిస్తూ గ్రూప్‌లోని అన్ని వ్యాపారాలతో ఆయన దగ్గరా పని చేయనున్నారు. మహీంద్రా అండ్ మహీంద్రా షేరు ధర సోమవారం 3.99 శాతం పెరిగి రూ.1,394.95 వద్ద నిలిచింది.



# టూ వీలర్ సేల్స్ రయ్..రయ్..

**న్యూఢిల్లీ, జూన్ 5:** వాహన రిటైల్ విక్రయాలు మే నెలలో వార్షిక ప్రాతిపదికన 10 శాతం వృద్ధి చెందాయి. దాదాపు అన్ని విభాగాల్లో వృద్ధి నమోదైనట్లు వాహన డీలర్ల సమాఖ్య ఫాడా తెలిపింది. ద్విచక్ర వాహన అమ్మకాల్లో 9శాతం, త్రిచక్ర వాహనాలు 79శాతం, ప్రయాణికుల వాహనాలు 4శాతం, ట్రాక్టర్లు 10శాతం, వాణిజ్య వాహన విక్రయాల్లో 7శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపింది. కరోనా కంటే ముందుతో పోలిస్తే మాత్రం విక్రయాలు ఇంకా రెండు శాతం పుంజుకోవాల్సి ఉంది. అత్యధికంగా ద్విచక్ర వాహన విభాగపు అమ్మకాలు కరోనా ముందు కంటే ఇంకా 8శాతం తక్కువగా ఉన్నాయి. వాణిజ్య వాహన విక్రయాలూ 7శాతం పుంజుకోవాల్సి ఉంది. విద్యుత్తు వాహన విక్రయాలు మే నెల నుంచి వృద్ధిని నమోదు చేసినట్లు ఫాడా నివేదిక తెలిపింది. మొత్తం రిటైల్ విక్రయాల్లో ఈవీల వాటా 8శాతమని వెల్లడించింది. మొత్తం ఈవీ విక్రయాల పెరుగుదలలో ద్విచక్ర వాహనాల వాటా 7శాతం కాగా, త్రిచక్ర వాహన అమ్మకాలు 56శాతం పుంజుకున్నట్లు తెలిపింది. పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో ద్విచక్ర వాహన విక్రయాల్లో మంచి వృద్ధి నమోదైనట్లు ఫాడా అభిప్రాయపడింది. జూన్ నుంచి ఫేమ్-2 సబ్సిడీ తగ్గనున్న నేపథ్యంలోనూ విక్రయాలు పుంజుకున్నాయని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ అమ్మకాలు పెరిగాయని తెలిపింది. క్రితం నెల పివి విక్రయాల్లో తగ్గుదల నమోదైన విషయం విదితమే. అయితే కార్లు అందుబాటులోకి రావడం, పెండింగ్ ఆర్డర్లను కంపెనీలు అందచేయడం, కొత్త మోడళ్ల రాకతో మే నెలలో తిరిగి కార్ల విక్రయాలు పుంజుకున్నాయి.



# ఆరేళ్ల గరిష్టానికి టాటా మోటార్స్ షేర్లు



**ముంబై, జూన్ 5:** దేశీయ స్టాక్ మార్కెట్లలో టాటామోటార్స్ కంపెనీ షేర్లు రికార్డుల మోత మోగిస్తున్నాయి. కంపెనీ షేర్లు ఆరేళ్ల గరిష్టానికి చేసుకోవడంతో ఇన్వెస్టర్లు సంతోషంగా ఉన్నారు. కంపెనీ షేర్ల పెరుగుదలకు గుజరాత్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఎలక్ట్రిక్ కార్ల విక్రయాల్లో దేశంలో దూసుకుపోతున్న టాటా మోటార్స్, సొంత అవసరాల కోసం లిథియం-అయాన్ బ్యాటరీల తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం రూ.13వేల కోట్లను ఇన్వెస్ట్‌చేసేందుకు గుజరాత్ విజయ్ రూపానీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడంతో స్టాక్ లాభపడుతోంది. టాటా మోటార్స్ స్టాక్ ఈ క్రమంలో 52వారాల గరిష్టాలకు చేరింది. బ్యాటరీల తయారీ ప్లాంట్ ఏర్పాటు వల్ల పరోక్షంగా టాటా మోటార్స్ కంపెనీకి, ప్రత్యక్షంగా టాటాల ఎలక్ట్రిక్ కార్ల తయారీకి దోహదపడడంతో షేర్ల కొనుగోలుకు ఇన్వెస్టర్లు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. గత యేడాది డిసెంబర్ 26న కంపెనీ షేర్లు యేడాది కనిష్టస్థాయి అయిన రూ.375.5కి చేరింది. అయితే తాజా పెరుగుదల నేపథ్యంలో టాటా మోటార్స్ కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ.2 లక్షల కోట్లకు సమీపానికి చేరుకుంది.

# కాలుష్యం కట్టడికి పెట్రోడీజిల్ తగ్గింపు: గడ్కరీ

**న్యూఢిల్లీ, జూన్ 5:** దేశంలో కాలుష్యానికి పెట్రోల్, డీజిల్ వంటి శిలాజ ఇంధనాలే కారణమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. వీటి వాడకాన్ని తగ్గిస్తే 40శాతం కాలుష్యం తగ్గించొచ్చని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఇక్కడ నిర్వహించిన ఓ సదస్సులో ఆయన మాట్లాడుతూ, యేడాది రూ.16 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దేశం దిగుమతి చేసుకుంటోందన్నారు. ఇవి కాలుష్య కారకాలు మాత్రమే కాకుండా దేశ ఆర్థికానికి అతిపెద్ద సవాల్ అని గడ్కరీ పేర్కొన్నారు. వీటికి తోడు యేటా రూ.12 లక్షల కోట్ల విలువైన బొగ్గును దిగుమతి చేసుకుం టున్నామని చెప్పారు. వీటి వాడకాన్ని తగ్గించాల్సి ఉందన్నారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ వినియోగానికి సంబంధించి టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో



ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాత్ర కీలకమన్నారు. కాలుష్య కారకాలైన శిలాజఇంధనాల వినియోగాన్ని తగ్గించేందుకుగానూ సాంకేతికతను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత వాటిపై ఉందని చెప్పారు. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని భారత్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం మొత్తం విద్యుత్ వినియోగంలో సోలార్‌ఎనర్జీ వాటా 38శాతంగా ఉందని చెప్పారు.

# ఇన్ఫోసిస్ సిఇఒ జీతం కుదింపు

**ముంబై, జూన్ 5:** ఇండియన్ ఐటి సేవల కంపెనీల్లో ఇప్పుడు జీతాల కోత కొనసాగుతోంది. వ్యాపార ఆదాయాల్లో వచ్చిన మార్పులు, తగ్గుతున్న లాభాలతో టెక్ కంపెనీలు ఖర్చుల కోతలను ప్రారంభించాయి. దేశంలో టాప్ టెక్ కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ కంపెనీ సిఇఒ సలీల్ పరేఖ్ వార్షిక వేతనాన్ని 21శాతం మేర తగ్గించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో తక్కువ జీతాన్ని పొందినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో కంపెనీ నుంచి రూ.56.44 కోట్లను పరిహారంగా కంపెనీ నుంచి అందుకున్నారు. అయితే దీనికి ముందు యేడాది ఆయన మొత్తం పరిహారం రూ.71కోట్లుగా ఉంది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు చెల్లించాల్సిన వేరియబుల్ వేతనాన్ని కూడా తగ్గించింది. మార్చి 2023తో ముగిసిన త్రైమాసికంలో ఇన్ఫోసిస్ తన ఉద్యోగుల సగటు వేరియబుల్ వేతనాన్ని 40శాతం తగ్గించిన విషయం విదితమే. అంటే ఇన్ఫోసిస్ ఉద్యోగులు సగటున కంపెనీ ఇచ్చిన వాగ్దానంలో 60శాతం వేరియబుల్ వేతనాన్ని మాత్రమేపొందారు. ఇదే సమయంలో 2023లో ఇన్ఫోసిస్ సిఎఫ్ఒ నిలంజన్ రాయ్ అందుకుంటున్న పరిహారం 28శాతం పెరిగి రూ.10.61 కోట్లకు చేరుకున్నట్లు ఇన్ఫోసిస్ వార్షిక నివేదిక వెల్లడించింది. అలాగే ఇన్ఫోసిస్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ నందన్ నీలేకని యేడాదికి వేతనాలు తీసుకోలేదు. దీనికి ముందు గతవారం ఐటి సేవల కంపెనీ హెచ్‌సిఎల్ టెక్ తన ఉద్యోగులకు అందించే వేతనాల విషయంలో హెచ్‌ఆర్ పాలసీలను మార్చింది. దీని కారణంగా ఉద్యోగులు అందుకునే వేతనం తగ్గుతుందని వెల్లడైంది.




# వాణిజ్యం

## 'ప్రైవేట్' పెట్టుబడుల్లో భారీ వృద్ధి

**ముంబై, జూన్ 5:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ రంగ పెట్టుబడులు గణనీయంగా పెరుగుతాయని భారతీయ పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) కొత్త అధ్యక్షుడు ఆర్ దినేష్ అన్నారు. ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో పలు కీలక రంగాల్లో సామర్థ్య వినియోగం ఇప్పటికే 80 శాతం దాటిందని, తద్వారా పెట్టుబడులు పెరుగుతాయన్నారు. డిమాండ్‌ను తీవ్రంగా దెబ్బతీసిన కరోనా మహమ్మారి నుంచి తొందరగానే బయటపడ్డామని, ఇది మెరుగైన వృద్ధికి సంకేతమని అభిప్రాయపడ్డారు. సిమెంట్, ఉక్కు, రసాయనాలు, యంత్రాలు వంటి కీలక రంగాల్లో సామర్థ్య వినియోగం 80శాతం ఉంటే,



మిగిలిన రంగాల్లో 75శాతం ఉందన్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ రంగం మూలధన నిధులు భారీగా పెరగనున్నాయి. మౌలిక సదుపాయాలను అభివృద్ధిచేసేందుకు ప్రభుత్వం వ్యయాలు పెంచడం, కంపెనీలు, బ్యాంకులు స్థిరమైన బ్యాలెన్ షీట్లను కొనసాగించడం పెట్టుబడులకు దోహదపడుతుంది. ప్రస్తుతం జర్మనీ మాంద్యంలోకి జారడం వల్ల భారత ఎగుమతులపై ప్రభావం ఉంటుందని, అయితే అది దీర్ఘకాలం ఉండకపోవచ్చని ఆయన వివరించారు. కానీ పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారితే ఆందోళన చెందాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.